విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా/పోస్టుద్వారా	
నెలకు	రు. 5-40	రు. 6-00
3 నెలలకు	16-20	18-00
6 నెలలకు	32-40	35-00
సంవత్సరమునకు	64-80	70-00

ఆదివారంతో సహా దినపత్రిక 18 పైసలు

VISALAAANDHRA Phone No. 75301 ★★★ Regd No. H/VJ/47

విశాలాంధ్ర

పంపుటి 24 సంచిక 23 | విజయవాడ 28-4-74 ఆదివారం | 6 పేజీలు 18 పైసలు

మంజిబ్-నెవిన్ చర్చలు

ఢాకా, ఏప్రిల్ 27

బంగ్లాప్రధాని ముజిబుర్, బర్మా అధ్యక్షుడు నెవిన్ నేడిక్కడ అనేకఅంశాలపై 90 నిమిషాల పాటు చర్చలు జరిపారు.

ఇదిలోకం

తమ తృప్తికోసం బంధు మిత్ర సమేతంగా వచ్చేశా."

మోటారు స్పేర్ పార్ట్స్ పరిశ్రమ స్థాపనకు విజ్ఞప్తి

విజయవాడ, ఏప్రిల్ 27

విజయవాడలో మోటార్ స్పేర్ పార్ట్స్ పరిశ్రమను నెలకొల్పవలసిందిగా రోడ్లు, భవనాల శాఖ మంత్రి శ్రీ తమనోలు వెంకట్రావు నేడిక్కడ విజ్ఞప్తి చేశారు.

ఆంధ్ర మోటారు పర్చంట్స్ అసోసియేషన్ వద్ద వార్షికోత్సవాన్ని ఆయన ప్రారంభించారు.

స్పేర్‌పార్ట్‌ల పరిశ్రమను నెలకొల్పితే ప్రభుత్వం సహాయపడగలదని మంత్రి హామీ ఇచ్చారు

పరిశ్రమను వెంకట్రావు విషయాన్ని తీవ్రంగా యోచించాలని మోటారు మర్చెంట్స్‌ను కోరారు.

అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ గరపాటి వెంకటేశ్వరరావుస్వాగతం పలుకుతూ అవి నగరంలో రోడ్లను అభివృద్ధి పరచాలని, మంచినీటి సౌకర్యాన్ని అధికం చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.

అసోసియేషన్ ఉపాధ్యక్షుడు శ్రీ మహమ్మద్ హనీఫ్, గౌరవ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. యస్. అతర్‌లు వేదిక నలంకరించారు. శ్రీ యస్. వి. అర్. విఠల్ వందన సమర్పణ చేశారు

మాతవ ఆఫీసు బేరర్లు

నూతన అధ్యక్షుడుగా శ్రీ హర్బర్‌సింగ్, ఉపాధ్యక్షులుగా శ్రీ టి. వి. కృష్ణారావు, శ్రీ డి. వి. నాయుడు. గౌరవ ప్రధాన కార్యదర్శిగా శ్రీ యస్. వి. అర్. విఠల్, సహాయ కార్యదర్శిగా శ్రీ కె. వి. యస్. వి. ప్రసాదు, కోశాధికారిగా శ్రీ వి. నారాయణ రావులు ఎన్నికయ్యారు.

పోర్చుగల్‌లో రాజకీయ ఖైదీల విడుదల ప్రారంభం

త్వరలో తాత్కాలిక పౌరప్రభుత్వం ఏర్పాటు : స్పినోలా ప్రకటన

లిస్బన్, ఏప్రిల్ 27

అమానుష హింసలకు పెట్టింది పేరుగా ఉన్న కాన్టియా రాజకీయ ఖైదులోని మొత్తం 77 మందిని ఉదయం విడుదల చేశారు.

రాజధానికి దూరంగా సముద్రపు ఒడ్డున కోటపై ఉండే ఖైదు ప్రాంతమంతా 6000 మంది బంధుమిత్రులు ఆనందంతో నిండిపోయింది. ఖైదీలందరూ బయటికి వస్తున్నప్పుడు "స్వేచ్ఛ చిరకాలం వర్ధిల్లాలి" అన్న నినాదాలు పెద్దపెట్టున వినిపించాయి.

రాజధానికి 80 కిలోమీటర్ల దూరానఉన్న పెనిచే ఖైదులోనివారిని రేపు విడుదల చేస్తారట. ఇప్పటికి దేశంలో 192 మంది రాజకీయ ఖైదీలను విడుదల చేశారు.

వియాంకెలు సాలాజార్, పైలాసోల పాలనలో కమ్యూనిస్టుపార్టీ వత్యాసామ, సామ్యవాదులను గూడా అక్రమంగా నిర్బంధించి ఖైదులో ఉంచారు. వారికిప్పుడు "నేషనల్ పీపుల్స్ యాక్షన్" రద్దు చేయబడింది.

కమ్యూనిస్టు పార్టీపై నిషేధం తొలగింపు

భావ ప్రకటనా స్వేచ్ఛ, రాజకీయ స్వాతంత్ర్యం ప్రకటించిన దృష్ట్యా కమ్యూనిస్టు పార్టీపైగూడా నిషేధం తొలగిపోయింది అని విశ్వసిస్తున్నారు.

అనుకూల పార్టీ మంత్రివర్గం ఉంటుందని చెప్పినప్పుడు మంత్రివర్గంలో కమ్యూనిస్టులు, సోషలిస్టులు ఉంటారో లేదో స్పినోలా తేలియనలేదని ఎ. పి. విలేకరి రాస్తున్నారు. అయితే గిప్పటి పోర్చుగీసు అధినేతగా ఉండగా స్పినోలా కమ్యూనిస్టులపై తీవ్ర తన్నుకు పాల్పడిన విషయం అందరికీ తెలిసిందే.

ప్రధ్యోత్పత్తికి వ్యతిరేకంగా చేపట్టే మూతన ఆర్థిక విధానం కార్మికుల జీవన ప్రమాణాలు పెంచేందుకు ప్రధానంగా కృషి చేస్తుందని పైన్యాధిపతుల ప్రకటన చెప్తోంది.

రైల్వే మంత్రిత్వశాఖ రెచ్చగొట్టే చర్యలు

సోషలిస్టుపార్టి విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27

పమ్మె ప్రారంభం కాకముందే అనేక రైళ్ళను రద్దు చేయటం ద్వారా రైల్వే మంత్రిత్వశాఖ స్వయంగా "అవసరమైన పమ్మెను" ప్రారంభించిందని సోషలిస్టుపార్టి విమర్శించింది.

రైల్వే మంత్రిత్వశాఖ తన్యలను రెచ్చగొట్టటానికి, తొందరపాటుతో కూడినవిగా విమర్శిస్తూ సోషలిస్టుపార్టి పార్లమెంటు సభ్యులు శ్రీ మధుదండవతే, సమర్ గుహ, ప్రధాన కార్యదర్శి శ్రీ సురేంద్ర మోహన్ సంయుక్త ప్రకటన చేశారు.

ఫెర్నాండెజ్ ప్రకటన

ధన్‌బాద్, ఏప్రిల్ 26

డిమాండ్ల పరిష్కారానికి సంబంధించినంతవరకు తాము సిద్ధమని రైల్వే సిబ్బంది జాతీయ సమన్వయకమిటీ కన్వీనర్ శ్రీ జార్జి ఫెర్నాండెజ్ తెలిపారు. మే 8న పమ్మె ప్రారంభం అయ్యేదాకా ఎలాంటి చర్యలకైనా సిద్ధమేనని అన్నారు. పమ్మె ప్రారంభమైన తరువాత తర్వలు జరుపబోమని అన్నారు.

పమ్మెవల్ల ఏర్పడే తీవ్రపరిణామాలను ప్రభుత్వం గుర్తించకపోవటం లేదని అన్నారు.

సరిహద్దు భద్రతా దళాలు

రైల్వే సిబ్బంది పమ్మె హెచ్చరిక దృష్ట్యా, ముందు జాగ్రత్తలు తీసుకుంటూ రెండు బెటాలియన్ల సరిహద్దు భద్రతా దళాలను ధన్‌బాద్‌కు పంపారు.

పమ్మె కాలంలో ముఖ్యంగా గూడ్సు రైళ్లను నడపటానికి అధికారులు పెద్దఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు.

విజయవాడలో

నేటి గరిష్ఠ ఉష్ణోగ్రత : 104.2 ఫారన్‌హీట్ డిగ్రీలు.

జులైలో కాంగ్రెసు కార్యవర్గ సమావేశం

పార్టీ నిబంధనావళికి సవరణలు ఆమోదించేందుకై

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27

కాంగ్రెసుపార్టీ నిబంధనావళికి ప్రతాపాదిత సవరణలను పరిశీలించేందుకు కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం జులైలో జరుగుతుంది.

ఈరోజు ఉదయం మూడు గంటలపాటు జరిగిన కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో యీ నిర్ణయం చేశారు.

నిబంధనావళి సవరణలపై ఉపసంఘం చేసిన సిఫారసులను పరిశీలించి, ఆమోదించేందుకు కార్యవర్గ రహిరిగి మే ఆఖరులో సమావేశమవుతుంది. ఉపసంఘం ఎప్రిల్ 30 వ తేదీ తుదిసారిగా సమావేశమయి నివేదికను రూపొందిస్తుంది

కొత్త సభ్యులను చేర్చుకునే తుది గడువును జూన్ 30 వ తేదీనుండి సెప్టెంబర్ 30 వ తేదీకి మార్చాలని కార్యవర్గం నిర్ణయించిందని ప్రధాన కార్యదర్శి శ్రీ బండ్రి శివ్‌యాదవ్ విలేకరులతో చెప్పారు.

ఏమర్శ

కార్యవర్గ సమావేశాన్ని యింత ఆలస్యంగా ఏర్పాటు చేయటాన్ని ఉపసంఘ సమావేశంలో పాల్గొన్న అనేకమంది సభ్యులు నిరసించారు. అనేక ముఖ్యమైన ఘటనలు జరిగిన కార్యవర్గం సమావేశం కాకపోవటం విచారకరమని వక్కాణించారు.

దేశంలో రాజకీయ, ఆర్థిక పరిస్థితిపై చర్చించేందుకు కార్యవర్గం తరచుగా సమావేశమవుతుండేది. యీరోజు రాత్రి సమావేశమవుతున్నది.

ప్రస్తుత ఆర్థిక, రాజకీయ పరిస్థితిని చర్చించేందుకు కార్యవర్గం ఒక రోజు సమావేశం పరిపాటిని కొంతమంది సభ్యులు అన్నారు. రెండు మూడు రోజుల సమావేశం సాధ్యం కావివ్వంలో ఢిల్లీలోవున్న కార్యవర్గ సభ్యులు యీ సమస్యపై పార్టీ అధ్యక్షునితో సంప్రతించాలని సూచించారు.

ఏప్రిల్ 22 వ తేదీన హైదరాబాద్‌లో జరిగిన రామవిష్ణపార్టీలు. ప్రజాసంఘాల సమావేశంలో ప్రసంగిస్తున్న ఎ.పి.కే. కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ.

మేడే నాడు కేరళలో ప్రదర్శనలు, సభలు

కమ్యూనిస్టుసమితిపిలుపు: మీసన్ ప్రభుత్వ వ్యతిరేక బంద్‌ను విస్మరించాలని విజ్ఞప్తి

తిరువనంతపురం, ఏప్రిల్ 27

ఢిల్లీలో జాతీయ పక్షాల నిర్ణయాన్ని ప్రచారంచేసేందుకు మే దినోత్సవాన రాష్ట్ర మంతటా పెద్ద ఎత్తున ప్రదర్శనలు, సభలతో ప్రజా సమీకరణ చేయాలని కేరళ కమ్యూనిస్టు సమితి నిర్ణయించింది.

"ఢిల్లీ సమావేశం నిర్ణయాన్ని అనుసరించి ముందుగా అదే తరహాలో ప్రధాన ప్రభుత్వానికి వ్యతిరేకంగా" కేరళ బంద్‌కై సోషలిస్టు పార్టీ విడిచిన ఎలుపుకు అనుసరించరాదని నిన్న ఇక్కడ చేసిన తీర్మానంలో సమితి తెలిపింది

ఢిల్లీ సమావేశం నిర్ణయాలతో కమ్యూనిస్టుపార్టి పూర్తిగా ఏకీభవిస్తుందని ఆ తీర్మానం స్పష్టం చేసింది. ఆయా రాష్ట్రాల పరిస్థితిని బట్టి ఆయా రాష్ట్ర పార్టీలు ఆందోళనా రూపాన్ని ఎంచుకోవాలని ఢిల్లీ సమావేశం తెలిపిన విషయాన్ని సమితి పేర్కొంది.

పైగా యీబంద్ "అత్యుత్తమీసన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా" జరుగుతున్నదని మార్క్సిస్టు పార్టీ నాయకుడు శ్రీ ఇ. ఎం. యస్. నంబూదిరిపాడ్ ప్రకటించాడు. అందుచేత కమ్యూనిస్టుపార్టీ ఆ బంద్‌లో పాల్గొనే సమస్య ఉత్పన్నమే కాదని సమితి తీర్మానం ప్రకటించింది.

9 పార్టీలకు వ. బెంగాల్ కమ్యూనిస్టు సమితి విజ్ఞప్తి

కలకత్తా, ఏప్రిల్ 27

ఆహార సమస్య, అధిక ధరలపై మే 7 వ తేదీన రాష్ట్రవ్యాపిత బంద్ జరిపేందుకై 9 పార్టీల సంయుక్త తన నిర్ణయాన్ని పునరాలోచించాలని పశ్చిమ బెంగాల్ కమ్యూనిస్టు సమితి నిన్న విజ్ఞప్తి చేసింది

కమ్యూనిస్టుపార్టీతో కలిసి మే 8న నిరసనాజ్ఞలు ధిక్కరించి నిరసనదినం పాటించాలని 9 పార్టీలు తీసిన నిర్ణయంపట్ల ఆ ప్రకటన హర్షం వెలిబుచ్చింది.

రైల్వేకార్మికుల సమ్మెకూడా మే 7 వ తేదీనే జరుగుతుంది. కనుక బంద్‌కు అది సరైన తేదీ కాదని సమితి తెలిపింది.

మే మూడవ వారంలో ఎప్పుడైనా బంద్ జరపవచ్చునని ఇప్పటికే కాము ప్రతిపాదించామనీ, మిగతా పన్నాలోను ట్రేడ్ యూనియన్లకు వదిలిపెడ్తున్నామనీ వివరించింది.

గార్షియాలో అమెరికా సావరానికి భుట్టో వత్తాసు

దాన్ని వ్యతిరేకించడం "ద్రోహ" మట

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27

డిగో గార్షియాను అమెరికా యుద్ధస్థావరంగా మార్చడానికి తమ కిలాంటి అభ్యంతరంలేదని పాక్ ప్రధాని భుట్టో చెప్పారు.

రావల్పిండిలో సి. బి. సి. విలేకరికిచ్చిన ఇంటర్వ్యూ గరంగ్రాత్రి ప్రసారమయింది.

అగ్రరాజ్యాలను చిన్నదేశాలు ఒత్తిడి చేయలేవు. దీన్నిగుర్తించి పనలేని వివాదాన్ని విస్తరించ రాజకీయ ద్రోహం అవుతుంది అని భుట్టో స్పష్టంగా చెప్పేశారు.

"హిందూమహా సముద్రాన్ని శాంతి మండలంగా ప్రకటిస్తే బాగా బాగుండేది" అని కూడా అన్నారు.

బంగ్లాదేశ్‌తో పాకిస్తాన్ సంబంధాల పరంగా ఎలాంటి ఇబ్బందీలేదంటూ "రెండూ ముస్లిం దేశాలే. పాకిస్తాన్ ఎప్పటికో రెండూ కలిసే పోతాయి" అన్నారు. అయితే భారతదేశంతో సంబంధాలు మాత్రం వేరే విషయం అని చెప్పారు.

ఇరాన్, భారత్ స్నేహం పెరుగుతున్నందుకు పాక్ - ఇరాన్ సంబంధాలపై ప్రభావమేమీ ఉండబోదని అన్నారు. యుద్ధం వచ్చినపుడు ఇరాన్ వైపు నిలబడబోదని విశ్వసిస్తున్నట్లు భుట్టో తెలిపారు.

భారత్-చైనాల మధ్య సాధారణ సంబంధాలు నెలకొల్పుకుంటే తమకుకంటగింపేమీ ఉండబోదని కూడా వివరించారు.

యూఎస్‌ఎస్ ఆర్ ఉత్పత్తికలనపరిమితంపుస్థితి దక్షిణాసియా, హిందూమహాసముద్రం, పశ్చిమ ఆసియా ప్రాంతాల్లో కొత్త ఉద్రిక్తతలు రావచ్చునని సి. బి. సి విలేకరి చెప్పిన విషయంతో భుట్టో ఏకీభవించారు.

కోర్టు బిల్డింగులకు రు. 40 లక్షలు

హైదరాబాద్, ఏప్రిల్ 27

దళంవారీగా రాష్ట్రంలో కోర్టుగృహాలు, న్యాయమూర్తులకు ఇండ్లు నిర్మించేందుకు ప్రభుత్వం ఇది సంవత్సరాలుగా ఎలా రు. 40 లక్షలు కేటాయిస్తుందని ముఖ్యమంత్రి శ్రీ జనార్దన్ వెంకట్రావు నేడిక్కడ తెలియ చేశారు.

నగరంలో రు. 25 లక్షల రోడ్డు బిల్డింగ్‌ల నిర్మాణానికి శంకుస్థాపన సందర్భంగా జరిగినసభకుముఖ్యమంత్రి అధ్యక్షత వహించారు.

కలుస్తానని చేసిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీగోపాలరావు ఎక్బోటేమాట్లాడుతూ రాష్ట్రంలో న్యాయమూర్తుల నిర్మాణం మెరుగుపరచవలసిన అవసరం ఎంతైనా వున్నదన్నారు.

ఈ విషయాన్ని రాష్ట్రప్రభుత్వం సానుభూతితో పరిశీలిస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. నిజీ సివిల్‌కోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ కె. పుల్లయ్య హైకోర్టుప్రధాన న్యాయమూర్తి ముఖ్యమంత్రి తదితరులకు స్వాగతం చెప్పారు.

రు. 15 కోట్ల విలువగల కళాఖండాల చోరీ

డబ్లిన్, ఏప్రిల్ 27

మహిళ నాయకత్వాన నిన్న సాయంత్ర దళం గరంగ్రాత్రి ఒక కోటీశ్వరుడి ఇంట్లో దొరబడి రు. 15 కోట్ల విలువగల అద్భుతమైన కళాఖండాలను దోచుకు పోయింది.

కళాఖండాల చోరీ చరిత్రలో నే ఇంతటి పెద్దవి ఎప్పుడూ జరగలేదు

ఇక్కడికి దగ్గరలో బ్లెస్సింగ్టన్‌వద్ద 18 వ శతాబ్దానాటి రాచరిక భవనంలోకి మహిళ నాయకత్వాన దుగుడుపడ్డ వ్యక్తులు కత్తులతో నెట్టారు. కళాఖండాలు పేకరించే కోటీశ్వరుడు ఆల్‌ఫ్రెడ్ బెలాంట్ (71 సం॥) ఆయన భార్య, వారి కుటుంబీకులు, అతిథుల చిత్రాలను గాలి నుండి తొలగించారు.

7 నిమిషాల్లో దాడి ముగిసింది. 18-19 శతాబ్దాలలో ప్రసంగ ప్రభావితి చెందిన చిత్రకారులు డూ బెన్, గైన్‌బరో, గోయా వెర్మీర్, అన్‌స్టీడ్, (ఫ్రాంక్‌హాల్స్) వెలాస్క్వెజ్, మెయ్యూనేస్, మోరిల్స్, (స్పీల్, గార్విన్, వాన్ డీ మిలు గీసిన మొత్తం 19 చిత్రాలు అపహరింపబడ్డాయి.

1961 లో అమెరికన్ గూడచారులూ కొంపను ఆక్రమించి 1 కోటి 15లక్షల డాలర్ల బంగారు దిమ్మలు, బ్యాంకు నోట్లను దొంగిలించారు. అని జర్నల్ వార్త మొదలు (రేస్) నిమిలు.

ఇంతవరకూ జరిగిన పెద్ద కళాఖండాల దోపిడీ ఏమంటే - 1966 డిసెంబర్ లో లండన్ డర్‌విచ్ కాలేజీ ఆర్ట్ గాలరీనుండి 70 లక్షల డాలర్ల విలువగల 8 కళాఖండాలు దోపిడీ చేయబడ్డాయి కొద్ది రోజుల్లోనే వాటిని తిరిగి వెనుకకు తీసుకోగలిగారు.

ప్రగతిశీలశక్తులతో సైన్యం

—ప్రావ్దా వ్యాఖ్య

మాస్కో, ఏప్రిల్ 27

"తమపాలి సైన్యం ప్రగతిశీల శక్తుల ప్రయోజనాలకై వారితో కలిసింది. అని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక ప్రావ్దా పోర్చుగల్‌లో జరుగుతున్న మార్పుపై వ్యాఖ్యానించింది.

సీగ్రూ కరంలేని పరిస్థితిలో అంతం చేయాలని, ప్రజాస్వామ్యం స్వేచ్ఛకావాలనీ పోర్చుగల్ కార్మికవర్గం ప్రగతిశీల శక్తులూ చిరకాలంగా తీవ్రంగా పోరాడుతున్నాయి

ప్రజాతంత్ర స్వేచ్ఛ, ఎన్నికల నిర్వహణను పునరుద్ధరిస్తామని ప్రకటించడంతో సైన్యంకూడాయిప్పుడే పోరాటంతో చేరిందని ప్రావ్దా రాసింది.

"పోర్చుగీసు పాలనలో సంక్షోభం భరించరానంతటి తీవ్రంగా విస్తృతంగా పెరిగిందనే పోర్చుగల్ పాయకు దళాల తర్వాత స్వేచ్ఛ చేస్తోందని ఎత్తిన వాస్తవాన్ని యూరీయోంతో రాశారు "సాంకేతికతను బట్టి చేసే నిర్ణయమంతా ప్రధానంగా వర్తించేదిగా సైన్యం అభివృద్ధి చెందింది" అన్నారు.

'స్వాతంత్ర్యం ఇచ్చేసమయం వచ్చింది' - గార్డియన్

లండన్, ఏప్రిల్ 27

"ఆఫ్రికా దక్షిణ ఖండంలో దేశాల విభజనకు సమయమే. అంగోలా, మొజాంబిక్‌లో స్థిరపడిన తెల్లవారు ఎక్కువగా స్వాతంత్ర్యం ప్రకటించాలనుకుంటే అలా స్వాతంత్ర్యం ఇచ్చే సమయం వచ్చింది" అని బ్రిటిష్ పత్రిక గార్డియన్ నిన్న రాసింది.

గుర్తింపుకై బ్రిటన్?

పోర్చుగల్‌లో నూతన ప్రభుత్వాన్ని గుర్తించే విషయం పరిశీలిస్తున్నట్లు బ్రిటన్ ప్రభుత్వం నిన్న నూతన ప్రాయంగా తెలిపింది.

గినీ విముక్తి సంస్థ హర్షం

డాకార్, (సెనెగాల్) ఏప్రిల్ 27

పోర్చుగల్‌లో నూతన పరిణామాల దృష్ట్యా "పాశవిక పోర్చుగీసు పాలనపాదాన్ని తుదముట్టించేందుకు, సాధ్యమైనంత త్వరలో పెద్ద సంఖ్యలో శత్రు బలగాలనుపయోగించి పోరాట కార్యక్రమాన్ని విస్తరిస్తామని "గినీ-బిస్సావ్, కేప్‌వర్డీ దీవుల అత్రికా స్వాతంత్ర్యపార్టీ" (పి. ఎ ఐ జి. సి.) నిన్న ప్రకటించింది.

లిస్బన్‌లో జరుగుతూవుల్ల "పాసిజం పీఠను బదిలించుకునే విజయమైన అవకాశం పోర్చుగీసు ప్రజలకు వచ్చింది. పాసిస్టు ముష్కరులు మన రెండు దేశాల్లో సాగిస్తున్న హింసాకాండను అంతంచేయడానికి మరో అవకాశంవచ్చింది" అని తెలిపింది.

పోర్చుగీసు ప్రజలకూ, "సైన్యంలోని ఆరోగ్యకరమైన శక్తులకూ" స్వేచ్ఛమైన పోరాటం ప్రకటించేందుకే తమ విముక్తి పోరాటాన్ని తీవ్రతరం చేస్తున్నాము అని పి.ఎ.ఐ.జి.సి. స్పష్టంచేసింది.

చిరునవ్వు-రక్తం

స్పినోలా గురించి గినీబిసావ్ విముక్తి పోరాట సంస్థ (పి.ఎ.ఐ.జి.సి) పత్రికిచ్చిన గత రాత్రి లండన్‌లో ఇలా చెప్పారు:

"మా దేశానికి గవర్నర్‌గా ఉన్న స్పినోలా అంటే ఎవరో, ఏమిటో మాకంతా బాగా తెలుసు. చిరునవ్వు చిందించడం అదే సమయంలో రక్తాన్ని చిందించడం ఉన్న సైన్యాధిపతిగా పాలకాంశ క్రీతమే మేము వర్గీకరించాం. ఆ మనిషి మార్గామూలపై దాడులు వర్షం కురిపించాడు. అయినప్పటికీ కొన్ని సంస్కరణలు తెస్తాడు. గినీ

(మిగతా 2 వ పేజీలో)

బహిష్కరణపట్ల కాంగ్రెస్ వర్గాల ఆశ్చర్యం

హైదరాబాద్, ఏప్రిల్ 27

తొమ్మిదిమంది కాంగ్రెసు నాయకులను కాంగ్రెస్‌పార్టీమండి అడ్‌హాక్ సి. సి. సి. అధ్యక్షులు శ్రీ వీర మాదనేని వెంకట నారాయణ బహిష్కరించారనే వార్తనుచూసి కాంగ్రెస్ వర్గాలలో కొంతమంది విస్మయాన్ని ప్రకటించారు

పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు జరిగినట్లు అరోపించబడిన వీరికి కనీసం నంజాయిషీ నోటీసులుకూడా సమర్పించకుండా జరిగిందా? లేదా? అనే అనుమానాలను వీరు వ్యక్తం చేస్తున్నారు.

సి. సి. సి అధ్యక్షుని తర్వ విరుద్ధంగా వున్నదని యీ వర్గాలు పేర్కొంటున్నాయి.

1971 పార్లమెంటరీ లోకసభ ఎన్నికల్లో సిండికేట్ అభ్యర్థిగా పోటీ చేసిన శ్రీ వెంకటనారాయణను ఎ మాత్రం క్రమశిక్షణ వున్నదని యీ వర్గాలు ప్రశ్నిస్తున్నాయి.

పార్టీలో క్రమశిక్షణను అమలు జరిపేటట్లు పార్టీ ఎటువంటి నిబంధన అమలు పాటిస్తున్నది అని వీరు ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెసుపార్టీ ప్రకటిత విధానాలకు వ్యతిరేకంగా వ్యవహరించి ప్రధాన మంత్రిని దిటిన వేస్తాలు వాదులపై ఎటువంటి తర్వను తీసుకున్నారు? అని వీరు అడుగుతున్నారు. శ్రీమతి ఇందిరా గాంధీని గద్దె నుండి దించటమే ప్రధానలక్ష్యమని ప్రకటించిన సిండికేట్ వామపంథివి ఏ విధంగా కాంగ్రెస్‌లో చేర్చుకున్నారు? అనివారుఅడుగుతున్నారు.

గుంటూర్లో పోస్టల్ బిల్డింగ్ ప్రారంభం

గుంటూరు, ఏప్రిల్ 27

తంతి తపాలాశాఖకు అవసరమైన విడిభాగాలను ఉత్పత్తిచేసే నలుగైదు ఫ్యాక్టరీలను బహిరంగ ప్రణాళిక కాలంలో ఏర్పాటు చేయటం జరుగుతుందని కేంద్ర కమ్యూనికేషన్లమంత్రి శ్రీ కె బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ చెప్పారు.

రు. 482 లక్షల వ్యయంతో కొత్తగా నిర్మించిన తంతి, తపాలాల అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్‌కు ప్రారంభోత్సవంచేస్తూ దేశంలో 14 లక్షల టెలిఫోన్ లైన్లు పనిచేస్తున్నాయని, ఎక్కువ లైన్లకు డిమాండ్ బాగా వుందని ఆయన అన్నారు.

ఈ సభకు పార్లమెంట్ సభ్యుడు శ్రీ మద్ది మదర్శనం అధ్యక్షత వహించారు. గుంటూరులో సంవార పోస్టు ఆఫీసు ఏర్పాటుతో పాటు దిలూకలూరిపేట, నరసరావుపేట, గుంటూరులలో పోస్టు ఆఫీసు బిల్డింగ్‌లను ఏర్పాటు చేయాలని శ్రీ మదర్శనం విజ్ఞప్తి చేశారు

సభలో టెలిఫోన్స్ డైరెక్టర్ శ్రీ వి. కామేశ్వరరావు, పోస్టుమాస్టర్ జనరల్ శ్రీ యస్. జి. కె. రెడ్డి కూడ ప్రసంగించారు. పోస్టర్ సర్వీసుల డైరెక్టర్ శ్రీ అద్వానీ వందన సమర్పణ చేశారు.

రు. 30 లక్షల భవనానికి శంకుస్థాపన

తంతి, తపాలాశాఖ రు. 30 లక్షల వ్యయంతో నిర్మించే మరో భవనానికి శ్రీ బ్రహ్మానంద రెడ్డి యీరోజు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ బహిరంగ ప్రణాళిక కాలంలో అన్ని సందర్భాలకు సమితి ప్రధాన కార్యాలయాలవద్ద సిగ్నిఫికాంట్ ఆఫీసులను ఏర్పాటు చేయటం తీసుకుంటుందని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

గ్రామీణ ప్రజలకు సౌకర్యం కల్పించేందుకు యిది ఉద్దేశించబడిందన్నారు.

పోస్టర్ సర్వీసులలో జాప్యం చేయటం ద్వారా ప్రజలకు అసౌకర్యం కల్పించినందుకు ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు.

ముఖ్యమైన నగరాలలో కొత్త భవనాల నిర్మాణాన్ని త్వరలో చేపట్టడం జరుగుతుందని తెలిపారు. బహిరంగ ప్రణాళికాకాలంలో కమ్యూనికేషన్లు అభివృద్ధికి రు. 11 వేల కోట్లు అడ్డు చేయటం జరుగుతుందన్నారు.

పెరుగుతున్న గుంటూరు అవసరాలను దృష్టిలోకొత్త తంతి తపాలాబిల్డింగ్ నిర్మాణానికి ఎక్కువ స్థలాన్ని కేటాయించాలని కలెక్టర్‌ను కోరారు.

ముఖ్యమైన పట్టణాలలో కొత్త బిల్డింగ్‌ల నిర్మాణానికి తంతి తపాలా శాఖలో ముఖ్య పాలకులు సహకరించాలని శ్రీ యస్. జి. కె. రెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఈ సభకు అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టరు శ్రీ కె. చంద్రయ్య మాట్లాడుతూ బిల్డింగ్ నిర్మాణానికి ఎక్కువ స్థలం అభివృద్ధి పరంగా చూసేందుకై మార్కెట్ నిర్మాణాన్ని మరో చోటికి తరలించడం జరుగుతుందన్నారు.

హర్తాళ్‌కు వైద్య ఉద్యోగుల తోడ్పాటు

హైదరాబాదు, ఏప్రిల్ 27

ఆంధ్ర రాష్ట్రవైద్య ఉద్యోగులు మే 3 వ తేదీ ప్రదర్శన, బహిరంగసభలలో పాల్గొనాలని ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ హైదరాబాద్ శాఖ పిలుపిచ్చింది.

ప్రభుత్వంపై వత్తిడి తెచ్చేందుకై వామపక్షపార్టీలచర్య జరిపిన బంద్‌కు వైద్య యూనియన్ ఆమోదించినట్లు సంఘాధ్యక్షుడు శ్రీ ఇ. ఎం. యస్. నంబూదిరిపాడ్ ప్రకటించారు. అందుచేత కమ్యూనిస్టుపార్టీ ఆ బంద్‌లో పాల్గొనే సమస్య ఉత్పన్నమే కాదని సమితి తీర్మానం ప్రకటించింది.

జూనియర్ శ్రీరంజని మృతి

మద్రాసు, ఏప్రిల్ 27

నిన్నమొన్నటి జూనియర్ శ్రీరంజని నేడిక్కడ జనరల్ ఆస్పత్రిలో మరణించారు ఆమె వయస్సు 47 సంవత్సరాలు. తెలుగు తమిళం కలిపి మొత్తం 50 చిత్రాలలో ఆమె నటించారు

ఆమె భర్త నాగమణి చిత్ర నిర్మాత.

5 వేలమంది విద్యుత్ కార్మికుల రిట్రెంచ్

హైదరాబాద్, ఏప్రిల్ 27

ఆంధ్రప్రదేశ్ విద్యుత్‌శాఖకు చెందిన 5 వేలమంది యస్. యం. ఆర్ వర్క్స్ చార్జ్డ్ ఉద్యోగులకు రిట్రెంచ్ నోటీసులను జారీచేయటం జరిగినదని వర్క్స్‌యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ అబ్దుల్ రసూల్ తెలియచేశారు.

విద్యుత్ కొరతపేరిట కొత్త నర్సీసు కనెక్షన్లు యివ్వవద్దని ఏప్రిల్ 1 న సర్కులు ఇచ్చినప్పటికీ (అనుబంధపర్సు) ఆదేశాలు జారీచేశారని ఒక ప్రకటనలో శ్రీ రసూల్ చెప్పారు.

మామూలు పనులకు పిలుపులు కేటాయించి, రిట్రెంచ్‌మెంట్‌ను నివారించవలసిందిగా రాష్ట్రప్రభుత్వానికి, బోర్డు చైర్మన్‌కు తమ విజ్ఞప్తి చేశారు.

ఉపఎన్నికలు నేడే

హైదరాబాద్, ఏప్రిల్ 27

ఆంధ్రప్రదేశ్ శాసనసభకు రేపు జరిగే 8 ఉపఎన్నికల్లో మొత్తం 7.47 లక్షలమంది ఓటర్లు పాల్గొంటారు

అన్ని నియోజక వర్గాలలోకలిపి మొత్తం 38 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. ఏ ఒక్క నియోజక వర్గంలోనూ ముఖాముఖి పోటీ జరగటంలేదు. మూడుతోల్లు ముక్కోణపుపోటీ, మిగిలిన స్థానాల్లో బహుముఖ పోటీ వుంటుంది.

ఓట్ల లెక్కింపు సోమవారమే ప్రారంభమయి రాత్రికే వలితాలు వెలువడతాయి.

బెలూరు ఆస్పత్రిలో జయప్రకాష్ చేరిక

బెల్లూరు, ఏప్రిల్ 27

అనారోగ్యం చేయించుకునేందుకు పర్యటన నాయకుడు శ్రీజయప్రకాష్ నారాయణ్ క్రిస్టియన్ మెడికల్ కాలేజి ఆస్పత్రిలో యీ రోజు చేరారు.

అనారోగ్యం ఏప్రిల్ 21 న జరుగుతుంది. యీరోజున ప్రాథమిక పరీక్షలు జరుపుతారు

భారత-సోవియట్ ఒప్పందం

మాస్కో, ఏప్రిల్ 28

రాష్ట్రీయ, సాంస్కృతిక కార్యక్రమాల మార్పిడికి సంబంధించి భారత-సోవియట్‌లు రెండు సంవత్సరాల ఒప్పందంపై నేడు సంతకాలు చేశాయి

ఈ ఒప్పందం క్రింద ప్రస్తుతం వున్న ఒప్పందాలను విస్తరిస్తారు. బారత్ సోవియట్ గ్రామ్యయేడ్లకు సోవియట్ యిచ్చే స్కాలర్‌షిప్‌లను 50 మంది 100 కు పెంచుతారు.

రష్యాలో విమాన ప్రమాదం

డమాస్కస్, ఏప్రిల్ 28

హెర్మన్ సర్వతం వద్ద దాడిజరిపిన రెండు ఇజ్రాయిల్ విమానాలను కూల్చి వేశామని సిరియా ప్రతినిధ

విశాలాంధ్ర

1974 ఏప్రిల్ 28 ఆదివారం

ఉపఎన్నికలు

రాష్ట్ర శాసనసభకు జరిగే ఉపఎన్నికల పోలింగ్ నేడే. శాసనసభ లోపల, వెలుపల కమ్యూనిస్టుపార్టీ గతంలోనూ, నేడూ నిర్వర్తిస్తున్న పాత్ర ఎంతో విశిష్టమైనా, ఆగూ సినోజక వర్గాలలో తనకున్న బలం ఆధారంగా రామన్న పేట, కాళహస్తి నియోజక వర్గాలలో మాత్రమే పోటీ చేస్తున్నది.

సక్రమ భూ సంస్కరణలు అమలు జరిపి పేదలకు భూమి పంచాలని, వ్యవసాయ కూలీలకు బంజర్ల పంపిణీ ఇళ్ల స్థలాలు కేటాయింపు జరగాలని, రాష్ట్ర పారిశ్రామికీకరణకు ఇతోధిక కృషి జరిపి నిరుద్యోగ నివారణకు పూనుకోవాలని, కార్మికులకు, రైతులకు, మధ్య తరగతి ప్రజానీకానికి, కావలసిన ఆహార ధాన్యాలు, బట్టలు, ఎరువులు చౌక ధరలద్వారా పంపిణీ చేయాలని కమ్యూనిస్టు పార్టీ నిరంతర ఆందోళనలను, పోరాటాలను సాగిస్తున్నది ఎన్నో త్యాగాలతో రక్త తర్పణతో సాధించిన విశాలాంధ్రను ముక్కచెక్కలుచేసే విపత్కర వేర్పాటు ఉద్యమాలను ప్రతిఘటించి, ఆంధ్రప్రదేశ్ సమైక్యతకు మేరుపుగా కమ్యూనిస్టుపార్టీ నిలబడింది.

శాసనసభ లోపల ఈ ప్రజావాణిని ప్రతిబింబిస్తూ, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తూర్పారబట్టుతున్నది. ప్రభుత్వంలో పేరుకుపోయిన అవినీతి, కుళ్ళును ఎండకట్టుతున్నది. కమ్యూనిస్టుపార్టీ, యీ "ఆచరణ" గీటురాయిగానే తన అభ్యర్థులకు ఓటిచ్చి గెలిపించవలసిందిగా ఓటర్లను అభ్యర్థిస్తున్నది. అదే విధంగా లక్సెట్టిపేట నియోజకవర్గంనుండి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీచేస్తున్న శ్రీ సి లక్ష్మయ్యను గెలిపించవలసిందిగా కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థించింది. రాష్ట్ర సమైక్యతకు, భూసంస్కరణలకు కృషి జరపగలనని నిర్ద్వంద్వంగా శ్రీ లక్ష్మయ్య ప్రకటించినందున ఆయనను బలపరచటానికి కమ్యూనిస్టుపార్టీ నిర్ణయించింది.

మిగిలిన నియోజకవర్గాలలో కొన్నింటిలో కమ్యూనిస్టుపార్టీకి నామమాత్రమైన బలం వుంది. కాగా సొంత అభ్యర్థులను పెట్టే బలం లేకపోయినా కొంత వరకు బలంవున్న ఉయ్యూరు, జగ్గయ్యపేట నియోజకవర్గాలలో కమ్యూనిస్టుపార్టీ తటస్థవైఖరి తీసుకున్నది. పాలకపార్టీ కాంగ్రెసు చేసిన వాగ్దానాల అమలులో కంటే ఉల్లంఘనలోనే ప్రముఖపాత్ర నిర్వహిస్తున్నది. ధరలు చుక్కలంటుతున్నాయి ప్రజల జీవనస్థాయి నానాటికీ దిగజారుతున్నది. అవకాశవాదులు, అభివృద్ధి నిరోధకులు, విభజనవాదులు కాంగ్రెసులో ఆశ్రయం పొందుతున్నారు. మరోవైపు ఈ రెండు నియోజక వర్గాలలో ప్రధాన పోటీదార్లుగా నిలబడిన ఇద్దరు ఇండిపెండెంట్ అభ్యర్థులలో ఒకరు ప్రముఖ జనసంఘీయుడు, వేర్పాటు వాది. మరో అభ్యర్థి వేర్పాటు ఉద్యమంలో వాగ్దాన్న ప్రముఖుడు. పైగా భూసంస్కరణ లాంటి అభివృద్ధికర విధానాలను బలపరచటానికి ముందుకురా నిరాకరించాడు. ఈ అభ్యర్థిని బలపరుస్తున్న ప్రధాన వర్గం భూస్వాములు, వేర్పాటువాదులు. కనుకనే ఉయ్యూరు, జగ్గయ్యపేట నియోజకవర్గాలలో ఉన్న ఇట్టి ప్రత్యేక పరిస్థితులలో కాంగ్రెసును ఓడించే అభ్యుదయవాది రంగంలో లేనందున కమ్యూనిస్టుపార్టీ తటస్థ వైఖరి తీసుకున్నది.

రామన్నపేట, కాళహస్తి నియోజకవర్గాలలో కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులు, లక్సెట్టిపేటలో శ్రీ లక్ష్మయ్య గెలుపుకు ఓటర్లను సమీకరించి ప్రజాతంత్రవాదులంతా తోడ్పడగలరని ఆశిస్తున్నాం.

మంత్రులకు డిప్యూటీ స్పీకర్ ఆదేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

సభలో మంత్రులుచేసే వాగ్దానాలను బాధ్యతతోను, జవాబుదారీగా అమలుపరచాలని నేడు లోకసభలో డిప్యూటీ స్పీకర్ శ్రీ టి. జి. వెంకట్ కోరారు.

మణిపూర్ ప్రాంతంలో గిరిజనులపై జరిగిన అత్యాచారాలపై హోంమంత్రి ప్రకటన చేయడంలో వివరించిన విషయాన్ని మార్క్సిస్టు సభ్యులు శ్రీ త్రిదిబ్ చౌధురి, కమ్యూనిస్టు సభ్యులు శ్రీ ఎస్. యం. బనర్జి, జనసంఘ్ సభ్యులు శ్రీ వాజపాయి స్పీకర్ దృష్టికి తెచ్చినప్పుడు ఆయన పై విధంగా అన్నారు.

ఈ విషయాన్ని 10 రోజుల క్రితం సభ్యులు సభలో లేవనెత్తారు. అప్పుడు డిప్యూటి స్పీకర్ హోంమంత్రి వారం రోజుల లోపల సదరు వ్యక్తి సమాచారం అందచేయమని ఆదేశించడం, అందుకు మంత్రి అంగీకరించడం జరిగింది.

ప్రభుత్వం ఈ విషయంపై వ్యక్తిగతమైన బాధ్యత తీసుకుని ఆ ప్రదేశానికి ఎవరినో పంపుతానని ఆశించానని, అలా ప్రకటన చేయకపోతే, ఏమిచేయాలనేది సభ నిర్ణయించ గలదని అన్నారు.

మహారాష్ట్రలోని చంద్రపూర్ జిల్లా ఆదివాసీ అడవులలో హత్యకుమైన గిరిజనుల పైన జరిగిన అత్యాచారాలు జరిపారని సోషలిస్టు సభ్యులు శ్రీ మధులిమాయే ఈ రోజు సభలో తెలియజేశారు.

మహారాష్ట్ర మంత్రి తారోపణలను నిరాకరించారు. అయితే తాను స్వయంగా ఆ ప్రదేశానికి ఏప్రిల్ 21 వెళ్ళి వెళ్ళి తెలుసుకొనగా తప్పుడు సమాచారమని తెలిసినదని శ్రీ నింగాపవే అన్నారు.

శంకరదయాళ్ శర్మ, కృష్ణకాంత్‌ల మధ్య వాగ్వివాదం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

రాజధానిలో మరణాన పెద్దమనుషులూ ఆక్రమణ కుంభకోణంలో ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ బాలేశ్వర ప్రసాద్ పాత్రపై నేడిక్కడ జరిగిన సెమినార్‌లో కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ శంకర్ దయాళ్ శర్మ, యంగర్స్ వాయకులు శ్రీ కృష్ణకాంత్‌ల మధ్య వాగ్వివాదం జరిగింది.

ఢిల్లీ ఆక్రమణ కుంభకోణం విషయంలో శ్రీ బాలేశ్వర ప్రసాద్‌పై విందింపజేయడం, సరోక్షంగా ప్రధాన మంత్రిని విమర్శించడమేనని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ శర్మ అనగా, శ్రీ కృష్ణకాంత్ అందుకు తీవ్ర అభ్యంతరం తెలిపారు.

తప్పుడు తర్క లేదా తప్పుడు విధానాలపై చేసిన విమర్శలను ప్రధాన మంత్రి పై దాడిగా వక్రీకరించడం ఒక "ఫాషన్" అయిపోయిందని శ్రీ కృష్ణకాంత్ అన్నారు.

ఈ ఆచారం గత 3 సంవత్సరాలుగా కొనసాగుతున్నదని, ఇప్పటికైనా దీనిని ఆపివేయడం మంచిదని అన్నారు.

ఢిల్లీ ఆక్రమణ కుంభకోణాన్ని విచారించేందుకు ఏకసభ్య కమిషన్ నియమించడం, ప్రధాని ఆ ప్రతిష్టపాలు చేయటానికి ఒక వర్గం ప్రయత్నిస్తున్నదని మాత్రమే తాను చెప్పానని శ్రీ శర్మ తెలిపారు.

శ్రీ కృష్ణకాంత్ పై జరిగిన శ్రీ భగవత్ జా ఆజాద్ బలపరిచాడు.

ప్రావ్దా వ్యాఖ్య

(1 వ పేజీ తరువాయి)

విసాద్ విముక్తి కోసం మా ఉద్యమం పోరాడుతోంది. వదేళ్ళ పోరాటం ద్వారా వయావలపడాన వరిష్కారాన్ని రుద్దితేలేస్తు ఇవేది లేదు" అన్నారు.

నియంతృత్వం అంతానికి నాంది

లండన్, ఏప్రిల్ 26

పోర్చుగల్‌లోనూ ఆఫ్రికాలోనూ కరుడుగట్టిన పాసిస్టు నియంతృత్వం అంతానికి లిస్బన్ తిరుగుబాటు నాంది పలికిందని ఇక్కడి రాజకీయవర్గాలు ఆశావహంగా ఉన్నాయి.

ఐదేళ్ళ పాటు గినీ విముక్తి పోరాటం వ్యతిరేకంగా సైనిక దాడులు సాగించిన తంబోవియో తీస్సనోలాకు భ్రమలు తొలగాయి. వలస దేశాలను పై వికంగా జయించడం "భ్రమ" అని రెస్టో "పోర్చుగల్. భవిష్యత్తు" అని ఒక గ్రంథాన్ని అయినారాయన. అది ప్రచురణ నిలిపివేసి గిట్టక పోవడంతో ఉన్న పైన్యాధ్యక్ష పదవి నుండి స్పినోలాను తొలగించారు. గురువారం తిరుగుబాటులో స్పినోలా అధికారం హస్తగతం చేసుకున్నారు.

అంతర్జాతీయ ఆఫ్రికాలో వలసలను పోర్చుగల్ ఇప్పుడు వదులుకుంటుందని పరిశీలకులు అనుకోవడంలేదు. అంగోలా, మొజాంబిక్, గినీలను రాజకీయ సమాఖ్యలో ఉంచి, ఒక రకమైన స్వయం నిర్ణయాధికారం ఇవ్వాలని స్పినోలా వాదన. అంటే వలసల సమస్యను రాజకీయ స్థాయిలో చేపట్టాలని ఆయన భావన.

దక్షిణాఫ్రికా రోడీషియాల కంగారు

ఏమైనప్పటికీ పోర్చుగల్ జరిగినమాటు రోడీషియా, దక్షిణాఫ్రికా శ్వేతజాతి మైనారిటి ప్రభుత్వాలను కంగారు పుట్టించాయి.

సరిహద్దుల్లో ఉన్నఅంగోలా మొజాంబిక్‌లలో పోర్చుగల్ వదులుకోవలసిరావడం తమ ప్రభుత్వాలు దెబ్బతినే ప్రమాదం ఉందని ఆ దేశాల భయం. ఆఫ్రికాలోని స్పినోలా అనుకూల పైన్యాధికారుల వలన దేశాలకు ఏకపక్ష స్వాతంత్ర్య ప్రకటనలు చేసే అవకాశం కూడా ఉందని కొన్ని భయాలూ ఆశావాదులు వ్యక్తపరుస్తున్నారు.

సాయుధపోరాటాల ఉధృతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27

గత కొద్ది రోజులుగా కరిబిరా(అంగోలా) కోస్తా ప్రాంతంలో "వలసవాదుల ఆటవిక దాడులనుండి" తప్పుకునేందుకు 500 మంది శరణార్థులు కాంగో నద్వారాని ఇక్కడి వార్తా సంస్థ తెలిపింది.

పోర్చుగీస్ సేనలకు, జాతీయ విముక్తి సేనలకు ఆ ప్రాంతంలో యుద్ధం తీవ్రతరమయింది.

100 పడకలతో ఆర్. టి. సి. ఆస్పత్రి

హైదరాబాదులో శంకుస్థాపన

హైదరాబాద్, ఏప్రిల్ 27

ఏ. పి. యస్. ఆర్. టి. సి. యాజమాన్యపై పద్ధ నిర్మించతలపెట్టిన 100పడకల ఆస్పత్రి నిర్మాణానికి ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నిన్న శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ సమ్మెల వల్ల కార్మికులు 10 సంవత్సరాల మాట పోరియిందు పాటించాలని ముఖ్యమంత్రి అన్నారు.

బస్సు ప్రమాదాలు అరికట్టు రాష్ట్రంలో బస్సు వర్క్‌షాపులను జాతీయం చేయాలని ప్రభుత్వాన్ని పై అరిచి పునుర్యాటించాను

ఆస్పత్రి నిర్మాణాన్ని చేపట్టిన ఉద్యోగులను, కార్పొరేషన్ అధికారులను రవాణాశాఖ మంత్రి శ్రీ జి వోక్కారావు అభినందించారు.

రాష్ట్రంలో పైర్ల ఉత్పత్తి ప్రతిపాదన ఒకటి వున్నదని తెలిపారు. అమలుకు పరిశీలనను ప్రోత్సహించడంద్వారా విడిభాగాల ఉత్పత్తికి చేపట్టడం జరుగుతుందన్నారు.

కార్పొరేషన్ అధ్యక్షులు శ్రీ మహమ్మద్ కమాలుద్దీన్ మాట్లాడుతూ ఆర్. టి. సి. బస్సులకు కావలసిన విడిభాగాలు కొనుగోలు చేసేందుకు బ్లాక్‌మార్కెట్‌లోకికూడ వెళ్ళవలసిన దుస్థితివున్నదన్నారు.

ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు డాక్టర్ రాజబహదూర్ గౌడ్ మాట్లాడుతూ కార్మికులు, కార్పొరేషన్ ఉమ్మడి పథకం ఉద్యోగులకు మరింతగా ఉద్యోగ భద్రతకు అవకాశం కలిగించేందుకు సహకరించుతున్నారు.

రోడ్డు రవాణా, ఆటోమోటార్ విధానాలను రాష్ట్రంలోనే గాక కేంద్రంలో కూడ మార్చు చేయవలసిన అవసరం వున్నదన్నారు. రాష్ట్రప్రభుత్వమే బస్సు, విడిభాగాల ఉత్పత్తిని చేపట్టాలని కోరారు.

ప్రభుత్వరంగానికి మరోవత్యాన్నూయం లేదంటూ విడిభాగాలను ఉత్పత్తి చేయవలసిందిగా అశ్విన్స్, రివర్లిక్ పోత్సాహం తదితరాలను ఆర్. టి. సి. అవసరాలను తీర్చే విధంగా పనిని సమన్వయం చేయాలని ముఖ్యమంత్రికి రాజ్యాధ్యక్షుడు విజ్ఞప్తి చేశారు.

అంతకుముందు సభికులకు ఆనరరీ మేనేజర్ శ్రీ అజిత్‌సింగ్ స్వాగతంచెప్పుతూ మొత్తం ఆర్. టి. సి. ఉద్యోగుల అవసరాలను ఆస్పత్రి తీర్చగలదన్నారు. మరో ఆస్పత్రిని విజయవాడలో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

ప్రతిఉద్యోగి ఒక రూపాయి, అధికారి మూడు రూపాయలు ఆస్పత్రినిర్మాణార్థయానికి సమర్పించడంవలనేవుంటుంది.

నిర్మాణవ్యయం రు. 45 లక్షలవుతుంది. ఇప్పటికే రు. 4 లక్షలు సేకరించడం జరిగింది. శ్రీ సింగ్ తెలిపారు ఆస్పత్రిని రెండుదశలలో పూర్తిచేయడం జరుగుతుందన్నారు.

వైద్య పదుపాయాలకు రు. 25 లక్షల ఖర్చవుతుంది. అందులో రు. 20 లక్షలు సమకూరుతుంది. మిగతా మొత్తం సిబ్బంది జీతభత్యాలకు అమ్మకాలద్వారా జరుగుతుందన్నారు.

ఈ సందర్భంగా ఆర్. టి. సి ఉద్యోగులలో వృద్ధులను సన్మానించడం జరిగింది.

ఆర్. టి. సి. డాక్టర్ శ్రీ అజిత్‌వర్మన సమర్పణ చేశారు.

సమగ్ర జాతీయ ధరల విధానం

- లోక్‌సభలో అన్ని పక్షాల సభ్యుల డిమాండ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

ధరలు, ఉత్పత్తికి సంబంధించి సమగ్ర జాతీయ విధానాన్ని రూపొందించవలసిందిగా నేడు లోక్‌సభలో అన్నిపక్షాల సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు.

సమగ్ర ధరల విధానంపై శ్రీ మధు లిమాయే ప్రతిపాదించిన అనధికార తీర్మానంపై జరిగిన చర్చలో పాలకులూ వారు పై ధరలు కోరారు.

కమ్యూనిస్టు సభ్యులు శ్రీ కల్లముత్తు ప్రసంగిస్తూ, ఇరిగేషన్ రేటులు తగ్గించాలని, చిన్న తరహా రైతులకు సబ్సిడీ రేట్లకు ఎరువులు సరఫరా చేయాలని తీర్మానంలో చేయబడిన సూచనలు ఆచరణయోగ్యమైనవే అయినప్పటికి, వాటిని అమలుపరచే సామర్థ్యం ప్రభుత్వానికి లేదని అన్నారు.

ధరలను నిర్ణయించేందుకు అత్యవసర వస్తువుల ఉత్పత్తిదారులు, వ్యాపారులు, ఎగుమతిదారులతో ఒక కోష్టును నెలకొల్పాలని కాంగ్రెస్ సభ్యులు శ్రీ టి. పి. పాతేకోరారు.

అత్యవసర వస్తువుల ఉత్పత్తి, పంపిణీలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని శ్రీ నరసింగ్‌నారాయణ్‌పాండే (కాం) కోరారు.

ఏ పరిస్థితిలోనూ అత్యవసర వస్తువుల ధరలు ఉత్పత్తివ్యయంపై ఒకటిన్నరరెట్లకు మించివుండరాదని. ప్రభుత్వం వ్యవసాయ దారులకు మంచి రేట్లను చెల్లించి ఎక్కువ ధాన్యాన్ని సేకరించవచ్చునని శ్రీ మదుదండావతే (సోష) అన్నారు

ఎరువులు, మందులు తదితరాలు, ఇతర వ్యవసాయవసర వస్తువులను జాతీయ బ్యాంకుల ద్వారా చిన్నతరహా రైతులు కలిగించాలని శ్రీ ఆర్. యస్. పాండే (కాం) కోరారు.

వత్తిడిగల నిర్మాణపనుల తక్షణమే జాతీయం చేయవలసిందిగా శ్రీ కె. నూర్బనాయణ (కాం) కోరారు.

సమ్మెలు దేశానికి హానికరమట

ప్రధాని ఆరోపణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

మొత్తం దేశ ప్రయోజనాలను పణంగా పెట్టి కార్మికులు, కొన్ని వర్గాలు పాక్షిక పైన్యాలను అమలుపరిస్తున్నారని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ నేడిక్కడ ఆరోపించారు.

జరిగిన అన్ని సమ్మెలవలన కార్మికులకు మంచిజీవన పరిస్థితులు లభించలేదని ఆమె అన్నారు.

కార్మికులకు మంచి జీవనపరిస్థితులు ఒక గూర్చుడమే గ్రేట్ యోనియనిజం ప్రధాన ఉద్దేశ్యమని, అయితే భారతదేశం విషయంలో కార్మికుల డిమాండ్లు అంగీకరించినంత మాత్రాన వారికి మంచి జీవన పరిస్థితులు లభిస్తాయా అని ఆమె ప్రశ్నించారు.

"ప్రజాస్వామికం, పోషణం" అనే అంశంపై ఐ ఎన్. టి. యు. సి. ఏర్పాటు చేసిన గోష్ఠికి ప్రారంభోపన్యాసంచేస్తూ ఆమె పై విధంగా అన్నారు.

ప్రజాస్వామికం పరీక్షకు నిలబడిందనటాన్ని ఎదుర్కొంటున్న పరిస్థితులు బాలా తీవ్రమైన వని ఆమె అన్నారు.

ఏకాస్వామ్యానికి అవకాశం, పారిశ్రామికకార్మికులపై కొన్నివర్గాలదేశంమొత్తం ప్రయోజనాలను పణంగా పెట్టి పాక్షికంగా ముందుకు పోగాలని అనుకోవడం వలన ఎవరికీ ప్రయోజనం లభించదని ఆమె అన్నారు.

పేదరాలు పెంచడంవలన ద్రవ్యోల్బణం, ధరలు పెరుగుదలకు పెంచనే దారి తీస్తుందని తెలిపారు.

ప్రజాస్వామికం ఒక్కటే భారతదేశం అనుసరించవలసిన పరిష్కార పద్ధతి. ఇంకా నిస్సత్తువైతే అర్థంలో చెప్పాలంటే విధానాలను రూపొందించడంలో ప్రజాస్వామ్యం లోనే ప్రజల పాత్ర వుంటుంది. దిట్ట చర్యకు ప్రజలకు బలాన్ని సంతరింపచేసేవి అయి ఉంటుందని ఆమె అన్నారు.

అప్పుడప్పుడు విరాళ కృంగతిస్తున్నదని, అయితే అది సమ్మెలవల్ల, లేదిరించువలనకాదని, ప్రపంచం ఎంతో అభివృద్ధి చెందుతున్నా, భవిష్యత్‌ను గురించి ఎవరూ నట్టేంచుకోకపోవడం వల్లనేనని అన్నారు.

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎస్. డి. శర్మ మాట్లాడుతూ దేశం పోషణంపై వుయ వింపకుండా స్వార్థపరత్వాలు అడ్డుపడుతున్నాయని కొన్ని ప్రతిపక్షపార్టీలు కూడా కల్లోల పరిస్థితుల్ని సృష్టిస్తున్నాయని విమర్శించారు.

అయుధ పరఫరాపై సోవియట్‌తో వివాదం

పాదత్ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

సోవియట్ యూనియన్‌తో తమ వివాదం ప్రధానంగా ఆయుధ సరఫరాల సమస్యపైనే కేంద్రీకరించబడి ఉందనీ, ఇది 1967 యుద్ధం నుండీ ఉందనీ ఈజిప్టు అధ్యక్షుడు సాదత్ చెప్పారు.

నిరుట్వత్రిక 'అల్‌హాబ్రాడిస్'కు ఆయన ఇచ్చిన ఇంటర్వ్యూ నిన్నప్రచురింపబడింది. 1971లో అధికారంలోకి వచ్చినప్పుడు, ఇజ్రాయిల్ భూభాగం లోనికి పోయేందుకు పోలీస విమానాల కోసం సోవియట్‌ను అడిగానన్నారు. అయితే అలాంటివి ఇస్తే తమ అనుమతి లేకుండా ఈజిప్టు వాడవాడదని వారు తెలిసినట్లు చెప్పారు. దీన్ని నిరాకరించాను. ఎందుకంటే దీని అర్థం ఈజిప్టు ఇష్టాయిష్టాలు స్వేచ్ఛా కార్యకలాపం పరిమితం చేయబడతాయనే కదా"

1967 తర్వాత ఈజిప్టు సైనికపరంగానూ అధికస్థాయిలో సోవియట్ వారు నిరాకరించారు. ఆ తర్వాత గూడా ఈజిప్టు విమాన రక్షణ దళాలకు సోవియట్ అధికారిని నియమించాలన్న విజ్ఞప్తిని కూడా వారు తిరస్కరించారని సాదత్ చెప్పారు.

"దీనివల్ల రష్యన్లు మాకు సరోక్షంగా పాయవడ్డారు. వారి తీరుస్వభావాలు మా స్వాతంత్ర కర్మాంతర్మల తయారుచేసుకున్నాం" అన్నారు.

"ప్రస్తుతం మా మిసైల్ దళాలు కరుణ్ ఇజాలా ప్రమాదంలోకి గొప్ప విపత్తులో ఒకదనుకుంటా," అన్నారు.

వర్ధమాన దేశాలకు ఉదారంగా సహాయం

సంపన్న దేశాలకు ఆసియా అభివృద్ధి బ్యాంకు సభ్య దేశాల విజ్ఞప్తి

కొలంబో, ఏప్రిల్ 26

ప్రధాన ఆర్థిక, మానవ వనరుల పెరుగుదల పట్ల ఆసియా అభివృద్ధి బ్యాంక్ సమావేశంలో ప్రతినిధులు ఆందోళన నెల్లడించారు. ఈ సమస్యలను అధిగమించేందుకు వర్ధమాన దేశాలకు సంపన్న దేశాలు ఉదారంగా సహాయాన్ని అందచేయాలని విజ్ఞప్తి చేశారు.

పశ్చిమ జర్మనీ, ఆస్ట్రియా స్విట్జర్లాండ్, హాంగ్‌కాంగ్, ఇండోనేషియా, ఇటలీ ప్రతినిధులు ప్రసంగించారు.

పశ్చిమ జర్మనీ ప్రతినిధి మాట్లాడుతూ వర్ధమాన దేశాలకు తక్కువ వడ్డీకి రుణాలను అందజేసేందుకుగాను ఆసియా అభివృద్ధి బ్యాంకుకు తమ దేశం 3.45 కోట్ల డాలర్లను యివ్వనుందని ప్రకటించారు.

ఆస్ట్రియా ప్రతినిధి మాట్లాడుతూ మానవ వనరుల పెంపువల్ల వర్ధమాన దేశాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, అందుచేత ఆ దేశాలకు పాంతీక ఎకమైన సహాయం అవసరమని అన్నారు.

సంపన్న దేశాలు కూడా ద్రవ్యోల్బణం, మానవ వనరుల పెరుగుదల, తదితర సమస్యలను ఎదుర్కొంటున్నప్పటికి వర్ధమాన దేశాలకు సహాయాన్ని హెచ్చించి వచ్చునని అన్నారు.

భారత ప్రతినిధి ప్రసంగం

అత్యవసర వస్తువుల ధరల పెరుగుదల వల్ల, కొరతవల్ల ఏర్పడిన సమస్యలను పరిష్కరించుకోవడంలో పశ్చిమ దేశాలకు సహాయాన్ని అందజేయాలని భారత ప్రతినిధి శ్రీయుత. జి. కౌల్ ఆసియాఅభివృద్ధిబ్యాంకుకు విజ్ఞప్తి చేశారు.

అర్థికాభివృద్ధికి అవసరమగు విధులను కూడా వర్ధమాన దేశాలు సమకూర్చుకోలేక పోతున్నాయని అన్నారు.

ఇంధనం, అత్యవసర రంగాలలో పశ్చిమ దేశాలు స్వయం సమృద్ధిని సాధించడానికి బ్యాంకు ఎలాటి కార్యక్రమాలు చేపట్టినప్పటికి భారతదేశం పూర్తిగా సహకరించగలదని అన్నారు.

చైనాకు సభ్యత్వానికై పాక్ ప్రతినిధి విజ్ఞప్తి

ఎలాంటిఆటంకం లేకుండా చైనాకుఆసియా అభివృద్ధిబ్యాంకులో సభ్యత్వం యిచ్చాలని పాక్ ప్రతినిధి శ్రీ ఎ. యస్. జి కాజీ కోరారు. చైనా సభ్యత్వానికి ఎంతో ప్రాధాన్యత వుందని అన్నారు.

మొత్తం 40 సభ్య దేశాలలో చైనా సభ్యత్వాన్ని గురించి సమావేశంలో పాకిస్తాన్ ప్రతినిధి మాత్రమే ప్రస్తావించారు. అయితే చైనా మాత్రం ఇందుకు సభ్యత్వానికి దరఖాస్తు పెట్టలేదు

ఆయుధ పరఫరాపై సోవియట్‌తో వివాదం

సాదత్ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

సోవియట్ యూనియన్‌తో తమ వివాదం ప్రధానంగా ఆయుధ సరఫరాల సమస్యపైనే కేంద్రీకరించబడి ఉందనీ, ఇది 1967 యుద్ధం నుండీ ఉందనీ ఈజిప్టు అధ్యక్షుడు సాదత్ చెప్పారు.

నిరుట్వత్రిక 'అల్‌హాబ్రాడిస్'కు ఆయన ఇచ్చిన ఇంటర్వ్యూ నిన్నప్రచురింపబడింది. 1971లో అధికారంలోకి వచ్చినప్పుడు, ఇజ్రాయిల్ భూభాగం లోనికి పోయేందుకు పోలీస విమానాల కోసం సోవియట్‌ను అడిగానన్నారు. అయితే అలాంటివి ఇస్తే తమ అనుమతి లేకుండా ఈజిప్టు వాడవాడదని వారు తెలిసినట్లు చెప్పారు. దీన్ని నిరాకరించాను. ఎందుకంటే దీని అర్థం ఈజిప్టు ఇష్టాయిష్టాలు స్వేచ్ఛా కార్యకలాపం పరిమితం చేయబడతాయనే కదా"

1967 తర్వాత ఈజిప్టు సైనికపరంగానూ అధికస్థాయిలో సోవియట్ వారు నిరాకరించారు. ఆ తర్వాత గూడా ఈజిప్టు విమాన రక్షణ దళాలకు సోవియట్ అధికారిని నియమించాలన్న విజ్ఞప్తిని కూడా వారు తిరస్కరించారని సాదత్ చెప్పారు.

"దీనివల్ల రష్యన్లు మాకు సరోక్షంగా పాయవడ్డారు. వారి తీరుస్వభావాలు మా స్వాతంత్ర కర్మాంతర్మల తయారుచేసుకున్నాం" అన్నారు.

"ప్రస్తుతం మా మిసైల్ దళాలు కరుణ్ ఇజాలా ప్రమాదంలోకి గొప్ప విపత్తులో ఒకదనుకుంటా," అన్నారు.

గుంటూరు తాలూకాలో సైకిల్‌దళ ప్రచారం

గుంటూరు, ఏప్రిల్ 26

తెనాలిలో జరిగే అఖిల భారత వ్యవసాయ కార్మిక మహాసభను జయప్రదం చేయవలసిందిగా కోరుతూ, తమళ్ళమూడి, చింతపల్లి గ్రామాల పార్టీ శాఖలు ఆధ్వర్యాన 60 సైకిళ్ళు, ఒక ట్రాక్టర్లతో ఒక ప్రచార దళం చేరు 10 గ్రామాలలో ప్రచారం చేసింది.

ఈ దళానికి శ్రీయుతులు కొన్నుల శేషారెడ్డి, సి రామమూర్తి, టి. నారాయణరావు, ఎ. రామారావు, కె బ్రహ్మానందం, మన్నవ శేషగిరిరావు నాయకత్వం వహించారు.

తమళ్ళమూడి, ఇంకనంపాడు, అనంతవరప్పాడు, చేమలపాడు, వడ్డిపెడకూడు, నల్లపాడు, యామాడి, గారపాడు, చింతపల్లిపాలెం గ్రామాలలో ఈ దళం ప్రచారం చేసింది.

ప్రతి గ్రామంలోనూ పోస్టరు, అంటించి కరపత్రాలు పంచిపెట్టి బడ్డాయి

వడ్డిపెడకూడు, చింతపల్లిపాడు గ్రామాల్లో జనానికి అల్పాహారం పండు చేశారు.

శాంతి, సహకారాలకు దోహదం చేసే త్రైపాక్షిక ఒప్పందం

రక్షణ మంత్రి ఆశాభావం

న్యూఢిల్లి, ఏప్రిల్ 26

భారత - బంగ్లాదేశ్ - పాకిస్తాన్‌మధ్య జరిగిన త్రైపాక్షిక ఒప్పందం, ఉపఖండంలోని మూడు దేశాలకు ప్రజల జీవన స్థాయిని పెంచుచేసేందుకు వనరులను సమర్థవంతంగా వినియోగించేందుకు దోహదపడుతుందని రక్షణమంత్రి శ్రీ జగజీవన్‌రామ్ నేడిక్కడ అన్నారు.

రక్షణ మంత్రిత్వశాఖ పద్దులపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ, ఆయన పైవిధంగా అన్నారు.

అయితే అది సమయంలో దేశవరిహద్దులలో జరుగుతున్న సరఫరాలను నిర్మించకుండా నాయుదదళాలను అప్రమత్తంగా ఉంచాల్సిన అవసరముందని ఆయనన్నారు.

నాయుదదళాల బలాన్ని పెంచకోవడం లేదని, అయితే వున్న రక్షణ పాటవాన్ని కొనసాగించవలసివుందని ఆయన చెప్పారు.

స్వాతంత్ర్యానంతరం సైన్యంలో వియుక్తాకాభివృద్ధులు చేసిన మార్పులను ఆయన వివరించారు.

రక్షణశాఖకు బడ్జెటిలో చేయబడిన కేటాయింపులను ఆయన గట్టిగా సమర్థించారు. అంతకుముందు పద్దులో పాల్గొన్న కొందరు పద్దులు బడ్జెట్ కేటాయింపులను తగ్గించాలని కోరారు.

దరలు పెరుగుదల, ఇతర వస్తువుల ధరలతో పోల్చి చూస్తే గత సంవత్సరం కేటాయింపులు తక్కువ. ఈ సంవత్సరం ఎక్కువ కేటాయింపులు అవసరలేవని శ్రీ జగజీవన్‌రామ్ చెప్పారు.

దేశంలో అధికోత్పత్తి సైన్యం హస్తగతం చేసుకుని వే. అవకాశాలేవని ఆయన అన్నారు. ఇందుకు సరిపడించి కొందరు పద్దులపై పెలుబుచ్చిన ఆందోళనను ప్రస్తావిస్తూ పాయుద బలగాలకు, ప్రజలమధ్య సహకారంఉండాలని ఆయన అన్నారు. దేశరక్షణను, స్వాతంత్ర్యాన్ని పరిరక్షించడమే పాయుద బలగాల ప్రధాన కార్యక్రమం అని ఆయన అన్నారు.

ఇంటర్వ్యూ కయ్యే పయాణ ఛార్జీల చెల్లింపు

షెడ్యూలు కులాలు, తరగతుల అభ్యర్థులకు

హైదరాబాద్, ఏప్రిల్ 26

రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే ఇంటర్వ్యూలకు పాల్గొనే షెడ్యూలు కులాలు, తరగతులకుచెందిన అభ్యర్థులకయ్యే ప్రయాణ ఖర్చులను మంజూరు చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం నేడు ఉత్తరువులను జారీచేసింది.

ఈ ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులు నివాసస్థలంనుండి ఇంటర్వ్యూజరిగే ప్రాంతానికయ్యే బస్ ఛార్జీలనుగాని లేదా రైలు ఛార్జీలగాని చెల్లించడం జరుగుతుందని ప్రభుత్వం నేడు ఒక ప్రకటనలో తెలియచేసింది.

ఇప్పుడు ప్రయాణం 32 కిలోమీటర్లు, రైలు ప్రయాణం 80 కిలోమీటర్లకు మించివుంటేనే ఈ ఖర్చులు యివ్వబడతాయని ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

సివిఎంప్లాయీస్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం

హైదరాబాద్, ఏప్రిల్ 25

ఈనెల 21 వ తేదీన హైదరాబాదు, సికింద్రాబాదు సివిలియన్ ఎంప్లాయీస్ యూనియన్ జనరల్‌బాడీ సమావేశం శ్రీ కె. యల్. మహేంద్రి, ఎం. యల్

మితవాదకూటమి అరాచకకార్యక్రమం

బీహారులోని కమ్యూనిస్టేతర విద్యార్థి కార్యాచరణ కమిటీ ఆనవదేదాని రాష్ట్ర శాసనసభను రద్దుచేయాలన్న పిలుపు, దానికి అభివృద్ధి నిరోధక ప్రతిపక్ష పార్టీలు, వామపక్ష అవకాశవాదులతోడ్పాటు, కాంగ్రెసు ప్రభుత్వాలను పట్ట విడుదల హింసాత్మక పద్ధతుల్లో కూలద్రోయాలని తరణ్‌సింగ్ బహిరంగంగా వాదించడం - ఇవన్నీకూడా, మితవాదుల కొత్త వ్యూహానికి స్పష్టమైన నూచనలు.

స్వతంత్ర, బిజూపట్నాయక్ ఉత్కళ కాంగ్రెసు, ఎస్. ఎస్. పి. లతో బాటు ఎనిమిది పార్టీలు, గ్రూపులు మిలాఖత్ అయి ఒకే కొత్త పార్టీగా ఏర్పడాలన్న ప్రతిపాదన పై పరిణామాల దృష్ట్యా పరిశీలించాల్సి వుంది.

"కొత్త పార్టీకి ప్రధాన సమస్యపై మా సహకారం వుంటుంది" అని జనసంఘ్, నిండికేట్లు హామీ యిచ్చాయి. అయితే, అవి ప్రత్యేక "అస్తిత్వాన్ని" కోల్పోయి తరణ్ సింగ్‌తో సమేకం కావడానికి సిద్ధపడు, అని నిర్ధారంగా లేవు.

"జాతీయత, ప్రజా స్వామ్యం, లౌకిక తత్వం, సామ్యవాద సౌభాగ్యం" తమకొత్త పార్టీ కార్యక్రమమని సరభవంగా ప్రకటించుకున్నారు. 'చెప్పేవి శ్రీరంగనీతులు...' అని ఏతకమానదు. కొత్తపార్టీలోని సాతంత్రపార్టీ, నిండికేట్లు, జనసంఘ్ మైనారిటీలు తరణ్‌సింగ్, బిజూపట్నాయక్‌లు, జనసంఘ్, ముస్లిం మజ్లిస్ కార్యాచరణకే, యీ కల్లబొల్లి కబుర్లకీ ఏమైనా సంబంధం ఉందా అని వారికి తెలియనిది కాదు. వివిధ రాష్ట్రాలలో స్వార్థపర శక్తులు అంగరక్షకులుగా, మతద్వేషాలను రెచ్చగొట్టేవాడుగా వీరి వన్న వ్యక్తుల అనేకమార్లు పెల్లడైంది.

గద్దెకోసం పాకులాట

ఈ కూటమిలో ఎవరికివారు గద్దెకోసం ఎగబడేవారే. వారిలో వైరుధ్యాలున్నా యనడంలోనూ సందేహంలేదు. అయినా వారొక కూటమిగా ఏర్పడ్డారంటే, ప్రజా స్వామ్యాన్ని కూలద్రోయడం, గందర గోళాన్ని, అరాచకత్వాన్ని కల్పించడమనే ఏకాశయమే అందుకు కారణం. ప్రజా సామాన్యంలో రోజురోజుకూ అసంతృప్తి పెల్లుబుకుతున్న ప్రస్తుత దశలోని యీ ఉమ్మడి ఆశయ సాధన కోసం ఆ శక్తులు ఏకం కావడాన్ని ఎంత మాత్రం తక్కువ అంచనా వెయ్యరాదు. ఆవిధిపై పోరాటం, ప్రజాస్వామ్య పరిరక్షణల పేరుతో జయప్రకాష్‌లాంటి వ్యక్తి, నిగ్గుకూలి మితవాద శిబిరం వల్లకి మోకకు తయారుకావడం విభ్రమ గొలిపే విషయంకాక మరేమిటి? 1942 తరహా ఉద్యమాన్ని సాగించవచ్చని విద్యార్థులకు అయన యిచ్చిన పిలుపు, బీహారు రాష్ట్ర శాసనసభ రద్దుకోసం జరిగే ఆందోళనకు ఆయనగారి వత్తాసు, బీహారులో జనసంఘ్, ఆర్. ఎస్. ఎస్ అసందమార్గాన చేస్తున్న విధ్వంస కార్యకలాపాలపై మేలి ముసుగు కప్పాలన్న ఆయన బహిరంగ యత్నం, ఆయన యిటీవల ఢిల్లీలో జరిపిన మహాసభలో చేసిన హెచ్చరిక హాస్యాస్పదంగా కనిపించక మానదు.

ఇటీవలి మాసాల్లో, నరిత్రమలో యిలా జనసంఘ్, ఆర్. ఎస్. ఎస్, బి. కె. డి. లు అగ్రశ్రేణిగాగల మితవాద అభివృద్ధి నిరోధక పార్టీలూ, గ్రూపులూ, ఎస్. ఎస్. పి. తోడ్పాటుతో, చుక్కలంటుతున్న ధరలు, అవసర వస్తువులు అందుబాటులోకి రాకుండా అదృశ్యం కావడం, లంచగొండితనం స్వైర విహారం చెయ్యడంతో ప్రజల్లో పెల్లుబికిన అసంతృప్తిని ఆధారం చేసుకొని, రాష్ట్రం తర్వాత రాష్ట్రంలో గందరగోళాన్ని, అరాచకత్వాన్ని సృష్టించడానికి, పార్లమెంటరీ ప్రజా స్వామ్యాన్ని కూలద్రోసి, దేశంలో మితవాద ప్రభుత్వాన్ని నెలకొల్పడానికి ముందు కొస్తున్నాయి. ఇటీవలి ఘటనలు యీ విషయాన్నే రుజువు చేస్తున్నాయి.

సమేకం కావడాన్ని స్పష్టంగా రుజువు చేస్తున్నాయి.

సంభవామి యుగే యుగే!

జయప్రకాష్ పల్లి

ఆర్. ఎస్. ఎస్ జనసంఘ్‌లతోడ్పాటుతో, రాజాలను, భూస్వాములను, గుత్త పెట్టుబడిదారులను పిగ్గుమాలి వెనకేసుకొచ్చే ఎస్. ఎ. పార్టీవాలా వంటివాళ్ళతోడ్పాటుతో శ్రీమాన్ జయప్రకాష్‌నారాయణ్ అవినీతిపై పోరాడ బోతున్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణను 'సంభవామి యుగే యుగే' అంటూ ముందుకుపోక బోతున్నారు. అధ్యాత్మమూ "పార్టీ రహిత ప్రజాస్వామ్యం" అనంచేస్తూనే ఢిల్లీలో జయప్రకాష్ చేరదీసిన గుంపంతా వ్యక్తంగా పార్టీకివెందిన మేకలే.

రాజ్‌నారాయణ్, తదితరు అమాంబాపతు రకాలకు చెందిన మితవాదులు, కుహనా అతివాదులూ ఆ విధంగా గందరగోళాన్ని అరాచకత్వాన్ని సృష్టించడానికి ఒక వంక గుమికూడుతున్నారు. వారి ఉమ్మడి కార్యక్రమం ఏదో ఒక రకమైన నిరంకుశ మితవాద పాలనకి మాత్రమే దారి తీస్తుంది. మితవాదుల ప్రమాదమలా ముంచుకొస్తున్న తరుణంలో కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వపు ప్రస్తుత విధానాలేమి, పలు రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు, నిర్మాణరీత్యా కాంగ్రెస్ పార్టీ నిశ్చేతనమైపోయి సంధించవలసేమి, మితవాదుల దాడికి మంచి అనుకూల పరిస్థితులు కల్పిస్తున్నాయి.

జనాబ్ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ అమనరించే విధానాల దర్పమా అని, రేషన్ షాపుల్లో గోధుమ రకాలు అందిన పెరిగిపోయాయి. దానితో దేశమంతటా దొంగ విల్వదారులు, వ్యాపారస్తులూ మరింత ధైర్యం పుంజుకున్నారు. ప్రైవేటు బోకు వ్యాపారస్తుల సంఘ ప్రతినిధి ఒక ప్రకటనలో 50 నుండి 60 లక్షల టన్నుల గోధుమను 'అమ్ముకామని కామెన్సరూ కేంద్ర ప్రభుత్వానికి మాటఇవ్వలేదని అన్నదే బుకాయిస్తున్నారు.

వీటన్నింటిన్నీ, యిటీవల ప్రధాన మంత్రి వ్యాపారస్తులు ఒక్కుమ్మడిగా పెట్టుకొని మహాసోహాలని చేసిన హెచ్చరిక హాస్యాస్పదంగా కనిపించక మానదు.

ఇటీవలి మాసాల్లో, నరిత్రమలో యిలా అనేక వెనుకబాట్లు కల్పించ విద్దాయి అవన్నీ కూడా ద్రవ్యోల్బణం మరింత పెరగడానికే తోడ్పడ్డాయి వాడకందారులు, కార్మికులు, నేతగాండ్ర పొట్టకొట్టి, గత సంవత్సరం, యింతకుముందెన్నడూ లేనంతగా లాభాలు సంపాదించిన తొలి పారిశ్రామిక యజమానుల విషయంలోమా ఇదే జరిగింది. కాని, చెమటోడ్చి ఉత్పత్తిచేసే కార్మికులు, అయ్యే ధరలు పెరిగిపోయాయి. మా పంగన పూడంతంటూ విగ్గదీస్తే ద్రవ్యోల్బణాన్ని గురించి, ధరల పెరుగుదలని ప్రవచనమంతటా పుస్తుదేనంటూ ఉనదేశాలు చెయ్యి పూనుకొంటున్నారు

భారత ఆర్థిక వ్యవస్థలోని నరభక్షక స్వాములు

స్వార్థపర వర్గాలు మంగళగిరి పానకాల స్వామివంటివారు. ఎన్ని సౌకర్యాలు చేకూర్చినా వారి దాహం మరింత పెరుగుతుందే గాని తరగడమంటూ వుండదు. పెట్టుబడిదారీ వ్యవస్థనున్న కిటుకే యిది. ప్రజల రక్తం రుచిమానిన భారత ఆర్థిక వ్యవస్థకుచెందిన నరభక్షకులు మరింత రక్తంకోసం అర్రులు దాస్తున్నారు.

ఈ నరభక్షకులు ప్రథమ కబళంగా కోరుకుంటున్నది తననే నన్న విషయం ప్రధాన మంత్రి గుర్తుంచుకోవడం ఎంతైనా అవసరం. ఆవిడ అనుసరించిన సామ్రాజ్యవాద వ్యతిరేక విధానాలు, సోవియట్ యూనియన్‌తోను, తదితర సోషలిస్టు దేశాలతోను అమితరైపుతున్న సహకారం వారికి మహా కంటకింపుగా వుందన్న విషయం ఆమె మరచిపోయి అదమరచి వుండరాదు.

ప్రభుత్వంలో ఎన్నుడైతే దిగజారుడూ, విధానాల ప్రతిష్ఠంభనా వ్యక్తమవుతూనో, అన్నుడికి అభివృద్ధి నిరోధకులైన నిరంకుశోద్యోగులకు పట్టవగ్గాలాండవు. వారి స్వైర విహారం దాహంగా సాగిపోతుంది. రైల్వేలోని అవినీతియుత అహంకారపూరిత ప్రవర్తనే యిందుకు తార్కాణం. రైల్వే కార్మికుల కోర్కెలను వారు కాలతన్ని, సంప్రతింపుల ద్వారా పరిష్కార సాధనకు ఏ మాత్రం అవకాశం మిగల్చకుండా, దేశవ్యాపిత సమ్మెకు పూనుకోవడం తప్ప రైల్వే కార్మికులకు మార్గాంతరం లేకుండా చేస్తున్నారు. ఈ విషయంలో అత్యున్నత ప్రభుత్వ, స్థాయిలో రాజకీయ జోక్యం ఎంతైనా అవసరం.

కేంద్ర ప్రభుత్వ విధానాల్లో తీవ్రమైన మార్పును సాధించి, అటువంటి మార్పును అమలు జరిపేందుకుగాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను పునర్నిర్మించిన నాడు మాత్రమే మితవాద ప్రమాదాన్ని గట్టిగా తిప్పికొట్టడం సాధ్యమన్న విషయాన్ని ప్రగతిశీల కాంగ్రెస్ వాదులంతా తక్షణం గుర్తించడం అవసరం. ఇటీవల జరిగిన భారతకమ్యూనిస్టుపార్టీ జాతీయసమితి ఆమోదించిన తీర్మానం సరిగా యిదే విషయాన్ని పొక్కిచెప్పింది. జాతీయ సమితి తీర్మానానికి వక్ర భాష్యాలు చెప్పడానికి అభివృద్ధి నిరోధకులూ, గుత్త వ్యతికలూ ఎంతగా తంటాలూ తాపత్రయం పడుతున్నప్పటికీ, ఆ తీర్మానం సరైనదనీ, ఆచరణ యోగ్యమైనదన్న విషయాన్ని జీవిత మే రుజువుచేస్తోంది.

మాఅవగాహన సరైనదన్న విషయాన్ని బీహారులో యిటీవల జరిగిన సంఘటనలు రుజువుచేయడం లేదూ.

ప్రభుత్వ విధానాల్లోను ప్రభుత్వ వ్యవస్థలోను అటువంటి మార్పులను సాధించడానికి ప్రజోద్యమాన్ని నిర్మించడం, ఆహారపదార్థాలు, తదితర అవసర వస్తువుల ప్రభుత్వ పంపిణీ వ్యవస్థను విస్తృతం, పటిష్ఠం చేసేందుకు ప్రజా ఉద్యమ నిర్మాణం, దేశమంతటా విస్తృత స్థాయిలో పరుకుల వెలితిలేని కార్యక్రమం — యీ అంశాలపైన వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమం తన దృష్టిని కేంద్రీకరించాల్సి వుంది. అదే సమయంలో మితవాదుల దాడినికు ట్రనూ బట్టబయలుచేసి, తిప్పికొట్టాలి.

శ్రీ ఎస్. కె. కృష్ణన్

సంయుక్త కార్యాచరణ

అటువంటి ప్రతోద్యమంలో, కాంగ్రెస్ యయిదవున్న వామపక్ష ప్రజాతంత్ర శక్తులతోబాటు, దాని లోపలవున్న వామపక్ష ప్రజాతంత్ర శక్తులకుకూడా కీలకమైనపాత్ర వున్నదన్న విషయాన్ని భారత కమ్యూనిస్టుపార్టీ స్పష్టంచేసింది. అటువంటి సంయుక్త కార్యాచరణ ద్వారా మాత్రమే మితవాద ప్రమాదాన్ని తిప్పికొట్టడం సాధ్యం. ఇటీవల ఢిల్లీలో జరిగిన వామపక్ష పార్టీల సమావేశం (యిందులో మా పార్టీకూడా పాల్గొంది.) విస్తృతమైన మార్గిస్టుపార్టీ నాయకుల్లో కొందరు, ముఖ్యంగా పశ్చిమబెంగాల్, కేరళ రాష్ట్రాల్లో గుడ్డికాంగ్రెస్ వ్యతిరేకతను ముడిపెట్టే ప్రయత్నాన్ని, అలాగే మితవాదుల గందరగోళ కల్పన ప్రయత్నాలను ముడిపెట్టే ప్రయత్నాన్నీ మేము ఎదుర్కొంటాం.

(17.4.1974)

సంప్రదాయం - ఆధునికత

ఆధునికత అనేక సందర్భాల్లో సంప్రదాయాన్నెదిరిస్తుంది. కొన్ని సందర్భాల్లో సంప్రదాయాన్నిమలుస్తుంది. సంప్రదాయం అతికేదానికీ వీలైతే బలవదేదానికీ సకల యత్నాలూ చేస్తుంది కొన్నిచోట్ల సఫలమవుతుంది. ప్రగతిశక్తులు బలంగా లేనిచోట. సంప్రదాయవాదుల్ని పట్టించుకోని నిష్క్రియ మేధావులు రాజ్యం చేస్తున్నచోట సంప్రదాయం ఏదో ఒక రూపంలో ప్రత్యక్షమవుతుంటుంది. సంప్రదాయ బాధాన్ని దెబ్బతీయందే ఆధునికత ముందుకు పోదు. విశ్వవిద్యాలయాల్లో వెర్రితలలు వేస్తున్న సంప్రదాయవాదం, ముఖ్యంగా తెలుగు సిలబస్ నాశ్రమిస్తున్న వ్యాకరణవాదం నశించాలంటే కొన్ని సత్వర చర్యలు తీసుకోవాలి.

1. తెలుగు సిలబస్ ఆధునికం చేయాలి

తెలుగు సిలబస్ ఆధునికం కాదు. సదుద్దేశం ఒకటో రెండో అంశాలు ఆధునిక కాలానికి చెందినవైనప్పటికీ, విద్యార్థుల దృక్పథాన్ని అవి ఆధునికం చేయవు. మన సంప్రదాయంలోని ప్రగతిశీల రచనలకు కూడా యస్. వి. యూనివర్సిటీలో యే స్థానమూ లేదు. దేనుకో పోల్చదగిన కబీర్‌పై యస్. ఎ. హిందీలో పేపర్ పేపరు వుంటే-ఇక్కడ దేనుక బానిసల కాలేజీల్లోకన్పించదు కవిత్వం ఎంత అర్థం కాకుండా వుంటే (పదాల క్లిష్టతవల్ల) అది అంతఉన్నతంఅనిభావించే అన్నిస్థాయిల్లోనూ అస్థాన కవిత్వం పెరుగుతున్నారు. యస్. వి. యూనివర్సిటీలో. ఎమ్. ఎ. స్థాయిలో తమిళంలో ఆధునిక తమిళ సాహిత్యానికి ఒక పేపరుంది. ప్రాచీన భాషఅయిన అరబిక్‌లో ఎమ్. ఎ. స్థాయిలో ఆధునిక కవిత్వానికి ఒక పేపరు, వచనానికి మరో పేపరు ఉన్నాయి. ఆధునిక సాహిత్యానికి తెలుగులో చెప్పుకోతగ్గ ఎ స్థానమూ లేదు. సాహిత్యమంటే కవిత్వమే అనే పాంప్రదాయక దృక్పథం ఇంకా ఈ విశ్వవిద్యాలయాల్లో రాజ్యం చేస్తోంది. ఇక్కడ వివిధ సాహిత్య రూపాలను గుర్తించి కూడా ఆదరించడం జీవితం ఆధునికమైనా, సాహిత్యం ఆధునికమైనా సిలబస్ సంప్రదాయాలుదాని కావడం ఒక అంతర్విరోధం. ఎమ్. ఎ. లో ఆధునిక సాహిత్యానికి (ఆధునికతను వ్యక్తం చేసేది ఆధునిక సాహిత్యం: ఆధునిక కాలంలో రాసినదంతా ఆధునిక సాహిత్యం కాదు. ఉదాహరణకు, విశ్వనాథ రామాయణం ఆధునిక కవిత్వం కాదు) రెండు పేపర్లుంటాయి: ఒకటి ఆధునిక కవిత్వానికీ, రెండవది ఆధునిక వచన రచనలకూ. యిదే యస్. వి. యూనివర్సిటీలో హిందీ ఎమ్. ఎ. లో ఆధునిక సాహిత్యం సిలబస్ యిలావుంది.

మొదటి సంవత్సరం: ఒకటవ పేపర్ ఆధునిక కవిత్వం రెండవ పేపర్ ఆధునిక వచనం, నాటకం. రెండవ సంవత్సరం బచ్చిక విషయాలుగా యివి వున్నాయి.

గ్రూప్ ఎ పేపర్ 2.హిందీ తెలుగు సాహిత్యాలతులనాత్మక అధ్యయనం ఇందులో తెగులలోని వివిధ ఆధునిక సాహితీరూపాలతో పరిచయం కలుగజేస్తున్నారు. (తెలుగు భావకవిత, అభ్యుదయకవిత, సామాజిక నవలలనుగూర్చి హిందీవిద్యార్థులు తదవాలి)ఉంది. కాని తెలుగు విద్యార్థులకి అవకాశంలేదు.)

పేపరు III - ఒక హిందీ రచయిత ఒక తెలుగు రచయిత - తులనాత్మక అధ్యయనం. (గ్రూప్ బి. పేపర్ II ఆధునిక కవిత్వం (1940-49) పేపరు III ఆధునిక కవిత్వం (1940-65) (గ్రూప్ సి పేపరు II కథానికలు పేపరు III నవలలు.

నార్లవ పేపరులో వ్యాసమూ, లేక సిద్ధాంత వ్యాసమూ ఉన్నాయి. ఆధునికతను దాటి వ్యక్తంచేసే వచనానికి తగు స్థానముంది స్వజనాత్మక ఆలోచనకు అవకాశం ఉంటేలా సిలబస్ ఉంది. హిందీకి అతి సన్నిహితమైన సంస్కృతానికి హిందీ ఎమ్ ఏ లో ఎ స్థానమూలేదు కాని తెలుగు విద్యార్థులకు బి. ఎ (పార్ట్ II) లోను, ఎమ్. ఎ. లోనూ సంస్కృతం తప్పనిసరి. ఇది సంప్రదాయవాదులకనుగుణంగా ఉంది. సంస్కృతాన్ని బచ్చిక విషయంగా మాత్రమే చోపించారు. వ్యాపకనలో పేపరుంచారు. ఆధునిక సాహిత్యం కనీసం 60% ఉండాలి. మోయలేని సంప్రదాయ భారం ఆరోగ్యకరం కాదనే విషయం గుర్తించాలి.

2. తెలుగును ఒక క్లాసికల్ భాషగా కాక ఒక ఆధునిక భాషగా బోధించాలి.

ఇలా చేయాలంటే ఆధునిక (సామాజిక తెలుగు భాషను అన్ని స్థాయిల్లోనూ వాడాలి. దీనికి ఏ కమిటీ అక్కర్లేదు దానికి కాలం తీరిందని భావించాలి. ఉదా: వెంకటేశ్ (వాల్టేర్‌లో తెలుగు చదివిన ఒక ఉత్కలియన్ విద్యార్థి) అన్నట్లు మనం రెండు తెలుగు భాషల నుంచి ఆధునిక తెలుగునే ఎన్నుకోవాలి. షేక్స్‌పియరీ భాషలో ఈరోజు ఇంగ్లీషు రాయటంలేదు. మరి మన మింకా నన్నయ భాషలోనే రాస్తూండటం పాత తనం మీద మనకున్న పిచ్చికి నిదర్శనం. తెలుగు-రష్యన్ నిఘంటువు (సోవియట్ విజ్ఞాన సర్వస్వం (ప్రచురణ)లో ఈ పిచ్చిని గూర్చిన ప్రస్తక్తి ఉంది. ఎవరి అనుజ్ఞా అవసరం లేకుండానే విద్యార్థులు ఆధునిక తెలుగు భాషలో (అంటే మనం రోజూ వ్యవహారాల్లో చూస్తున్నదీ, రేడియోద్వారా వింటున్నదీ :) జవాబులు రాయాలి

(దీని వైజ్ఞానిక వ్యాకరణం తెలుగు-రష్యన్ నిఘంటువు అంత్యంలో రష్యన్‌లో ఉంది.)

3. భాషకాదు, భావాలున్న సాహిత్యం కావాలి.

ఎమ్. ఎ. లో తెలుగు సాహిత్యరకంటే తెలుగుభాషపై ఎక్కువ రచనాన్ని ఇస్తోంది. ఎమ్ ఎ. స్థాయిలో వ్యాకరణం దండుగ నిగ్గుచేయు. వ్యాకరణంకాక, ద్రవిడభాషా శాస్త్రమీద ఒక పేపరూ, సామాన్య భాషాశాస్త్రానికి మరో పేపరూ ఉన్నాయి ఈ రెంటికీ కలిపి ఒకే పేపరుంచారి పి ఎ లో.

భాషా విజ్ఞానం, ద్రవిడ భాషా శాస్త్రం లేక తెలుగు భాషా చిరిత్రకు దోపంలవచ్చు ఎమ్ ఎ. లో తెలుగు వ్యాకరణానికి ఎ స్థానం ఉండరాదు. తెలుగు ఎమ్ ఎ స్థాయిపైనవాడు వ్యాకరణవాదులుగానూ, పదేపదులుగానూ తయారవుతున్నారు. ఈ స్థితి పోవాలంటే బి. ఎ; యమ్ ఎ. సిలబస్‌లో సమూలమైన, సమగ్రమైన మార్పులుచేసి ప్రగతిశీలమైన ఆధునికతకు ఉనికిస్థాన మివ్వాలి.

స్వీకారం

జ పు

కేతు విశ్వనాథరెడ్డి

(కథల సంపుటి)

134 పుటలు : రు. 2.50

అభ్యుదయ రచయితల సంఘం,

1.76 గాంధీనగర్, కడప - 516001

* * *

తివిరంతో సమరం

దాశరథి

(కవితా సంపుటి)

డెమ్మీ 100 పుటలు : రు. 5.00

ప్రతులకు:

1. ఆంధ్ర సారస్వత పరిషత్తు, పిలక్ రోడ్డు, హైదరాబాద్.1.
2. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, ఎలూరురోడ్డు విజయవాడ.2
3. ఆంధ్రప్రదేశ్ బుక్‌డిస్ట్రిబ్యూటర్స్, రాష్ట్రవతిరోడ్డు, సికింద్రాబాద్.3.

* * * *

వెలుగు వెల్లువ

కవితా సంకలనం: కందనవల్లి వెంకట కిషన్‌రావు

పుటలు 48: వెల: రు. 1.60

ప్రతులకు: కె వి కిషన్‌రావు.

C/o గరికిన్ ఇంటిపేరు (ప్రాతెక్టు), శేషపూరు పోస్టు, 84001 అస్సాం.

* * *

అమ్మయ్యో! గాంధీ

బ తి కా డు

వనం మధుసూదన్ (వికాంక)

28 పేజీలు : రు. 1.50

ప్రతులకు: వనం మధుసూదన్.

19/1059, శంభునిపేట,వరంగల్.506003.

* * *

Hindu Horary Astrology

వెల: నాణా: రు. 9.00, మేలు: రు 12.00

G. sreerama murthi,

శ్రీకాకుళం-532001.

* * *

బంజారా

(పక్ష పత్రిక) [అనంతపురం]

మేనేజింగ్ ఎడిటర్: రంజిత్ నాయక్

ప్రతి వెల: రు. 0.50

గ్రంథ సమీక్ష

History of Medieval Deccan

(1295—1724)

Vol.-I. Editor Prof. H. K. Sherwani,

Joint Editor P. M. Joshi.

P. P. 650 Price Rs. 110.

Government of Andhra Pradesh, Hyderabad.

క్రీ. శ. 1296 లో అల్లాఉద్దీన్ ఖిల్జీ దేవగిరి యాదవులపై దాడి చేశాడు 1724 లో మొగల్ సామ్రాజ్య పతనంతో నిజాం ఉల్ముల్కు హైదరాబాద్‌లో స్వతంత్ర రాజ్యం స్థాపించి, అసఫజాహీ వంశ మూనవుడుపడ్డాడు. ఈ రెండు తేదీల మధ్యగల 429 సంవత్సరాల కాలంలో దక్కన్ రాజకీయ చరిత్ర ఇది.

దక్కన్ చరిత్ర అనగానే, బహమనీ రాజ్యం, కొంత కాలానికి అది, అయిదు భాగాలుగాచీరి పోవటం, విజయనగర రాజులతో యుద్ధాలు, తళ్ళికోట యుద్ధంలో రామరాజు ఓటమి-ఇవి ప్రధానంగా పాఠకులకి గుర్తుకువస్తాయి. హిందూ, ముస్లిం రాజకలహాల చరిత్రలని ఒక్క ముక్కలో పాఠకులు తేల్చివేస్తారు.

ఈ విధంగా చరిత్రనురచించడం, అధ్యయనం చేయడం పూర్తిగా సంకుచితమైన పద్ధతి. దక్కన్ విశాలభూమిలో, మిశ్రమ సంస్కృతికి పునాదులు వేసిన తాలు బహమనీ సుల్తానులు రాజ్యకాంక్షతో సుల్తానులు తమలోతాము జరుపుకున్న యుద్ధాలు. వీరిలో మొదటి రామరాజు, ఏమ్మట శివాజీ శౌర్యం చేసుకున్న వందల్వాలు, ముస్లింలకు కూడా విశ్వాత చేశాయి. నాటి బహమనీ రాజవంశీయులలో ఒక కళాకారుడు స్థానంవాడు. వరిపాలనాసంస్కరణలు ఎన్నో చేశాడు. విరించకోశోద్యోగులను అదుపులో పెట్టాడు. రక్షణ యాత్రికులు విడిచిన రక్షకాలంలోనే దక్కన్ సందర్శించి బహమనీ రాజ్యప్రశంస చేశాడు. చివరకు గవాన్, ఉమ్మడుగు వలనే, నిరాధారమైన ఆరోపణ అతు గురియయ్యాడు. దాను విద్వాసపాత్రంగా కొలిచిన సుల్తాన్ చే, 1481లో, 73వ ఏట కొండపల్లికోటలో వధించబడ్డాడు. తిమ్మరుసుకు అంతిత్వం ప్రాప్తించింది. గవాన్ ప్రాణాలే బలిపెట్టాడు

1565-1724 కాలంలో బహమనీరాజ్యం అయిదు భాగాలైంది. అహ్మద్ నగర్‌లో నిజాంషాహీలు, బీజాపూర్‌లో ఆదిల్ షాషాహీలు గోల్‌కొండలో కుతుబ్‌షాహీలు, బీదర్‌లో బరీద్‌లు. వీరిలో ఇబ్రాహీంషాహీలు వరపాలించారు. ఇందులో బీదర్, బీరార్‌లు అతిచిన్న రాజ్యాలు మిగతా మూడు పెద్దవి

ఈ రాజ్యాలమధ్య 2 శతాబ్దాలు జరిగిన అంతర్యుద్ధాలు, కుట్రలు, హత్యలు, దురాక్రమణలు అన్నీ కేవలం రాజ్యకాంక్షతోటి జరిగినవి. ఎల్లప్పుడూ ఎక్కడోఒకచోట ఏకోఒక సుల్తాన్ మరొక సుల్తాన్‌తో యుద్ధంచేస్తూనే ఉన్నాడు అని హిస్టారీ యొక్క లక్షణం

విజయనగర, బీజాపూర్ రాజులు, నిరంతరం, కృష్ణా తుంగభద్రా నదీలోయ ప్రాంతాన్ని తాయమార్, ముద్గల్ ప్రాంతాలతో పట్టణనడేవారు. బీజాపూర్, అహ్మద్ నగర్ సుల్తాన్‌లు ప్రధానపారమార్థిక కేంద్రమైన షోలాపూర్ కొరకు పట్టణ పడేవారు. ఇక్కడ హిందూ ముస్లిం సమస్యలేదు. పారమార్థమైన భూములకొరకు, పారిశ్రామిక కేంద్రాల కొరకు పోటీతత్వం.

బహమనీసుల్తానులు, వారి వారసులైన అయిదుగురు సుల్తాన్‌లలో హెచ్చువుంది షియాలు. పర్షియా, టర్కీల నుండి దక్కన్‌కు సముద్రమార్గాన వచ్చి చేరిన షియా దోరణి ప్రభావానికి గురిఅవనివారు ఇలా వచ్చి స్థిరపడినవారిని అఫాకీలు, హబషీలు అనేవారు వీరికి మతసహనం హెచ్చు. సాత్విక ప్రవృత్తితో కూడిన ఇస్లాం వీరిది.

వీరికి పోటీగా దక్కనీలు ఉండేవారు. అల్లాఉద్దీన్, కిల్జీ తుగ్లక్ దండయాత్రలతో, ఉత్తరాది నుండి, దక్షిణాపథానికివచ్చిన వీరు సున్నీలు, అఫ్ఘన్ తెగకు చెందినవారు. మత క్రౌర్యం హెచ్చు. ఈ రెండువర్గాల పూర్ణ దక్కను సుల్తాన్ చరిత్రపై గొప్ప ప్రభావం కలిగివుంది.

ఒక విశేషం గమనించారా. 4 శతాబ్దాలకు పైగా సుల్తాన్ల పరిపాలన సాగినా, దక్కన్‌లో పెద్దఎత్తున మతమార్పిడి లేదు. అందుకు ఏ సుల్తాన్ ప్రత్యేకించి ప్రయత్నించిన ఉదాహరణలేదు. ముస్లింల సంఖ్య ఏనాడూ నూటికి 20 శాతానికి మించలేదు. రాజధాని నగరాలలో మాత్రం పెత్తనం పూర్తిగా వీరి చేతుల్లో ఉండేది. అంతఃపుర కుట్రలతోనే వారికి పరిరోధేది.

హిందువులలో మహారాష్ట్రులు హెచ్చు. వీరిలో నాదనందీ మహామహాన ఉద్యమాలు, కన్నడ, ఆంధ్ర ప్రజలలో వీరశైవ, జైన దోరణులు హెచ్చు వీరన్నిటి ప్రభావంతో కట్టు, బొట్టు, ఆహారం, అలవాట్లు మొదలయినవాటిలో దక్కన్‌లో మిశ్రమ సంస్కృతి వీరాలు ఏర్పడ్డాయి. ఈ అంశాన్ని ఈ గ్రంథ రచయితలు, రెండవ సంపుటిలో సుదీర్ఘంగా చర్చిస్తామని తెలియజేస్తున్నారు.

గోల్కొండను పాలించిన కుతుబ్ షాహీలలో ఇబ్రహీం కుతుబ్ షాహి (1550 - 1580) అగ్రగణ్యుడు. రాజ్యానికి రాజధాని పూర్వం సుమారు 7 సంవత్సరాలు విజయనగరంలో రామరాజు ఆధ్వర్యంలో ఉన్నాడు. కనుకనే కావచ్చు, తెలుగు భాషపై ఎంతో అభిమానం పెంచుకున్నాడు. మర్కిభరాం పేరుతో తెలుగు సాహిత్యంలో సుప్రసిద్ధుడైన సుల్తాన్ ఇతడు. పెక్కు తెలుగు కావ్యాలకు కృతిపతి

రామరాజు ఆధ్వర్యంలో పెరిగిన ఇబ్రహీం, తళ్ళికోట యుద్ధంలో, ఇతర సుల్తానులతో కలిసి, విజయనగర రాజ్య నాశనానికి కారకుడయిన వారిలో ఒకడు. ఇందుకు ప్రధాన బాధ్యత రామరాజుదే. సుల్తాన్‌ల అంతఃకలహాలలో ఆదేనమిగా తోడ్పడం కలిగించుకోవటం, రామరాజు వైదేశిక విధానంలో ఒక అంశం, కృష్ణరాయల వైదేశిక నీతికి బాందుకు విరుద్ధమైంది. కనుకనే కృష్ణరాయలు పెంచి పోషించిన రాజ్యం, రామరాజు, చాణక్యనీతి పరిధిలో శతదిమైంది. ఇది హిందూ ముస్లిం సమస్య కాదు. వైదేశిక నీతిలో రెండు విరుద్ధ ధోరణులకు సంబంధించిన అంశం.

కుతుబ్‌షాహీలలో అఖరు రాజు అబ్దుల్ హసన్ కుతుబ్‌షాహి. (1672 - 1687) బహీషాగా సుప్రసిద్ధుడు ఇతడే. అక్కన్న మాదన్నలు ఇతని వద్ద మంత్రులు. కంచర్ల గోపన్న (రామదాసు) అక్కన్న మేనల్లుడు.

ఆనీషాను ఎంతో విశ్వాసపాత్రంగా సేవించిన అక్కన్న, మాదన్నలు చిద్విదివరకు హైద్రాబాద్ వీధులలో మతోన్మాదులు చేతుల హత్య గావింపబడ్డారు. గోపన్న శిక్షను చేసుకున్నారు. బానీషా అస్థానంలో అప్పటికే మతోన్మాదశక్తులు పైచేయి సంపాదిస్తున్నవనేందుకు యీ ఘటనలు తార్కాణం. మొగల్ పాదుషా ఔరంగజేబు ఎంతో పరోక్ష హస్తం యీ ఘటనల దాటులు ఉన్నదని ఎంతేనే, అక్కన్న మాదన్నలను మంత్రి పదవుల నుండి తొలగించాలనేది బానీషాను ఔరంగజేబు, విధించిన షరతులలో ఒకటి (1684). ఈ షరతులలో ఔరంగజేబు లేఖ, గోల్కొండను చేరకముందే, అక్కన్న మాదన్నలను హత్య గావింపబడ్డారు.

ఆనీషాను ఒక్క సంవత్సరంలోనే గోల్కొండ రాజ్యం ఔరంగజేబు వశమైంది. చివరివరకు బానీషా ఎంతో ధైర్యంతో, ముంతాజ్ మహల్‌తోకలిసి దక్కన్‌లో ఇంతగా జహాంగీరు ఉనికోయాడు ఢిల్లీకి పోవటానికి మధ్య ప్రదేశ్‌లో అడ్డంగా తన మరొక పోరుమని ధైర్యం వుంది. అక్కడు షాజహాన్, మహమ్మద్ కుతుబుల్ షా అనుమతితో గోల్కొండ రాజ్యంగుండా క్రిందికి దిగి మచిలీపట్నం వచ్చి ఓడెక్కి, తెలంగాణమీదుగా ఆగ్రా చేరుకున్నాడు. షాజహాన్, ముంతాజ్‌మహల్‌లు మచిలీపట్నంలో అడుగుపెట్టినరోజు 12.10.1632.

హ్యూదర్ రాదరిక వ్యవస్థలో రాజప్రాసాదాలో, కుట్రదారులు, దూతాలయలు, స్వార్థపరులతోపాటు విశ్వాసపాత్రులు, నిశిపరులు. రాజభక్తితో ప్రాణాలు విడిచిన మంత్రులు, సేనానులు, రాణులు, దాసదాసీలు ఎందరో ఉండేవారు. విజయనగరం, సంగర్, తంజావూరు, మధుర రాజ్

"ముగ్గురు అమ్మాయిలు" చిత్రంలో ప్రేమూల, చంద్రకళ, భారతి

చిత్రసమీక్ష

ముగ్గురు అమ్మాయిలు

సహజంగా పూనా పెద్దలుగా చెలామణీ అవుతూ ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నదివారక, అందమైన భవిష్యత్తును కలలుకనే విద్యార్థిలోకంపైపు కూడా విషనాగుకాటాలు బుసలు కొడుతున్న కాలం నర్సాలా లాంటి కలుషాత్ములను సంపదిక శక్తితో తొక్కించే నడుం వస్తుంది, అందుకు ప్రజాసేవా శక్తి, దీక్ష అవసరమని చాటి చెప్పగల శక్తిని చిక్కని సమస్యాత్మక చిత్రం నవ భారత్ అర్పిత ఫిలింస్ "ముగ్గురు అమ్మాయిలు"

వేలిముద్ర ప్రజలచే నిజ్ఞానంతో పాటు తన స్వార్థానికి చైర్మన్ దగ్గరనుండి పోలీసు అధికారులవరకు ఆకట్టుకోగల మహాత్మాని సర్దార్ సన్యాసిరావు ఒకప్రయివేటు కాలేజీ కమిటీ మెంబరు. తన మత్తు పాసియాల్లో ఈగపడితే జాగలేని యీయన తన పరువుకున్న హరిజన హాస్టల్ విద్యార్థులకు రాత్రు పెడదుం యీయన అదర్శం. తన తమ్ముడు కాలేజీలో ఆడపిల్లలను అల్లరి చేస్తే న్యాయకారుడుగా కాలేజీ హాస్టలుకు యిచ్చిన బోటును ఎమ్మెల్యేమెంబరు పార్టుకొరకు కొట్టేయడం యీయన నైజం.

చైర్మన్ కూతురైన అన్నాయి తమ ప్రతిపాదించి అందాలున్న కాలేజీ అమ్మాయి రూపాలతో ఎప్పుడూ అందాల కలలుకంటూ ఎంతోగా జీవితం గడపాలని కాలేజీ బ్యూటీ రోజారాణి. పదవేళ అయినా స్కాలర్‌షిప్పులు - స్టిపెండులతో కాలేజీ చదువు పాగిస్తున్నయోగిరిటీవర్ట్రాడెంటు కొట్టారాణి ఈ ముగ్గురూ ఒకే హాస్టల్ లో ఒకే రూములో వుండూ తమ వుపు సంస్కృతితో పాటు అన్యాయాల నెదిరిస్తున్నారు. అక్రమాల అవకాశాన్ని పొందుతున్న ప్రిన్సిపాల్ కడ యిబ్బందిగానే వుంటుంది. చివరకది సర్దార్ సన్యాసిరావు తమ్ముడి విషయంలో కార్యరూపం దాల్చింది. ముగ్గురమ్మాయిలను కాలేజీనుండి బహిష్కరించారు.

దాంతో ముగ్గురమ్మాయిలువిడిపోయారు. అందాల కలలుకన్న రోజా తన అందాన్ని అమ్ముకుని మురికికూపంలో దెబ్బతగిలింది. పేదరికాన్ని అనుభవిస్తున్న జడపంతులు మేనకోడలు శోభ వందు ముదునలికి బాధ్య అయింది

హరిజన హాస్టల్ అమ్మాయి సుజాతను మానభంగం చేసి బలిగొన్న సన్యాసిరావు దుర్మార్గాల్ని బహిర్గతంచేస్తూ లాగింపుగా వెళ్ళిన విద్యార్థి కృష్ణదండ్రి బలరామారావు గూండాలను ప్రయోగిస్తాడు. బలరామారావు అనే విద్యార్థి నాయుడు నడి రోడ్డు మీద హత్య చేయిస్తాడు యీస్తే యీ దురంతాన్ని ప్రతిఘటించాలని ఉద్యమం ఎదురవుతుంది. విచిత్ర పరిణామంలో చిక్కుకుని మీరు దారులైన ముగ్గురమ్మాయిలు మళ్ళీ ఒక్కటవుతారు. పద్మార్థి, యౌవనాన్ని సమీకరిస్తారు.

ధరణి పెంచి విద్యుంబ్ మ్మే దగా కోరుల్ని, అధ్యాయ ఆడపడుచుల్ని బంధించి వాళ్ళ జీవితాలతో వ్యాపారంచేసే దగుల్బాజీలను, ఎన్నో దారుణాలు చేసిన సర్దార్ సన్యాసిరావును, పదవికోసం మోసంచహించి నోరుమెదపని చైర్మన్‌ను నిర్బంధిస్తారు - తోక్కిస్తారు.

నిత్య జీవితంలో ప్రత్యేకించి విద్యార్థి, యువతలాన్ని పట్టి పీడిస్తున్న భయంకర సమస్యలను, దుష్కాండను ఎత్తి కార్చి కరాసిన నిర్మాత శ్రీ ప్రకాశరావు వాటిని తెలిపిగా, తెగువగా తెర తెక్కించిన దర్శకుడు శ్రీ ప్రత్యగాత్మ అభినందనీయుడు. రా. రా. రాత్రయింగా చంద్రకళ, భారతి ప్రజల ముగ్గురొక్కటిగా ఒకరినిమించి ఒకరు పెంచారు.

సర్దార్ సన్యాసిరావుగా సత్యనారాయణ నటన హైలైట్. నిత్య జీవితంలో కన్నించే దుర్మార్గుడు పాత్రలో సత్యనారాయణ నటించి

'అందమా నీ పేరేమి' చిత్రంలో [illegible]

"ఉత్తమ ఇల్లాలు" చిత్రంలో నాగభూషణం, అంజలీదేవి

"బలిదానం"

బి. ఎన్. నారాయణదగ్గర పన్నెండేళ్ళ పాటు దర్శకత్వశాఖలో అనుభవం గడించిన శ్రీ టి. రామకోటేశ్వరరావు మహానిష్ణుఎంటర్ ప్రైజెస్ బ్యానర్‌పై "బలిదానం" పేర సామాజిక ప్రయోజనంగల చిత్రనిర్మాణానికి పూనుకొన్నారు

మే 15 ప్రాంతంనుండి నెల్లూరువద్ద గల కోవూరులో టాకీడార్‌లో ప్రారంభమయ్యే ఈ చిత్రానికి దాసం గోపాలకృష్ణ సంభాషణలు, శ్రీకాంత్ పాటలు వ్రాస్తారు. శ్రీధర్, ప్రసాద్‌బాబు రావు గోపాలరావు డి పాండురావు రోజా సుజాత, కృష్ణకుమారి మున్నగువారు ప్రధాన భూమికలు దరిస్తున్న ఈ చిత్రానికి వ్యయాంవరం, నిర్మాణ్యంలాంటి అవార్డు పొందిన చిత్రాలకు సంగీత పరికరాలు వహించిన ప్రముఖ ప్రఖ్యాత యూనియన్ నాయకుడు యం. బి. శ్రీనివాసన్ దర్శకత్వం వహించడం ఓ ప్రత్యేకత. కెమెరా: బి.ఎస్ ప్రకాష్ దర్శకత్వం, నిర్మాత టి. రామకోటేశ్వరరావు

'సత్యానికి సంకెళ్ళు' చిత్రంలో వాణిశ్రీ

సత్యానికి సంకెళ్ళు

పేరుల నోట్ల మూటుంచి కొండ శిఖరంలా ఎదిగిపోయిన వ్యాపారవేలంబరావు ఏనాటికైనా ధర్మానికి సంకెళ్ళు కాకతప్పదన్న నగ్నసత్యాన్ని నిరూపించే విప్లవాత్మక చిత్రమే 'సత్యానికి సంకెళ్ళు'

కె. యస్. ప్రకాశరావు దర్శకత్వంలో లక్ష్మీచిత్ర టెక్నికలర్ క్రింద సరికొత్త ఎంతోలో లక్ష్మీడియాగా రూపొందుతోన్న ఈ విప్లవాత్మక చిత్రంలో అన్యాయాన్ని నిరసించిన సత్యవాది సత్యంగా కృష్ణ, పరికొత్త పాత్రలో శ్రీనివాస ఉత్తమ నటిగా వాణిశ్రీ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు సత్యనారాయణ, శుంఠిగారి మోహన్, రమణారెడ్డి, రాజబాబు, రాజిలొంతలలావు, కిరణ్, జగ్గారావు, చిలగోపాలరావు, గోకరాజు రామారావు, సుజాత, రమ, ప్రభ, మంజుల, కవిత ప్రభృతులు నటిస్తున్నారు విజయాకంబైన్స్ వారు విడుదల చేయనున్న ఈ చిత్రానికి నిర్మాతలు: పి. రామకృష్ణ రావు అస్. ఎకాంబరం.

శ్రీ బి. యన్. రెడికి

తెనాలిలో ఘన సన్మానం

ఈనెల 14 న తెనాలి జనాయిరి కళాశాలలో జరిగిన సభలో దర్శకుడు శ్రీ బి. యన్. రెడ్డికి ఉత్తమ జాతీయ చిత్రాలకు మూడవ బంగారు అవార్డుగెలిచిన సందర్భంగా సన్మానం జరిగింది. వి వి కళ ప్రముఖ చిత్రకారులు, ఆంధ్ర అకాడెమీ అవార్డు అధ్యక్షులు శ్రీ సంకినేని అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన అభినందన సంచికను రచించిన తిప్పారెడ్డి డైరెక్టర్ జనరల్ అవార్డు అందుకున్న రెడ్డిగారి బంధువు విద్యాసాగర్‌రెడ్డి, రామ్‌మోహన్ సహకార దర్శకుడు, దర్శకుడు వి వి ప్రసాద్, నిర్మాత పి. రంగారావు, నిర్మాణం నవశక్తి ప్రొడక్షన్స్, అందరూ అన్నట్లూ పరిచయ చిత్రాలు దాదాపు మేటి నటులు పరిచయం చేసిన రెడ్డిగారి ఆ పేరు ఆ పేరు ఆ పేరు అనగా సభ్యులు ఆనందంతో చప్పట్లు కొట్టారు.

'మనుషులు - మట్టి బొమ్మలు పూర్తి

తమ వ్యాపారం పూర్తిగా ఆరోపించే యువకుడి - తన వలన అన్యాయం జరగకూడదని, ఎంతంటే అసమర్థుడు పాడయి పోబూడదని...అనుకుంటూ తన అవార్డు చేయకోలేక కూడా - అమె తీసుకోలేక అనుదరం నిలుపుకొని ప్రయత్నించిన ఉదాత్తమైన వ్యక్తి-

ప్రేమించిన వ్యక్తి మోసం చేశాడని అపోహపడిపోయి- మరో యింటికి యిల్లాలై నవతి రోడుక్కు తన్నుతల్లి అవ్వాలని ప్రయత్నిస్తుంటుంది. కాని ఆ లేకయినా, రక్షకురాలికి, కృంగిపోయి, అదాటు భవిష్యత్తు కోసం- అంటూనే ఎన్ని అవమానాలైనా సహించిన అదర్శ స్త్రీ...

పరిస్థితులు రుజూ తిరిగే మరికొన్ని ఉదాత్తమైన పాత్రలతో. హృదయమైన సంఘటనలతోను, నాగిపోతే. చిత్రం- "మనుషులు-మట్టిబొమ్మలు"

కథ, స్క్రీన్‌ప్లే, మరియు దర్శకత్వం: బి. వాసుదేవ్.

నిర్మాత: బి. కృష్ణ

విడుదల: ఆంధ్రదేశంలో సూపర్ హిట్ పిక్చర్స్ ద్వారా విడుదలకువస్తోంది అని చెయుచున్నారు.

తలిసొచ్చిన కాలం

ఎం. ఎస్ ఎస్ అనే నూతన సంస్థ ద్వారా "తలిసొచ్చిన కాలం" అనే నూతన పోకడతో తయారైన సంగీత సాంఘిక సందేశనచిత్రం మేడెలలో విడుదలకావుతున్న యీ చిత్రంలో సర్వోత్తమ పాత్రధారి శ్రీ నూతన పేరుతో ఆ పాత్రకు తగిన నటనతో ఆకట్టుకొంటుంది. ఇంకా మాస్టర్ అనిల్‌కుమార్ కొమ్మినేని శేషగిరిరావుతదితరులు నటిస్తున్నారు. సంగీతం: వి. బ్రహ్మానందం, కూర్పు: కె. ఎ మార్తాండ, కెమెరా: వి. ఉదయ రావు సర్వకత్వం: మాగంటి రంగారావు

ఆంధ్రలో అనుపమ పిలింస్ విజయవాడ వారు విడుదల చేయనున్నారు. కథ: టి యస్. కె వెంకటేష్, కథ: టి యస్. కె వెంకటేష్, సంభాషణలు, దాసం గోపాలకృష్ణ, పాటలు: వి. ఎస్. ప్రకాష్, అసోసియేట్ పని కోటేశ్వరరావు

'భారతి'

జనవరి 21 నుండి 24 తేదీవరకు భరణి స్టూడియోలో రూపొందించబడిన అందమైన సోషల్ పిక్చర్ "నగరంలో అర్ధరాత్రి నవ్వింది. పిల్లగా నవ్వింది నగ్నంగా వచ్చుచునం ఆడింది - నాట్యమాడింది..."

మీ తెక్కించండి యీ సుందరమైన పాటను అందాల తారల నాట్యాన్నుచూడు నవ్య నాళంపై మనోజ్ఞనీ పిక్చర్స్ 'భారతి' చిత్రాన్నైతే చిత్రీకరించారు

అలాపై జనవరి 30 నుండి చిత్రపురి కళాకారుల ప్రసాద్ స్టూడియోలో ప్రారంభంగా నిర్మించబడిన ఓ అందమైన భవనం సెట్‌లో రాంబాబు (సత్యనారాయణ) వుట్టిన రోజు పండుగను పురస్కరించి చిత్ర మాటింగులు సాగాయి

ఒక నాట్యంచేసిన ఈ షెడ్యూల్ లో ఆయన, అల్లురామలింగయ్య మున్నగు తారలు పాల్గొన్నారు ఇంకా ఎస్ వి.రంగారావు, కృష్ణంరాజు, దండిమోహన్, రమణ, ప్రభ, నిర్మల తదితరులు నటిస్తున్నారు.

ఇప్పటివరకు నాలుగు పాటలను పిక్చరైజ్ చేయటం జరిగింది. నిర్మాత శ్రీ కె. పి. రెడ్డి

ఈ చిత్రాన్ని విజయాకంబైన్స్‌వారు ఆంధ్రలో విడుదల చేస్తారు కథ మాటలు స్క్రీన్‌ప్లే దర్శకత్వం. వీటారా

నీడలేని ఆడది
మే 9 విడుదల

జె. కె. ప్రొడక్షన్స్
తొలి చిత్రం

రాధ, మదు ఇద్దరూ ప్రేమించుకున్నారు. అనుగా పాపం వారిని ఇంటికి పంపింది, పెళ్ళికి సిద్ధంగా. కాని ఒక దుర్మార్గుని అత్యాచారానికి గురై రాధ మదుకు దూరమైపోయింది నిలువనీడలేక, బాటికిరాతలేక తన పాపానికి పశ్చాత్తపై న జీవితం పూర్తిగా తిరిగి అలమటించి పోయింది. తన అందాన్ని ఆర్థికోగోరిన తోడేళ్ళ నుంచి ఎదుగు లెత్తింది.

రాధను, బాధను మరిచిపోవడానికి మధూ త్రాగుడుకు బలి అయినాడు. ప్రాణం పోయే రోజుల్లో ఒక్కసారి రాధను చూడాలని అనిపించిపోయాడు. అతనికి కనబడకపోయిన రాధ నిశ్చయించుకుంది.

పెద్దలకు నూర్రూపే దర్శన యోగ్యమని చెప్పబడ్డ 'ఏ' సర్టిఫికెట్ యిచ్చిన యీ ఈస్టమన్ కలర్ చిత్రానికి మూలం డాక్టరి ఏ వి రామన్నారి కథ విద్వాన్ కణ్వశ్రీ మాటలు, డాక్టరి సి నారాయణరెడ్డి, విద్వాన్ కణ్వశ్రీ పాటలు వ్రాయగా, సత్యం సంగీతం సమకూర్చిన యీ చిత్రానికి సహాయ దర్శకులు విద్యాసాగర్‌రెడ్డి, రామ్‌మోహన్ సహకార దర్శకులు, దర్శకుడు వి వి ప్రసాద్, నిర్మాత పి. రంగారావు, నిర్మాణం నవశక్తి ప్రొడక్షన్స్, అందరూ అన్నట్లూ పరిచయ చిత్రాలు దాదాపు మేటి నటులు పరిచయం చేసిన రెడ్డిగారి ఆ పేరు ఆ పేరు ఆ పేరు అనగా సభ్యులు ఆనందంతో చప్పట్లు కొట్టారు.

ప్రజల మనోభావాలకు అనుగుణంగా తక్కువ సెంటిమెంట్ గల ఇతివృత్తాన్ని ఎన్నుకుని, సంఘటిత బాధకన్నకు ఎమోత్రం లోనం రానీయకుండా రూపొందించేందుకు సమర్థవంతుడు, ఉత్సాహవంతుడు అయిన ప్రముఖ దర్శకుడు శ్రీ సి యస్. రావును యీ చిత్రదర్శకుడిగా ఎన్నుకున్నారు

తెలుగు తరనచిత్ర రంగంలో తరిత్రను సృష్టిస్తున్న మేటి నటుడు హీరో కృష్ణ కథానాయకుడుగాను, యువనటి దివ్యభారతి ఆయన ప్రియురాలి నాయికగాను, హాస్య నటబ్రహ్మ రాజబాబు అదిగాగల మేటి తారాగణంతో నిర్మించబడుతుంది యీ చిత్రం.

ప్రఖ్యాత రచయిత పీబీరి రచన సాగిస్తున్న యీ చిత్రానికి సంగీతం: సత్యం, కూర్పు: ఎస్. పి. ఎస్. వీరప్ప నిర్వహిస్తున్నారు.

అనతి అతి తొందరలో రికార్డింగ్‌తో ప్రారంభమైన ఈ సమస్యాత్మక సాంఘిక చిత్రానికి ఉదార స్వరూపుడు, స్నేహశీలి అయిన కె యం. రాయుడు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు.

"పల్లెపడుచు"

హిందీలో "గాయ్ బర్ గారా" గాను తమిళంలో "గోమాత - కులమాత" గానులోగడ నిర్మించబడినచిత్రమే తెలుగులో యీనాడు "పల్లెపడుచు"గా రూపొందుతోంది.

అందాలొలకించే ఒక పల్లెపడుచు తన మొండితనంతో, తన అమాయకత్వంలో అందరినీ అల్లుకుంటుంది. ఆ పల్లెపడుచుకున్న ఒకే ఒక శత్రువు లక్ష్మి అదే గోమాత.

తుడి మెడుగులు దిద్దుకుంటూ, అతిక్రమలో పిడుగులకు వడగులు తీస్తున్న పల్లె వడుచు చిత్రంలో కాంత, కృష్ణంరాజు, అంజలిదేవి, అల్లు రామలింగయ్య, విజయలలిత, రాజబాబు, కాగరాజు, మిక్కిలినేని, సాక్షిరంగారావు, జ్యోతిలక్ష్మి, రమాప్రభ మొదలయిన తారలతో ప్రేమపంచే తొమ్మిది పాటలతో, కన్నుల విందుచేసే ప్రకృతి రమణీయతలతో, తయారవుతుంది.

నిర్మాత శ్రీవాకిరాజు ప్రకాశం, పరిచర్- డైరెక్టరీ శ్రీ కె. సత్యం పాలనలో రూపొందిస్తున్న చిత్రమిది

పల్లెపడుచు' చిత్రంలో కృష్ణంరాజు

గెద్దనాపల్లి నాటక పోటీల ఫలితాలు

పంగం వన్నాళ్ళ నాటక కళా పరిషత్ గెద్దనాపల్లి, రజత్ నాటక పోటీలు ప్రిలిమినరీ 11వ తారీఖునుండి 15 వ తారీఖు వరకు జరిగాయి ఉత్తమ ప్రదర్శన: 'పైన్ అడ్డు దియేటర్స్', దాసరి వారి 'మహాకావ్యం'. ఉత్తమ రెండవ ప్రదర్శన: 'రామకి ప్రొడక్షన్స్' విజయవాడవారి 'రంగాలు', ప్రత్యేక బహుమతి: 'కళారావ' హైదరాబాద్‌వారి 'వెలుగు' గెలుచుకున్నాయి

విజేతలకు విద్య, సాంస్కృతిక శాఖ మాత్యులు శ్రీ నుండరి వెంకట కృష్ణారావు బహుమతి ప్రదానం గావించిరి. అనాటి సభలో ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమి స్పెషల్ ఆఫీసర్ శ్రీ కె దాసరెడ్డి మరియు శ్రీ గరిమెళ్ళ రామ్మూర్తి ప్రవచనం గిచారు

నెఫ్జా నాటక కళాపరిషత్

నెల్లూరు పిలిం అమ్మలిస్టు అసోసియేషన్ నెఫ్జా, దశమ వార్షికోత్సవాలు నెల్లూరు టౌన్‌హాలులో జరిగాయి. శ్రీ కలువరాయి వెంకటరెడ్డి అధ్యక్షత వహించగా, శ్రీ అక్కినేని నాగేశ్వరరావు ప్రారంభోపన్యాసం. శ్రీ అక్కినేని నాగేశ్వరరావుకు నెఫ్జా ఘన సన్మానం చేసింది.

మార్చి 27 న బహుమతి ప్రదానోత్సవ సభ జరిగింది అనాటి సభకు నెఫ్జాగౌరవాధ్యక్షులు శ్రీ ఆనం సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు. ప్రముఖ రంగస్థల, సినీ నటులు శ్రీ నాగభూషణం ప్రముఖ సినీనటి శ్రీమతి సావిత్రికు నెఫ్జా తన సన్మానం చేసింది.

పోటీల ఫలితములు

నాటకాలలో ఉత్తమ ప్రదర్శన: శ్రీ వి. డి. తిరుక్ అర్టు డిగేదర్సు, విజయవాడవారి మహాజం మారాలి, ఉత్తమ రచన: మహాజం మారాలి (రచయిత శ్రీ పిట్టి కృష్ణారావు) ఉత్తమ దర్శకత్వం: మహాజం మారాలి దర్శకుడు శ్రీ రెడ్డిరాజు జగన్నాథరావు ఉత్తమ నటుడు: మహాజం మారాలి నాటకంలో కరం పాత్రధారి శ్రీ పి రమణారావు ఉత్తమ నటి, మహాజం మారాలి నాటకంలో ఇందిర పాత్రధారి కుమారి ఉష. ఉత్తమ విలన్: మహాజం మారాలో పశుపాలనరావు పాత్రధారి శ్రీ పై. సూర్యనారాయణ, ఉత్తమ క్యారెక్టర్, నేలు పుష్పాలు నాటకంలో ప్రొఫెసర్ చిరంజీవి పాత్రధారి శ్రీ అనంద కుమార్ ఎన్నికయారు

నాటికలలో ఉత్తమ ప్రదర్శన: శ్రీ నవోదయా కళావిశేషన్, విశాఖపట్నంవారి ఒక దీపం వెలిగింది. ఉత్తమ ద్వితీయ ప్రదర్శన శ్రీ వెంకటేశ్వర అర్టుపిక్చేర్సు గుంటూరువారి తొరుపు తెల్లారింది ఉత్తమ రచన. మహాజం నాటకీయత (రచయిత శ్రీ అబిసహెచ్ గోపాల్), ఉత్తమ నటుడు: ఒక దీపం వెలిగింది, నాటికలో పెంటయ్య పాత్రధారి శ్రీ యం యస్. ప్రకాశరావు ఉత్తమ నటి: ఒక దీపం వెలిగింది నాటికలో శ్రీమతి యస్. శ్యామల ఉత్తమ క్యారెక్టర్ యాక్టర్: స్వయంకృతంలో డ్రైవింగ్ పాత్రధారి శ్రీ పి భగవాన్, ఉత్తమ విలన్: తొలిపొద్దు తెల్లారింది లో కొండలు పాత్రధారి శ్రీ మూకిరెడ్డి ఉత్తమ హాస్యనటుడు: స్వయంకృతంలో న్యాయబండి పాత్రధారి శ్రీ టి ఆనందరావు బహుమతులందుకున్నారు ఇంకా ప్రత్యేక బహుమతులివ్వబడ్డాయి

ఒక పాత్రాభినయం - సాంఘికాలు ఎందు బహుమతి. 'సుబ్బిశెట్టి' శ్రీ వి ప్రసాదరావు (తాడేపల్లి), ద్వితీయబహుమతి 'సర్దార్' శ్రీ జి యస్. యస్. మూర్తి (నెల్లిమర్ల). పౌరాణికాలలో ప్రథమ బహుమతి: "దుర్యోధన" శ్రీ కె రాధాకృష్ణబాబు (మోడి), ద్వితీయ బహుమతి. "కర్ణ" శ్రీ పి. పంగన్న (తోహరావురం).

"అల్లూరి సీతారామరాజు" (కలర్, సినిమాస్కోప్) చిత్రంలో బస్సయ్య, మాడా

చిత్రసమీక్ష

మన్ చలీ

లోకాలకి అందంపుంది...ఆస్తిపుంది అంతకు మించిన పొగరుంది అందుకే .. పయోధిచ్చిన పెళ్ళి వద్దంది...ఖుషీగా గడపాలనుకుంది కాని చిన్నన్న పెళ్ళి తెచ్చాడనుకున్నారు అందుకని తన మొగుణ్ణి తానే చూసుకుంటాంది

పిసినారుండి ఎకానికి డెప్రోడూస్ వెళ్ళింది అక్కడ్డుండింది ఆ పిశోసినారి అడ్డ మొగుణ్ణి తిప్పుకుంటుంది వచ్చినవాడు అసలే పంజిత పిసినారి...పిసినారిగా అడ్డ మొగుడుగావచ్చి అసలు మొగుడయ్యాడు ఆ ఇంట్లో తిష్ట వేశాడు. అందరిని యిష్టపడ్డ ఆకట్టుకున్నాడు అందరిపిల్ల తీరాకు తగినవాడే దొరికాడనిపించాడు

అంతటలో పూసుకోలేదు - అడపిల్ల అందరికీ కుషీగా గడిపాడు కులాసాగా కబుర్లాడాడు. నవ్వించాడు. కవ్వించాడు నవ్వు నామొగుడినంది. తీరా కాదు - అడ్డ మొగుడ్డి - పి కాంట్రాక్టు పిసి - నా కాంట్రాక్టుది నాపేసన్నాడు చిన్నన్న ఆ మొగుడూ - పెళ్ళాంకి దెబ్బతగలగా ఆస్తి రాగాడు కంగు తిన్నది తీరా, నాన్సెన్స్ - అంది - కా పేరు వ్యాపారం సంజీవ్ - అంటే మోసం చేయలేదు. అంటా తీరా మూడు కొట్ట తన అవతారం కాదు దరించాడు. తీరా అందం, ఆస్తి అంటి మాటలముందు - మనసు ముందు కుంచించుకు పోయాయి అన్నంతే తెలుస్తుంది అది నాళ్ళ చిన్నన్న అదన నాటకమని సంజీవ్ గుండెల్లో నిగ్గులో తల పంచుతుంది తీరా -

పిసినారి పాత్రలో ఉన్నంతగా నటించే సంజీవ్‌కుమార్ లోపల ఎంతో పరివర్తనమైన మనస్సుగలిగి, పైకి ఆ మాయ రంగాన్ని కన్నించే చిత్రమైన పాత్రను అమోఘంగా పోషించాడు. షోకిలాగా, బాగా మాట అందాం గుప్పుగా తీరా తందాన్కూరి బావుంది.

ఇంకా విరూపాక్షి రజినీ ప్రధాన భూమికలను పోషించిన యీ చిత్రాన్ని మాటలు దామోదర్ కెప్టాడు కిషన్ ధందర్ పాటలు ఆనందబక్షి సంగీతం కల్యాణ్‌జీ ఆనంద్‌జీ విరిచిమ్మటంలో ప్రత్యేకంగా సంజీవకుమార్ ప్రేక్షకుల్ని మంత్రముగ్ధుల్ని చేస్తాడు

లక్ష్మీకాంత్ ప్యారేలాల్ ఆనంద్‌జీ, సమ్మేళనం అందించిన పాటలు - అందులోను 'తన్ మన్‌దన్ సబ్‌కుతేరా'-మోర్ దుల కహానీ" పాటలు ప్రజల్లోకెంతగా హిట్ అవుతాయి. వాటిని సంజీవ్‌కుమార్ గమ్మత్తుగా ఆడుతూ పాడుతూ చిత్రీకరించారు

'రాధమ్మ పెళ్ళి' చిత్రంలో కాంత

భోటీసిక్కే
మే 10 విడుదల

ఫిరోజ్‌ఖాన్, నరేంద్రనాథ్, రాజి రెడ్డి, గోపా, రంజిత్, సుధీర్, రేవానాయర్, మదుమంద, అల్లూ, రాజ్‌పాల్, మాస్టర్ అలంకార్ మున్నగు వారితో మేడాస్ ఫిలిమ్స్ నిర్మించిన తొలి సస్పెన్స్ థ్రిల్లర్ హిందీ చిత్రం "భోటీ సిక్కే" ఇంతి పోటు దొంగల పేద నుంచి ఒక గ్రామాన్ని రక్షించి గ్రామ ప్రజలకు ఆత్మస్థైర్యం అందించిన సాహసికి యువకుల కథను వివరిస్తుంది.

నరేంద్రనాథ్ డైరెక్టుచేసిన యీచిత్రాన్ని మే 10 న ఆంధ్రలో వసుంధరా పిక్చర్స్ రిలీజ్‌లో వసుంధరా కంబైన్స్ వారు విడుదల చేస్తున్నారు.

చిత్రకళా ప్రదర్శన

ఆంధ్ర అకాడమీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ వారిచే నిర్వహించబడిన చిత్రకళా ప్రదర్శనము ఈనెల 14 వ తేదీ సాయంత్రం విజయవాడ, మొగల్రాజపురంలోని మదు నర్సరీకుటీర్ నందు కళాప్రేమికులు ప్రఖ్యాత గ్రహీత శ్రీమతి కాతదుర్ శ్రీ దేవి కులాలాంచిత్రం యూనిట్ (దర్శకుడు శ్రీ నాగేశ్వరనాయుడు, కెమెరామెన్ శ్రీ మదు: సంగీత దర్శకుడు శ్రీ సత్యం) కూడా, యీ ప్రదర్శనకు విచ్చేసి తిలకించారు. విజయవాడలోని ప్రముఖ చిత్రకారులు చిత్రశాలకు, చిత్రహిత కళాకారులు చిత్రాలు కూడా యీ ప్రదర్శనలో ప్రదర్శించారు.

వివాహం

విజయవాడ, ఏప్రిల్ 26

ఏప్రిలయీ ఎంటర్ ప్రైజెస్ నిర్మాత శ్రీ యం సూర్యనారాయణ సోదరి అన్నమ్మ పుత్రుడు శ్రీ కోగంటి శ్రీ పన్నారాయణ తెల్లపి కుమారుడు శ్రీ రవీంద్రబాబు (యం.బి.బి.యస్.) తో ఈనెల 24 వ తేదీ రాత్రి రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ హాలులో శ్రీ తుమ్మల వెంకట కృష్ణారావు ఆశీర్వాదముతో వివాహం జరిగింది.

వివాహానికి సినిమా పరిశ్రమ నుండి శ్రీ కృష్ణ, విజయనిర్మల, నిర్మాతలు శ్రీయుతులు ఎ. యస్. ఆర్. ఆంజనేయులు, ఎ. నేమగిరిరావు, వి. ఎ. రమణయ్య, కామినేని ప్రసాద్, వి. యస్ దోస్తసంపత్ దారులు శ్రీ ఎం. సిద్ధారామారావు (తారకరామా పిలింస్) శ్రీ రామాంధ్ర రావు, ఎ. అగస్త్య హనరావు, కె అర్ కె ప్రసాద్, రామకృష్ణ (శ్రీ ఫిలిమ్స్), కాట్రగడ్డ నర్సయ్య (నవయుగ పిక్చర్స్), శ్రీ కామరాజు (పూర్ణా), శ్రీ బాబూరావు (నవభారత్ పిలిమ్స్), ఆంధ్ర పిలింఛాంబర్ కార్యదర్శి శ్రీ కంభర్ల అప్పారావు, కృపాకాలా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ కన్వీనర్ శ్రీ తుమ్మల రామబ్రహ్మం యింకా పలువురు వచ్చి వధూవరులను ఆశీర్వదించారు.

"కృష్ణవేణి" చిత్రంలో కృష్ణంరాజు, వాణిశ్రీ

"తలిసొచ్చిన కాలం" చిత్రంలో కీ॥ శే॥ లీలారాణి

'ఆడపిల్లల తండ్రి' చిత్రంలో భారతి

కడివెండినుండి తెనాలి వరకు అరుణపతాక జైత్రయాత్ర

ఫ్యూడల్ దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా తెలుగుదేశంలోని పీడిత ప్రజలు జరిపిన మహత్తర తెలంగాణా విప్లవానికి నాంది పలికింది - కడివెండి ప్రజల పోరాటం

1946 జూలై 4 వ తేదీ తెల్లవారు జామున వినమూరు దేశముఖ్ రామచంద్రారెడ్డి కడివెండిలోని తన గడీ నుండి జరిపించిన తుపాకి కాల్పుల్లో ఆమరవీరుడు దొడ్డి కొమరయ్య నేల కొరిగాడు. కొమరయ్య చిందించిన రక్తం ఒక మహాశ్వాలా లేచింది

దేశముఖ్ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా విజృంభించుకున్న ప్రజా పోరాటాన్ని అణచివేయడానికి, సంఘ నాయకులను హత్య చేయడానికి దేశముఖ్ గూండాలు ఆయుధ సన్నద్ధులైనారు. నాయకుల ఇళ్ళపై దాడులకు సర్వసన్నద్ధమయ్యారు. ఈ ఎత్తుగడలను ముందగ్రహించి కడివెండి ప్రజలు దీటివిప్పుకొట్టడానికి సన్నద్ధమయ్యారు. ఆంధ్ర మహాసభా కార్యాలయం వద్ద వందలాది ప్రజలు సమీకృతమై ఎర్ర జండాతో పూరేగింపుగా బయలుదేరారు.

ఊరేగింపు జమీందారు గడీముందుకు రాగా వెగడీలో నుండి తుపాకి కాల్పులు ఆరంభమయ్యాయి. దొడ్డి మల్లయ్య, దొడ్డి కొమరయ్య పూరేగింపు అగ్రభాగాన నిలబడి నాయకత్వం వహించుతున్నారు. తుపాకిగుండు దొడ్డి కొమరయ్య పొట్టలోనుండి దూసుకు పోయాయి. కొమరయ్య అక్కడికక్కడే నేలకొరిగాడు.

కొమరయ్య పడిపోవడం చూసిన ప్రజల కోపం ప్రజ్వరిల్లింది. వారి ఉద్రేకం ఉప్పెనైనది. వారు గడీని చుట్టుముట్టారు. లోపలి వారిని బైటికి, బైటనున్నవారిని లోపలికి పోనీయకుండా పెరాన్ ప్రారంభించారు. ఈ వార్త క్షణంలో దావానలంలా చుట్టుపట్ల గ్రామాలకు వ్యాపించింది. ఇతర గ్రామాల నుండి వేలకొలది ప్రజలు కడివెండికి సహాయానికి వచ్చారు. కడివెండి ప్రజలకు అండ దండలుగా నిలబడ్డారు.

గడీలోని తన గూండాల రక్షణకుపయోగపడే ఆయుధాలు, తుపాకులు, కత్తులు, కఠార్లతో 200 మంది గూండాలను కడివెండి పంపాడు. కోపోద్రిక్తులై ఉన్న కడివెండి ప్రజలు ఆ గూండాల దండును తరిమికొట్టారు.

కడివెండి జరిగిన తర్వాత వేలాది ప్రజలు అమరజీవి కొమరయ్య లౌకిక కార్యాన్ని ప్రారంభించిన ప్రజా ప్రభుత్వపరే అందును యాత్ర జరిపారు.

దొడ్డి కొమరయ్య హత్య తెలంగాణాలో ఒక ప్రజాచైతన్య సృష్టించింది. కొమరయ్య ప్రజా మద్దతు అమరుడయ్యాడు. కొమరయ్య నామం తెలంగాణా ప్రజలు ఆ తరువాత జరిపిన ప్రతి పోరాటానికి దిశానిర్దేశం అయింది

కొమరయ్యకు కడివెండి ప్రజల వీర నూరు దేశముఖ్ కత్తులు, కఠార్లతో 200 మంది గూండాలను కడివెండి పంపాడు. కోపోద్రిక్తులై ఉన్న కడివెండి ప్రజలు ఆ గూండాల దండును తరిమికొట్టారు.

కడివెండి జరిగిన తర్వాత వేలాది ప్రజలు అమరజీవి కొమరయ్య లౌకిక కార్యాన్ని ప్రారంభించిన ప్రజా ప్రభుత్వపరే అందును యాత్ర జరిపారు.

దొడ్డి కొమరయ్య హత్య తెలంగాణాలో ఒక ప్రజాచైతన్య సృష్టించింది. కొమరయ్య ప్రజా మద్దతు అమరుడయ్యాడు. కొమరయ్య నామం తెలంగాణా ప్రజలు ఆ తరువాత జరిపిన ప్రతి పోరాటానికి దిశానిర్దేశం అయింది

కొమరయ్యకు కడివెండి ప్రజల వీర నివాళి అర్పించారు. కొమరయ్య దినం జరిపి దేశముఖ్‌లకు, నైజాం ఫ్యూడల్ విరంకుశత్వానికి వ్యతిరేకంగా తుదకంటా పోరాడుతామని ప్రతిజ్ఞలు చేశారు.

కొమరయ్య వీరమరణంతో ప్రారంభమై తెలంగాణ ప్రజలు సాగించిన ఫ్యూడల్ వ్యతిరేక పోరాటం చివరకు నైజాం పాలనను అంతం చేసింది తెలంగాణ ప్రజలను సత్యం చేసింది

అయితే భూమికోసం, ముక్తికోసం సాంఘిక విముక్తికోసం కొమరయ్య ఆశయార్పణతో ప్రారంభమైన పోరాటం ఇంకా సంపూర్తి కాలేదు భూస్వామ్య వ్యవస్థ ఇంకా పూర్తిగా రద్దుకాలేదు. దున్నేవానికే భూమి అనింతలేదు

ఈ అన్యాయానికు దేశవ్యాపితంగా వ్యవసాయ కార్మికోద్యమం నేడు సాగుతోంది అందులో భాగంగానే తెనాలిలో అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం మూడవ మహాసభలు మే నెల 3 వ తేదీన ప్రారంభం కానున్నది.

ఈ మహాసభకై రాష్ట్రం నలుమూలలనుండి తరలివస్తున్న వ్యవసాయ కార్మికులలో ఒక భాగంగా కడివెండిలో వీరకొమరయ్య సమాధివద్ద 28 వ తేదీ

అందుకో జోహార్లు కొమరయ్య!

అమరజీవివి నీవు కొమరయ్య
అందుకో జోహార్లు కొమరయ్య!
న్యాయమనునదిలేని నైజాము రాష్ట్రాన
విశ్వాసమునుదైన వినుమూరు దేశముఖు
పాలించుచున్న యామెల్లె కడివెండిలో
ప్రజల హక్కుల కొరకు కొమరయ్య
ప్రాణాలు విల్పావు కొమరయ్య!
నీదు ఉద్దేశ్యము నెరవేర్చువరకునను
నిలిచి పోరెదమోము నినుమదువలేమోయి
నీవు మాకెల్లప్పుడు కొమరయ్య
మార్గ దర్శకుడవోయి కొమరయ్య

సాయంత్రం 6 గంటలకు అరుణపతాక జైత్ర యాత్ర ప్రారంభమవుతుంది

కొమరయ్య ఏ ఆశయంకోసం 28 సంవత్సరాల క్రితం నేలకొరిగారో ఆ ఆశయసాధనా పూర్తికై ప్రజలు చేస్తూన్న వ్యవసాయ కార్మికులు, మహాసభ ప్రతినిధులు, రెడ్ వాలంటీర్లు ఈ ఎర్ర జండా యాత్రలో పాల్గొంటున్నారు. దారి పొడువునా తెనాలి మహాసభ గురించి ప్రచారం చేసుకుంటూ జనగామ జాలూకా, పాలకుర్తి జాలూకా, నందిగామ జాలూకా, విజయవాడ, మంగళగిరి, పెదవడ్లపూడి రేపల్లె ప్రదేశాలు మీదుగా 2 వ తేదీ రాత్రికి బాపట్ల చేరి 3 వ తేదీ ఉదయం తెనాలి కాటూరు రామస్వామి నగర్ మహాసభ ప్రదేశానికి చేరుకుంటుంది. అక్కడ ఈ అరుణ పతాకకు ఆహ్వానించే స్వాగత సభ్యత్వానికి సన్నాహాలు జరుగుతున్నాయి.

ద్వైపాక్షిక సమస్యలపై విస్తృత సహకారం

భారత్, బర్మాల నిర్ణయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

ద్వైపాక్షిక సమస్యలపై విస్తృతంగా సహకరించుకోవాలని, ఉభయ దేశాల మధ్య గల స్నేహ సంబంధాలను ఇంకా పటిష్టం చేసుకోవాలని భారత్-బర్మాలు నేడు అంగీకరించాయి

ఆర్థిక, సాంకేతిక రంగాలలో సహకారాన్ని విస్తృతపరచుకోవటానికిగల అవకాశాలను అన్వేషించాలని ఉభయ దేశాలు నిర్ణయం తీసుకున్నాయి

బర్మా అధ్యక్షులు నెవిన్ భారత్‌కు నాలుగు రోజుల పర్యటన ముగింపు సందర్భంగా విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో పైవిధంగా పేర్కొన్నారు

భారత, బర్మాల మధ్య సన్నిహిత సహకారంవల్ల ఉభయ దేశాల ప్రయోజనాలు మెరుగు పడటమేకాక, విస్తృత స్థాయిలో సహకరించుకునేందుకు దోహదం చేయగలదని ఆ ప్రకటన పేర్కొంది

జనరల్ నెవిన్ ప్రధాని శ్రీమతి గాంధీతోనూ, రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరితోనూ జరిపిన చర్చలు సౌహార్ద వాతావరణంలోనూ, వరస్పర అవగాహనతోనూ జరిగాయని ప్రకటన తెలిపింది

పైపాక్షిక ఒప్పందం ఉపఖండంలో ఎరిస్తిన మెరుగు పరచేందుకు దోహదంచేసిందని శ్రీమతి గాంధీ వివరించారు మందినందం దాలను ఎర్పరచుకునేందుకు భారత్-బంగ్లాదేశ్, పాకిస్తాన్‌లు తీసుకున్న చర్యలపట్ల నెవిన్ హర్షం ప్రకటించారు

హిందూమహాసముద్రంలోయిటీనా వరిణామాలపట్ల ఉభయపక్షాలు ఆందోళనను వ్యక్తం చేశాయి. హిందూమహాసముద్ర ప్రాంతాన్ని శాంతిమండలంగా వుంచాలన్న లక్ష్యానికి భంగంకలిగించ, విరుగా ప్రవర్తించ వద్దని అన్ని పక్షాల వారికి ఉభయ దేశాలు పిలుపిచ్చాయి

ఇన్డోలో పర్యటించవలసిందిగా రాష్ట్రపతి శ్రీ గిరికి, ప్రధాని శ్రీమతి గాంధీకి నెవిన్ ఆహ్వానాలు అందజేశారు ఈ ఆహ్వానాలు ఆమోదించబడ్డాయి

అణుశక్తిపై ఎగ్జిబిషన్ ప్రారంభం

విజయవాడ, ఏప్రిల్ 26

అణుశక్తి వినియోగం. నవిచేసే తీరును అవగాహనకాయకంగాతెలిపే ఎగ్జిబిషన్‌ను కృష్ణా జిల్లాకలెక్టర్ శ్రీ కె. ఆర్. వేణుగోపాలరావు సి. పి. ఆర్. ఐ. యం. హెచ్ హైస్కూల్‌లో నేడు ప్రారంభించారు.

ఫొటోగ్రాఫ్‌లు ఛాయాచిత్రాల ద్వారా వేగాన అణువు పంచరించే విధానం, రేడియోధార్మిక అవిశాలు, యురేనియంను వివరిస్తున్న ఈ ప్రదర్శన. పైన్నవు అన్ని క్రిందవారికైగాక సామాన్య మానవులుకూడా దోరవచేసేరంగా ప్రయత్నించారు

రేపటినుండి మే రెండవ తేదీ వరకు సాయంత్రం 4 గంటల నుండి 8 గంటల వరకు ఉచితంగా చూడవచ్చు

నేటి సాయంత్రం ప్రారంభోత్సవం సందర్భంగా జరిగిన సభకు, మునిసిపల్ చైర్మన్ అప్పిరెడ్డి శ్రీ జి. వి. రావు అధ్యక్షత వహించారు సైంటిఫిక్ ఆఫీసర్ డాక్టర్ టి. యస్. శ్రీనివాస్ స్వాగతం పలికారు. ఎగ్జిబిషన్ ఇన్‌చార్జి ఆఫీసర్ శ్రీ బి. కె. రాజపుట్ వేదికనలంకరించారు,

విజయవాడ మునిసిపాలిటీ, కేంద్ర అణుశక్తి శాఖలు సంయుక్తంగా యీ ప్రదర్శనను ఏర్పాటు చేశాయి

నేతా స్పిన్నింగ్ మిల్ వర్కర్స్ పదర్శన

హైదరాబాద్, ఏప్రిల్ 24

కార్మికమంత్రి అధ్యక్షతన సమావేశమైన టెక్స్‌టైల్ కమిటీ నిర్ణయించిన రు 20 శాశ్వతికరణకోసం తమకు అందజేయాలని డిమాండ్ చేస్తూ యిక్కడి అజంజాహి మిల్స్ మేనేజింగ్ డైరెక్టర్సు ఆఫీసు ఎదుట నేటి 23 న నేతా స్పిన్నింగ్ మిల్స్ వర్కర్స్ ప్రదర్శనగా వెళ్ళారు

కార్మిక నాయకులు శ్రీ శ్రీనివాసరావు, శ్రీ నీలకంఠరావు ఆధ్వర్యంలో శ్రీ పేన్‌గుప్తామీ కలుసుకోగా కార్మిక మంత్రి ఒకవేళ ఆ విధంగా అభిప్రాయం పడినచో శాశ్వతికరణ సహకారం అమలు జరుపుతామని అన్నారు దర్శన్లో ప్రదేశ్ టెక్స్‌టైల్ ప్రధాన కార్యదర్శి శ్రీ అమ్మోరి రామ్‌కూడా పాల్గొన్నారు ఈ శాశ్వతికరణ సహాయాన్ని ఏప్రిల్ 21 కి ముందుగా చెల్లించవలసివుంది.

అత్తిలి లయన్స్‌క్లబ్ నూతన కార్యవర్గం

అత్తిలి ఏప్రిల్ 25

అత్తిలి లయన్స్‌క్లబ్ యిటీవల సమావేశమైన సందర్భంగా 1974-75 సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నది

డా॥ కాడియేటి రామకృష్ణ అధ్యక్షులుగా, శ్రీ దానం వాగేశ్వరావు శ్రీ వి. వెంకట్రావు ఉపాధ్యక్షులుగా శ్రీ వైట్ల ఎర్రాటి రామయ్య కార్యదర్శిగా, శ్రీ వైట్ల సత్యనారాయణరావు కోశాధికారిగా, శ్రీ ఎస్. సత్యనారాయణ లయన్ టేమర్‌గా, డా॥ ఎస్. ఎస్. రామరాజు లయన్ ట్యూనర్‌గా ఎన్నుకోబడ్డారు.

గూడూరులో దొంగతనాలు

గూడూరు, ఏప్రిల్ 25

నెల్లూరుజిల్లా గూడూరులో వాడ్డవాడ్డన జిల్లా పేజీకం క్లబ్బులు వున్నవి. కాదనే మార్కెట్ వ్యాపారంగూడి విచ్చలవిడిగా సాగుతున్నది

గూడూరు బస్‌స్టాండులో నిమ్మకాయల వ్యాపారస్తులు 6 వేల రూపాయలు పంచి పోగొట్టుకున్న విషయం విశాలాంధ్ర పాఠకులకు విదితమే.

20 వ తేదీన మధ్యాహ్నం 4 గంటలకు గూడూరు బస్‌స్టాండులో అబ్బిరామయ్య విత్తనం ఎత్తుకొని అయ్యకుండగా దిడ్డ మేడలోయున్న 1½ సవర బంగారుగొలుసు అయ్యి స్టాండులోయున్న రౌడీలు దొంగిలించడం జరిగింది

దొంగలకు పోలీసులకు అవినాభావసంబంధాలు వున్నాయని ఎట్టణ ప్రజలు కథలు చెప్పుకోవడం జరుగుతూవున్నది

కాబట్టి వ్యాపారాన్ని అరికట్టి ఎట్టణ ప్రజలకు కలిగించాలని ఎట్టణ ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

పాలకొల్లులో డా॥ హోమియో జయంతి

హోమియోపాతిక్ వైద్య సేవకులు డా॥ హోమియో 219 వ జయంతి పాలకొల్లులో డా॥ నిర్మాణ ఆస్పత్రిలో జరిగింది.

500 మంది ఆర్.టి.సి ఉద్యోగుల ధర్నా

గుంటూరులో

గుంటూరు, ఏప్రిల్ 26

ప్రయాణీకుల సౌకర్యాలను పెంచుగు పరచాలని పర్మిట్ కండిషన్‌లో వున్న బస్‌లను నడపాలనిడిమాండ్ చేస్తూ నేడు గుంటూరులో 500 మంది ఆర్. టి. సి ఉద్యోగులు డివిజనల్ కంట్రోలింగు కార్యాలయం ముందు ధర్నాజరిపారు.

ధర్నా అనంతరం జరిగిన బహిరంగ సభకు శ్రీ వజ్జారి గంగాధరరావు అధ్యక్షత వహించారు. సభలో ఎ. పి యస్ ఆర్ టి సి ఎంప్లాయీస్ యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ కనకర్తి ప్రసంగించారు

ప్రయాణీకుల తరపున హామీనుకు కళాశాల లెక్చరర్ శ్రీ నరసింహమూర్తి, అదనుమిల్లకి చెందిన శ్రీ లక్ష్మీనారాయణ ప్రసంగించారు.

నేటి నెల 7 వ తేదీ తరువాత కండిషన్ లేని బస్‌లను నడిపేందుకు తిరస్కరించాలని, అన్నిటి డిపోమేనేజర్లతో కూడిన టిక్కెట్లు ఇస్తేనే టిక్కెట్లను స్వీకరించాలని డ్రయివర్లు, కండక్టర్లు నిర్ణయం తీసుకున్నారు.

సజరాత్‌లో కొత్తగా ఎన్నికలు జరిపే ప్రతిపాదన లేదు

గవర్నరు ప్రకటన

అహమ్మదాబాదు, ఏప్రిల్ 25

గుజరాత్ రాష్ట్రంలో కొత్తగా ఎన్నికలు జరపమన్నట్లు యింతవరకు రాష్ట్రప్రభుత్వం కాని, కేంద్రంకాని ఎట్టి ప్రతిపాదన చేయ్యలేదని నేడిక్కడ జరిగిన పత్రికా గోష్ఠిలో రాష్ట్ర గవర్నర్ శ్రీ కె విశ్వనాథన్ ప్రకటించారు.

గుజరాత్‌లో చిమన్‌భాయ్ పటేల్ మంత్రివర్గం రాజీనామా, శాసనసభ రద్దు అయిన తర్వాత, రాష్ట్రపతి పరిపాలన ప్రవేశపెట్టి రెండు మాసాలు గడిచిపోయిన విషయం పాఠకులకు విదితమే.

నిధుల విడుదలకై కేంద్రానికి విజ్ఞప్తి

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ఉన్నతాధికార కమిటీచే

విశాఖపట్నం, ఏప్రిల్ 24

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ కనకరమైన భూమి పేరగల కార్యక్రమాన్ని పూర్తి చేసేందుకు తక్షణమే రు. 78 లక్షలు విడుదల చేయవలసిందిగానూ, ఈ సంవత్సరాంతం లోపల మరో కోటి రూపాయిలన్ను ఎటువంటి చేయవలసిందిగానూ విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ఉన్నతాధికార కమిటీ కేంద్రాన్ని కోరింది

ఉక్కు ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ శ్రీ హెచ్ ఆర్. యస్ రావు అధ్యక్షతన గల ఈ కమిటీ నేడు సమావేశమై పునరావాసం, నీటి సరఫరా సమస్యలను ఛర్చించింది

ఉక్కు ఫ్యాక్టరీకి అవసరమైన 3 లక్షల గ్యాలన్ల నీటిని ఈ సంవత్సరం జూన్‌లోగా సరఫరా చేయాలంటే ఎర్రిక్ హెల్త్‌కాప్ చీఫ్ ఇంజనీర్ సమావేశంలో హామీఇచ్చారు.

ఉక్కు ఫ్యాక్టరి కనకరమైన టౌన్‌షిప్ ఇనిలం ఇమ్మనుబిల్లలో అభ్యసిస్తున్నంతవి గమనం, భూగర్భశాఖజరిపిన సర్వేలో తెలింది

పదికిలోల బంగారం స్వాధీనం

జబల్‌పూర్ ఏప్రిల్ 26

ప్రముఖ కాంగ్రెస్ నాయకుని సోదరుడు, ప్రముఖ వాణిజ్యవేత్త శ్రీ హరిలాల్ దాచే రియా ఇంటి నుండి ఎత్తైజ అధికారులు రు. 6 లక్షల విలువ గల 10 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకొన్నారు

కండక్టరు ఆదర్శం

తిరుచ్చి, ఏప్రిల్ 26

మునిరి నుండి తిరుచ్చికి నేటి ఉదయం వెళ్ళుతున్న బస్సులో ఒక ప్రయాణీకుడు రు 9,000 లు పోగొట్టుకున్నాడు పై మొత్తం ఒక కవరులోవుంది

బస్ కండక్టరుకు ఆ కవరు దొరికింది. కండక్టర్ ఆ కవరుపనుకంటోన్ మెంట్ పోలీసు స్టేషన్‌లో అప్పగించాడు

EDUCATIONAL

Account Test (Andhra Pradesh) Previous years Questions with Answers and Guides for: Part I II, Executive Officers & P.W.D Officers' Tests available. Prospectus free. Account Test Institute 12/1-B, Police Commissioner's Office Road, Egmore, Madras-600008.

ఏజెంట్లు కావలెను

1973 బొమ్మల కేలండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజెంట్లు కావలెను. 100 శాతం మంచి, మంచి కమీషన్, ఉచిత వివరాలకు వ్రాయండి

BHAVANI FINE ARTS
P. B. No. 5 SIVAKASI

"HINDU HORARY, ASTROLOGY" English Translation of "PRASNATANTRA", Revised Second Edition Rs 12 (Deluxe) Rs. 9 (Ordinary) Copies from author. Jyothishacharya Govindu Sriramamurthi SRIKAKULAM.

కావలెను

హాస్టలులోవుంటూ మ్యూటలో ఎనిబేయుటకు వార్డెన్ సెకండరీ గ్రేడ్ & ఇంటర్ ఉపాధ్యాయులు (స్త్రీ పురుషులు) కావలెను. మె 6 వ తేదీలోగా దరఖాస్తులు పెట్టుకోవలెను.

కరస్పాండెంట్,
ప్రగతి నికేతన్,
సూర్యారావుపేట, విజయవాడ-2.

ఉపాధ్యాయులు కావలెను

(ప్రైవేటువిద్యాసంస్థ)

1. 4 వ తరగతి వరకు బోధించుటకు సెకండరీ గ్రేడు, P.E.T. లేక ట్యూషన్లు చెప్పు అనుభవముగల (ప్రైవేటుగుర్తింపు పొందిన) ఉపాధ్యాయులు.
2. ఇంగ్లీషు, లెక్కలు, సైన్సు, సోషలు (6th class to Matric) బోధించు ఉపాధ్యాయులు.
   (a) 6, 7 తరగతులకు - B. Ed ఉపాధ్యాయులు
   (b) 8, 9, మెట్రిక్ తరగతులకు - రిటైర్డ్ B. Ed ఉపాధ్యాయులు (Post Graduates కూడా Apply చేయవచ్చును.
3. గ్రేడు I or II తెలుగు పండితులు.
4. హాస్టలు వార్డెను (యువకులు మాత్రమే)

ప్రిన్సిపాల్
విశ్వభారతి విద్యా నికేతన్, గుడివాడ
కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్

ఆంధ్రబ్యాంకు, స్టేట్ బ్యాంకు బ్రాంచీల పనితీరు

వినుకొండలో

వినుకొండ, ఏప్రిల్ 23

గుంటూరుజిల్లా వినుకొండలో వున్న ఆంధ్రబ్యాంకు, స్టేట్‌బ్యాంకులు ప్రజలకు ఉపయోగపడే విధంగా లేవు. ప్రస్తుతం నిర్వహణ తీరును పరిశీలించేటాడు లేనట్లు కన్పిస్తున్నది.

ఆంధ్రబ్యాంకులో యిదివరకు వంటి ఇబ్బందులు బాగానే యిచ్చారు. కాని యిప్పుడున్న ఏకౌంటు అని ఆపకేసినట్లనిపిస్తుంది. ఆవలు ఎలాప్పటికో యివ్వటంలేదు దీనివల్లనే నిర్ణయించిన ఇబ్బందులు చేసుకొలేక పోయాయి. ఎవరైనా వెళ్ళి ఏదైనా అడిగితే జిల్లాకివెళ్లండి. తగాదా పడితే మామూలైంది కష్టమైనదు, వ్యాపారులు తమ అకౌంట్లు మరోచోటికిమార్చుకుంటున్నారు.

ఈ విషయం కొండరు రీజనల్ మేనేజరుకు తెలిసినా ప్రయోజనం కనబడలేదు

ఇక స్టేట్ బ్యాంకుకు 6 నెలల క్రితం ఏకౌంటును ఇచ్చి చేశారు ఎవరు వచ్చినా, పట్టుమని పదిరోజులకన్న ఎక్కువ వుండటం లేదు. అందువల్ల రైతులు, వ్యాపారులు నష్టపడుతున్నారు

కనుక, వెంటనే యీ రెండు బ్యాంకుల వ్యవహారాలను పై అధికారులు విచారించి తగిన తర్కుతీ తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

వినుకొండపాతబస్‌స్టాండులో జేబుదొంగతనాలు

వినుకొండ పాత బస్‌స్టాండ్ వెంటనే జేబు దొంగతనాలు. కన్నాలు చేయటం ఎక్కువైపోయాయి.

పల్లెటూళ్ళనుండి వచ్చే రైతులు పీకి వెందుకున్నారు, పోలీసులు దొంగల బెడదను నివారించటంలో నిరాసక్తతకానికి అందాలే కారణమని ప్రజలు భావిస్తున్నారు.

బలవర్ధకాహార పథకం; సమస్యలు

కనిగిరి, ఏప్రిల్ 22

జాతీయ కార్మిక అహోరాత్రపథకం "నిర్వాహణలో ఎదురయ్యే సమస్యలను తర్చించేందుకు మహిళా శిశు సంక్షేమశాఖ పోరూరు సమితి మహిళా విభాగం నిన్న ఇక్కడ ఒక సదస్సు ఏర్పాటు చేసింది ఈ సదస్సుకు గోవన్నపాలెం రైతు శిక్షణా కేంద్రం మహిళా వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు కుమారి వి. సీతా మహాలక్ష్మి అధ్యక్షత వహించారు.

పోరూరు సమితి వి. డి. ఓ. శ్రీ ఎస్. సూర్యనారాయణమూర్తి ఈ సదస్సుకు ప్రారంభోత్సవం చేశారు.

రోజుకు పోరూరు సమితి మహిళా శిశు సంక్షేమ విస్తరణాధికారిణి శ్రీమతి టి. మురళీకృష్ణవేణి స్వాగతం పలికారు.

మహిళా సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీమతి నెక్కంటి ముత్యాలమ్మ, బొద్దా రామలక్ష్మమ్మ చిలకూరి యూసీలక్ష్మి పండి సుబ్బమ్మ రోళ్ళ సుబ్బమ్మ, పేదపాటి సుబ్బమ్మ, పొత్తూరి జానకమ్మ, చెమర్తి పద్మమ్మ, గోవన్న పాలెం శిక్షణాకేంద్రం ఇన్‌స్ట్రక్టర్ శ్రీమతి పద్మిని పాల్గొన్నారు.

మహిళా శిశు సంక్షేమ విస్తరణాధికారిణి శ్రీమతి టి మురళీ కృష్ణవేణి వందన సమర్పణ చేశారు. ఈ సదస్సులో పోరూరు సమితిలోని మహిళామండలాలు పాల్గొన్నాయి.

కాళీపట్నం హరిజనపేటపై పాటదార్ల దౌష్ట్యం

నర్సాపురం, ఏప్రిల్ 24

పశ్చిమ గోదావరిజిల్లా, నర్సాపురం తాలూకా కాళీపట్నం హరిజనపేటపై పాటదారులు యీనెల 16, 18 తేదీలలో ఒకసారి 15 మంది, మరోసారి 60 మందిని తీసుకొచ్చి దారుణమైన దౌష్ట్యం చేశారు

పాలపర్తి భాస్కరరావు పాలపర్తి సుబ్బయ్య, మట్టా సూర్యనారాయణలను కొట్టగా వారు గ్రామంవదిలి పారిపోయారు. 17 వ తేదీ అర్ధరాత్రివరకు వారా దౌష్ట్యం చేసి పాలపర్తి భాస్కరరావు భార్య శ్రీమతి చింతామణి (గర్భవతి) మరి కొందరిని బలవంతంగా నూతిలోదూకి తీసుకుపోయి "పారిపోయిన వారిని కిష్టే వీరిని వదులు బాంబులు వెదిరించారు.

పాలపర్తి సుబ్బయ్యకు, పాలపాటి రాజువద్ద పనిచేస్తున్న కృష్ణాజిల్లా గొల్లపాలెం నివాసి శ్రీ తెన్నేటి లక్ష్మణస్వామికి వ్యక్తిగత తగాదాలున్నాయి ఆ తగాదాను పురస్కరించుకొని యీ దౌర్జన్యం జరిగిందని.

కనుక, వెంటనే యీ రెండు బ్యాంకుల వ్యవహారాలపై అధికారులు విచారించి తగిన తర్కుతీ తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

పొన్నూరు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గం

పొన్నూరు, ఏప్రిల్ 25

గుంటూరు జిల్లా పొన్నూరు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశం శ్రీ మనువులేట సుబ్బారావు అధ్యక్షతన యిటీవల జరిగింది.

కార్యదర్శి రిపోర్టు అనంతరం 1974 సంవత్సరానికి నూతన అఫీసు బేరర్లను ఎన్నుకున్నారు.

శ్రీ రావగి వెంకయ్య అధ్యక్షులుగా, శ్రీ కత్తి బ్రహ్మయ్య ఉపాధ్యక్షులుగా, శ్రీ మనువులేట సుబ్బారావు ప్రధాన కార్యదర్శిగా, శ్రీ పొన్నూరి సాదులు, శ్రీరాపూరి లక్ష్మయ్య సహాయ కార్యదర్శులుగా, శ్రీ రాపూరి బసవయ్య కోశాధికారిగా, మరో ముగ్గురు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు

పొన్నూరులో 'విజ్ఞాన సమితి'

పొన్నూరు, ఏప్రిల్ 23

గుంటూరుజిల్లా, బాపట్ల తాలూకా, పొన్నూరులో యువతలచే "విజ్ఞాన సమితి" ప్రారంభింపబడింది.

ఈ సందర్భంగా శ్రీ రవిరాజు అధ్యక్షతన జరిగిన సభలో శ్రీయుతులు జి. రామకృష్ణ, తవణం, కృష్ణమూర్తి మాట్లాడారు శ్రీ ఎల్వూరి వెంకట్రావు, శ్రీ ఎస్. వి. సుబ్బారావు తదితరులు స్త్రీలు కవితాగానం చేశారు. శ్రీ కొండవీటి దిన్నయసూరి వందన సమర్పణ చేశారు.

సబ్ ఇన్‌స్పెక్టర్, కల్లు కాంట్రాక్టరుకు శిక్షలు

మైపాడు బీచ్ హత్యాకేసు అప్పీలులో హైకోర్టు తీర్పు

హైదరాబాద్, ఏప్రిల్ 26

మైపాడు హత్య కేసులో కల్లు కాంట్రాక్టరు కొదాలి పూర్ణ చంద్రరావు, పోలీసు ఎస్ఐ స్పెక్టరు ఇ. మనోహరన్‌కు అందు పంచవర్షాల కఠిన- కారాగార శిక్ష విధిస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డివిజన్ బెంచ్ నేడు తీర్పు యిచ్చింది.

ఈ కేసులో సంబంధంగల ముద్దాయిలు నిర్దోషులని నెల్లూరు అడిషినల్ సెషన్స్‌జడ్జి యిచ్చిన తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు అప్పీలు చేసింది

అప్పీలుపై విచారణ జరిపిన ఆనంతరం హైకోర్టు డివిజన్ బెంచ్ పై విధంగా తీర్పు యిచ్చింది.

న్యాయమూర్తులు శ్రీయుతులు ఓబుల్ రెడ్డి, వెంకటరామశాస్త్రిలతోకూడిన డివిజన్ బెంచ్ పై విధంగా తీర్పు యిచ్చింది.

నెల్లూరు జిల్లాకు చెందిన న్యాయవాది కుమారైన తారాజి (41), ఉంగ్రిక (17) లను అపహరించి, నెల్లూరు సమీపాన గల మైపాడు బీచ్‌లో హత్య చేసిన విషయం పాఠకులకు విదితమే 1971 జూన్‌లో ఈ సంఘటన జరిగింది. ఇద్దరిని యువతుల మృత దేహాలను సముద్రంలో వేశారు ఒక మృతదేహం ఒడ్డుకు కొట్టుకొని వచ్చినప్పటికీ దాన్ని పూడ్చిపెట్టారు

కల్లు కాంట్రాక్టరు పూర్ణచంద్రరావు, సబ్ ఇన్‌స్పెక్టరు మనోహరన్‌లు, మృతదేహాలను సముద్రంలో వేయటం ద్వారా తరువాత ఒడ్డుకు కొట్టుకొని వచ్చిన శవాన్ని పూడ్చిపెట్టడం ద్వారా నేరానికి సంబంధించిన సాక్ష్యాలను తారుమారు చేశారు. ఒడ్డుకు చేర్చబడిన మృతదేహం ఎవరిదైనదీ గుర్తించి కూడా, ఆ శవం ఒక వ్యభిచారిణిదని తప్పుడు వివేదికను సబ్‌ఇన్‌స్పెక్టర్ రూపొందించాడని న్యాయమూర్తులు తమతీర్పులో పేర్కొన్నారు.

అయితే యిద్దరు ముద్దాయిలు బాలికలను అపహరించారనటానికిగాని, మానభంగం చేశారని చెప్పటానికిగాని సాక్ష్యంలేదని న్యాయమూర్తులు పేర్కొన్నారు. ఈ విషయంలో రిజిస్ట్రేషనుని సాక్ష్యాన్ని నమ్మటం క్షేమంకాదని, ప్రమాదకరమని చెప్పారు

మైనింగ్ కాలేజీ విద్యార్థుల సమ్మె

కొత్తగూడెం, ఏప్రిల్ 25

కొత్తగూడెంలోని మైనింగ్ కళాశాల విద్యార్థులు తమ న్యాయమైన కోర్కెలు పాటించుకుగాను, యీనెల 19 వ తేదీ నుండి నిరవధిక సమ్మె ప్రారంభించారు

తాము చదువుతున్న మైనింగు కోర్సు పూర్తి అయిన తదుపరి. మూడవ సంవత్సరం వి యి కోర్సులో చేరుటకు తాము అనుమతింపబడాలని కోరుతున్నారు

తమకు ఎక్స్‌టర్నల్ పేపర్ పరీక్ష గూడా నిర్వహింపబడాలని విద్యార్థులు డిమాండ్ చేయుచున్నారు. రాష్ట్రంలో యిటువంటి మైనింగు కళాశాలలు రెండు మాత్రమే ఉన్నాయి ఒకటి కొత్తగూడెంలో రెండోది గూడూరులో వున్నాయి

యాజమాన్యం తమ కోర్కెలు ఒప్పుకొనేవరకు సమ్మె జరపాలని కృతనిశ్చయంతో వున్నారు.

రు. 60 వేల ఆస్తి దగ్ధం

జంగాలపల్లె గ్రామంలో

కాళహస్తి ఏప్రిల్ 25

కాళహస్తి తాలూకా జంగాలపల్లె గ్రామంలో యీ నెల 18న అగ్న

నోటిఫికేషను

మండపేట పురపాలకసంఘపు ఎడిట్ పనులు నిర్వహించుటకుగాను ది. 15.5.74 వ తేదీకోసరు రిజిసు కంట్రాక్టర్లకుగాను దరఖాస్తులు యీ దిగువ పంతకదాడువిచే తీసికొనబడును ప్రతి దరఖాస్తుదారుడు రు. 25/- లు రిజిస్ట్రేషను ఫీజు చెల్లించి పనకు సంబంధపడిన అనుభవాను లేక డిప్యూటీ తహశీల్దారుగారి నుండి పొందిన సార్టిఫికేటుతో అతనర్పవలయును.

ఇట్లు

(సం.) యస్. యస్. శర్మ

కమీషనరు మరియు స్పెషల్ ఆఫీసరు

మండపేట మునిసిపాలిటీ

మండపేట 20-4-74

నోటీసు

1962 ఆంధ్రప్రదేశ్ నాన్ ట్రేడింగ్ కంపెనీల చట్టం క్రింద 1958 భారత కంపెనీల చట్టం 25వ సెక్షన్ ప్రకారము యీ దిగువ పేర్కొన్న వ్యక్తులు ప్రెసిడెంట్లుగా మరియు వీప్ ప్రమోటర్లుగా తమ పేర్లు తెలుగులో పేర్కొన్న అసోసియేషన్లను పరిమితి లయబిలిటీతో చేసుకు చివర "లిమిటెడ్" "ప్రయివేట్ లిమిటెడ్" పదములు లేకుండా రిజిస్టర్ చేసేందుకు రైజిస్ట్రారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ నాన్ ట్రేడింగ్ కంపెనీల రిజిస్ట్రారు హైదరాబాద్ వారి ద్వారా దరఖాస్తులు పెట్టుకొన్నారు. వారి గ్రామీణ పరిశ్రమలు నేతకొల్పుట, సాంఘిక సేవ చేయుట, సమానావకాశకల్పన ద్వారా పరోక్షపరిచయ పనుల స్థానకు పాటుపడుట, సదరు సంస్థల ప్రధానోద్దేశములు. వారి మెమొరాండం మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ ఆ యా సంస్థల్లో ఈ దిగువ చిరునామాలో చూడవచ్చును. పై దరఖాస్తులవిషయములో ఆక్షేపణలున్నవ్యక్తులు, కంపెనీల అసోసియేషన్లు తమ ఆక్షేపణలను నేటినుంచి 30రోజులలోగా హైదరాబాద్‌లోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు పరిశ్రమలశాఖ డిప్యూటీ కార్యదర్శికి, ఆంధ్రప్రదేశ్ వ్యాపారేతర కంపెనీల రిజిస్ట్రారు 4-1-358 హనుమాన్ టేకిడి, హైదరాబాద్-1 లకు విడి విడి లేఖలద్వారా తెలుపుకొనవలయును.

(1) బూరగ జీవరత్నం, జీవిరత్నం విలేజి యిండస్ట్రీస్ అసోసియేషన్, 18.10.14, మంగళదాస్ పి. నగర్, గుంటూరు. (2) యస్. జయరాజు, జయరాజ్ విలేజి యిండస్ట్రీస్ అసోసియేషన్, బాపట్లపాలెం, విజయవాడ. (3) తలపాటి వెంకటేశ్వరరావు, సంధ్య విలేజి యిండస్ట్రీస్ అసోసియేషన్, గార పాడు (గ్రా. అండ్ పో), గన్నవరం (తా) కృష్ణా (జి) (4) భువనగిరి రాజయ్య (శ్రీ కల్లేపల్లి నరసింహస్వామి విలేజి యిండస్ట్రీస్ అసోసియేషన్, కల్లేపల్లి (గ్రా), జెడ్చర్ల (పో), వయా లోకుపల్లి, కరీంనగర్ (తా. అం. జి) (5) యం. యస్. నరసయ్య, గిరి ఇండస్ట్రీస్, ఇస్కపల్లి (గ్రా, అండ్. పో), కోవూరు (తా) నెల్లూరు (జి). (6) అర్. బాలకోటేశ్వరరావు, శ్రీ కనకదుర్గ మేట్ ఇండస్ట్రీస్, రామిరెడ్డిపేట నరసరావు పేట, నరసరావు పేట (పో అండ్ తా) గుంటూరు (జి). (7) యం. సీతారామ లక్ష్మి, తిరుమలదేవ విలేజి యిండస్ట్రీస్ అసోసియేషన్, ఉప్పలూరు (పో), విజయవాడ (తా). (కృష్ణా (జి). (8) మొహమ్మద్ బాకర్, సంజీదా ఖాదీ అండ్ విలేజి యిండస్ట్రీస్ అసోసియేషన్, ఇం. నెం. 1.151, షాద్‌నగర్, షాద్‌నగర్ (పో అండ్ తా). మహబూబ్‌నగర్ (జి). (9) కొమ్ముల కోనయ్య, కొమ్ము అవారి ఖాదీ అండ్ విలేజి యిండస్ట్రీస్ అసోసియేషన్, ఇం నెం. 6.4.74, కార్మికనగర్, కరీంనగర్. (10) కొంపాక రాజయ్య, కొంపాకవారి ఖాదీ అండ్ విలేజి ఇండస్ట్రీస్ అసోసియేషన్, కార్మికనగర్, కరీంనగర్. (11) దేవిరెడ్డి కోటిరెడ్డి, దీ నరసయపాలెం ఇండస్ట్రీస్ అసోసియేషన్ ఇం. నెం. 1.74, నరసయపాలెం, జలాపాలెం (పో), ఏమకొండ (తా), గుంటూరు (జి). (12) కొత్తపు విశ్వంశెట్, కొత్తపు విశ్వం ఇండస్ట్రీస్ అసోసియేషన్, ఇం. నెం. 7.1.309/2, బార్కంపేట, వంకేశరెడ్డినగర్, హైదరాబాద్/13. అంబటి సైదారెడ్డి, శ్రీకృష్ణ కార్పెంటరీ అండ్ బ్లాక్ స్మిత్ ఇండస్ట్రీస్ అసోసియేషన్, పేరెడ్డిగూడెం (గ్రా), గరిడేపల్లి (పో), హుజూర్‌నగర్ (తా), నల్గొండ (జి). (14) గుడూరు విట్టిబాబు, గుడూరు ఖాదీ అండ్ విలేజి యిండస్ట్రీస్ అసోసియేషన్, కిర్రంపూడి (గ్రా. అండ్ పో), పత్తిపాడు (తా), తూర్పు గోదావరి (జి) (15) శ్రీరాం వెంకటేశ్వర్లు, శ్రీ వెంకటేశ్వర ఖాదీ అండ్ పైబర్ ఇండస్ట్రీస్ అసోసియేషన్, గరిడేపల్లి (పో) హుజూర్‌నగర్ (తా), నల్గొండ (జి), (16) వి. రంగమ్మ, మహిళా జీవనోపాయ విలేజి ఇండస్ట్రీస్ అసోసియేషన్, హుజూర్‌నగర్ (పో అండ్ తా), నల్గొండ (జి). (17) డి. నరసింగరావు, భారత మెటల్ వర్క్స్, ఇం. నెం. 7.2.21, ఆశోక్‌నగర్, సికింద్రాబాద్-13 వ హెచ్. పకీరావు, శ్రీలక్ష్మీ బిస్కుట్స్ ఇండస్ట్రీస్, పకీరగూడెం, విజయవాడ 10 క్రిస్టా (జి) 19. ఎ. పెద్దైదులు, అరుణా లెమ్ అండ్ (క్స్ ఇండస్ట్రీస్ అసోసియేషన్, తమ్మరం (గ్రా అండ్ పో), హుజూర్‌నగర్ (తా), నల్గొండ (జి).

వివాహాలు: విరాళాలు

విజయవాడ, ఏప్రిల్ 25

శ్రీ కోనేరు చెన్నకేశవరావు ప్రథమ పుత్రుడు శ్రీ రాజా రామమోహనరావుకు, కుమారి ఉమామణికి (శ్రీ మేడికొండ వీరయ్య కుమార్తె), రెండవ కుమారుడు శ్రీ లక్ష్మణకుమార్‌కు, కుమారి విజయలక్ష్మికి (శ్రీ గారపాటి మాధవరావు కుమార్తె) ఇక్కడి రైస్‌మిల్లర్స్ భవనంలో ఈనెల 17 న వివాహం జరిగింది. ప్రజా మహిళా సమాజ్ ప్రధాన కార్యదర్శి శ్రీమతి గుజ్జా సరళాదేవి అధ్యక్షత వహించారు. శ్రీ ఏమూరి ఇలరామమూర్తి వివాహ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా పెళ్ళికుమారుల తండ్రి శ్రీ చెన్నకేశవరావు 'విశాలాంధ్ర'కు రూ. 1,000, పట్టణకమ్యూనిస్టుసమితి భవనానికి రు. 516, ఆంధ్ర సంఘం రూ. 116, ఆంధ్రప్రదేశ్ మహిళాసమాజ్‌కు రు. 116, కృష్ణాజిల్లా యువజన సమాజ్‌కు రూ. 116, మోటారు ట్రాన్స్‌పోర్టు నౌకరుకు రు. 116 విరాళాలు ప్రకటించారు.

పసుపు రవాణాకు తీవ్ర అంతరాయం

కొనుగోలు నిలుపుదల

తెనాలి, ఏప్రిల్ 25

పసుపు రవాణాకుగాను రైల్వే అధికారులు వ్యాగన్లు సప్లయి చేయనందుకు నిరసనగా డుగ్గిరాల మార్కెటింగ్ యార్డులో పసుపు కొనుగోలును ఈనెల 22 నుండి వారంరోజులపాటు నిలిపివేసినట్లు దుగ్గిరాల పసుపు వర్తకులు, మరియు ఎగుమతిదారుల అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ యస్. వెంకట్రావు, కార్యదర్శి శ్రీ కె వెంకటేశ్వరరావు గత సోమవారం ఇక్కడ తెలియజేశారు.

గత 10 రోజుల నుండి తమకు వ్యాగన్లు సప్లయిలేదని, మరో వారం రోజులపాటు వుండబోదని సమాచారం అందిందని దాదాపు 50 వ్యాగన్లకు సరిపోను పసుపు నిల్వ వున్నదని వారు తెలిపారు.

నిమ్మపండ్ల నిల్వలు

తగిన పార్సెల్ వ్యాగన్లను రైల్వే అధికారులు సప్లయి చేయలేకపోయినందువల్ల నిమ్మపండ్లరవాణాకుతీవ్రఅంతరాయం ఎర్పడిందని గుంటూరుజిల్లా నిమ్మపండ్ల ఉత్పత్తిదారులు, ఎగుమతి దారుల అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ వి. రామకోటేశ్వరరావు తెలిపారు.

3,755 లీటర్ల కిరోసిన్ స్వాధీనం

హైదరాబాద్, ఏప్రిల్ 24

గుంటూరుజిల్లా వత్తిపాడులో ఈనెల 18 న నిఘాశాఖ సిబ్బంది కిరోసిన్‌ను బ్లాకు మార్కెట్టులో అమ్ముతున్న శ్రీ త్రిపురనేని అశోక్‌కుమార్‌ను అరెస్టు చేశారు.

ఆయన నుండి రు. 4,000 ఖరీదుచేసే 3,755 లీటర్ల కిరోసిన్‌ను స్వాధీనం చేసుకొని వత్తిపాడు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేయబడింది.

కొత్తకోటలో బియ్యం, జొన్నలు స్వాధీనం

పశ్చిమ జిల్లా కొత్తకోటలో ఈనెల 19 న శ్రీ కొంగర్ల ముత్యాలెట్టి దుకాణాన్ని నిఘాశాఖ తనిఖీచేసి అక్రమంగా నిల్వచేసి వున్న రు. 86,000 విలువచేసే 410 క్వింటాళ్ల బియ్యం 127 క్వింటాళ్ల జొన్నలను స్వాధీనం చేసుకొని డీలర్‌ను అరెస్టుచేసి కొత్తకోట పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

సిమెంటు స్వాధీనం

ఈనెల 20 న విజయవాడలోని శ్రీ వెంకటేశ్వర ఇనుకల సంక్రమణ వద్ద నిఘాశాఖ సిబ్బంది అక్రమంగా దాచిచేసి 201 బస్తాల అక్రమ సిమెంటును స్వాధీనం చేసుకున్నది. ఈ సంస్థకు చెందిన శ్రీయుతులు బోయ యాజులు, ఆదినారాయణమూర్తి, కనకమేడల లీలాప్రసాదంను అరెస్టుచేసి విజయవాడ-3 టౌన్ పోలీస్‌స్టేషన్‌లో కేసునమోదు చేశారు.

దొంగరవాణా నిరోధకశాఖ సిబ్బంది ఈనెల 21న నెల్లూరులోని పాటిపాటి సత్రంలో లైసెన్సులేనంటంటి గిడంగి నుండి 100 బస్తాల సిమెంటును స్వాధీనం చేసుకొని యజమాని అయిన శ్రీ ఏ. అమరినాథ్‌ను అరెస్టుచేసి నెల్లూరు టౌన్ పోలీసుస్టేషన్‌లో కేసు దాఖలు చేశారు.

మితవాద శక్తులకు యువకుల ప్రతిఘటన

కలకత్తాలో శ్రీ రాజేశ్వరరావు ఉద్బోధ

కలకత్తా, ఏప్రిల్ 23

గత 25 సంవత్సరాలుగా మనదేశం పయనించిన దారిలోనే ఇక పోలేదని, పరిస్థితులు మారాల్సివుందనియీనాటి 20వ శతాబ్దపుడెంబ్రుహాలులో జరిగిన యువజనుల మహాసభలో ప్రసంగిస్తూ భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్రరాజేశ్వరరావు అన్నారు.

మహాసభను శ్రీయుతులు ధర్మదాస్, గోస్వామి, శంకరనారాయణ్, వియూష్‌కర్ అధ్యక్ష వర్గంగా నిర్వహించారు.

శ్రీ రాజేశ్వరరావు ప్రసంగిస్తూ రాష్ట్రపతి ఎన్నికలు జరిగినప్పటినుండీ అధికారాన్ని హస్తగతం చేసుకోవాలని కాంగ్రెసులోను, వెలుపలావున్న అభివృద్ధి నిరోధకశక్తులు ప్రయత్నాలు చేస్తున్నాయని అన్నారు.

ఇటీవల ఒరిస్సా, ఉత్తర ప్రదేశ్ ఎన్నికల్లో మితవాద అభివృద్ధి నిరోధక శక్తులు పూర్తిగా ఓడిపోవడంతో అన్ని రకాల క్షుద్రశక్తులు పూనుకుంటున్నారని తెలిపారు.

ప్రస్తుత ప్రజాస్వామిక పద్ధతి మందిగాదని, పార్లమెంటు, శాసనసభలు రద్దుచేయాలని ఈ బూర్జువా అభివృద్ధి నిరోధక శక్తులు కాకిగోల పెడుతున్నాయి.

ఇందుకు వ్యతిరేకంగా పోరాటం యిప్పటికే ప్రారంభమైంది. ఒకవైపు అధికసంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలతో కూడిన వామపక్ష, వకాతంత్రశక్తులు, మరొకవైపు అన్ని వర్గాలకు చెందిన మితవాద అభివృద్ధి నిరోధకశక్తులు బూర్జోవాదంలో నిలబడ్డాయి.

అయితే మితవాదఅభివృద్ధినిరోధకశక్తులు సంపటితంగా వుండగా వామపక్ష ప్రజాతంత్రశక్తులు సంపటితంగా లేకపోవడం వల్ల అయన విచారాన్ని వ్యక్తం చేశారు.

ఈనాడు విప్లవ ప్రతిఘాత శక్తులు మనల్ని పోరాటానికి నెడుతున్నాయి. వాటిని మనం సమైక్యంగా ప్రతిఘటించాలి అని ఆయన వామపక్ష ప్రజాతంత్ర శక్తులకు విజ్ఞప్తి చేశారు.

శ్రీ చంద్రప్పన్ ప్రసంగం

మహాసభను ప్రారంభిస్తూ అఖిలభారత యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ సి. కె. చంద్రప్పన్ ప్రసంగించారు.

యువకులను, విద్యార్థులను మితవాద అభివృద్ధినిరోధక శక్తులు తప్పు దారిని పట్టిస్తున్నాయని అన్నారు.

ఈ సంవత్సరంలో విద్యార్థి, యువజన సంస్థలైన అఖిలభారత యువజన సమాఖ్య, అఖిలభారత యూత్ కాంగ్రెసు, అఖిలభారత విద్యార్థి సమాఖ్య, వేమనల్ యూనియన్ ఆఫ్ స్టూడెంట్స్, అఖిల భారతకు, విద్యార్థులకు పక్షాన ప్రస్తుత దుర్భర పరిస్థితికి కారణమైన కొన్ని ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సంయుక్త పోరాటం జరపడానికి నిర్ణయించడాన్ని అయన ప్రస్తావించారు.

రిటెంచ్‌మెంటు, లే ఆఫ్, చట్టవిరుద్ధమైనవిగా ప్రకటించాలని, సమ్మెహక్కును గ్యారంటీ చేయాలని, ప్యాక్టరీలోను ఇతర సంస్థలోను యాజమాన్యాలు తెరవాలని, విదేశీ బ్యాంకులు, ఇతర బ్యాంకులను, నూనె కంపెనీలను అహారధాన్యాల టోకు వ్యాపారాన్ని జాతీయం చేయాలని, రాజకీయ ఖైదీలందరినీ విడుదల చేయాలని, నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని, డర్‌హౌస్‌స్కీమ్ ప్రాంతంలో ఒక వర్కర్ హాలు నిర్మాణం చేయాలని డిమాండ్ చేస్తూ ఇందుకు ఉద్యమాన్ని నడపాలని తీర్మానించారు.

సభలో పశ్చిమబెంగాల్ కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ అజయ్‌దాస్ గుప్తా కూడా ప్రసంగించారు.

అర్. టి. సి. వారి నిర్లక్ష్య వైఖరి

మహాశయా,

గత శుక్రవారం (19-4-74) పాయంత్రం మద్రాసు వెళ్లవలసి, రైలు రెండు గంటలు ఆలస్యమవడంచేత, 4 గంటలకు బయల్దేరవలసిన ఆర్. టి. సి. బస్సులో ప్రయాణానికి నంకల్పించాను. ఈ బస్సు రోజూ 4 గంటలకు బయల్దేరేది. ఆ దినం 4.45 కు స్టాండు వదిలింది. నాయుడుపేట ప్రాంతం చేరేటప్పటికి బస్సులో ప్రయాణికులకు సంబంధించిన యిబ్బంది ఎర్పడింది. ఏదోవిధంగా సూళ్లూరుపేట చేరుస్తామంటూ, స్టీరింగ్గింది సూళ్లూరుపేట చేర్చాడు. అక్కడ ఆపేశారు. అప్పుడు రాత్రి 7 గంటలు దాటుతోంది.

బస్సులో వున్న సుమారు 50 మంది ప్రయాణీకులకు రైళ్లవరు, కండక్టరు ఇక బస్సు కదలదు. మరమ్మతు చేయించటానికి తమకు అధికారం లేదు. వెబ్లూరు నుండి వచ్చే బస్సేదీ లేదు. సుబ్బారావుపేటనుంచి నెల్లూరు టెలిఫోన్ చేసి జరిగిన విషయంచెప్పి ఆదేశాలు పొందటానికి తమకు అధికారంలేదు. టికెట్ భర్తీ వాపస్ ఇచ్చేదీలేదు. అని చెప్పారు.

సూళ్ళూరుపేటఅడవికాదు, బస్సులకూటమి; జంక్షన్ లాంటిది. బస్సుల రిపేరుచేసే వర్క్‌షాపులున్నాయి. మార్గ మధ్యంలో బ్రద్దలయిన బస్సుకు మరమ్మతు చేయించడానికి కూడా ఆర్. టి. సి. బస్సు అధికారుల రైళ్లవర్లకు అమమతి ఇవ్వరా? పోరి బస్సు తెప్పించడానికి కనీసం టెలిఫోన్ చేయడానికైనా వీలేదా? కనీస మానవతా స్పూర్తాంశే విరుద్ధమైన యీ వింధరనలు ప్రభుత్వ బస్సు నిర్వహణను అపఖ్యాతిపాలు చేయడానికి, ప్రైవేటు బస్సులే నయంగా అని ప్రజలచేత అనిపించేయడానికి కాక మరేమిటి!

ఆర్. టి. సి. వారు కళ్ళు తెరవి ఇల్లాంటి సంఘటనలు జరగకుండా నివారిస్తారా?

ఇట్లు

పి. గోపాలరావు

పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి

నెల్లూరు

యూరియా గల్లంతు వార్తపై వివరణ

మహాశయా,

ఈ నెల 16 వ తేదీన మీరు ప్రచురించిన యూరియా గల్లంతు వార్తకు సంబంధించిన పూర్తి వివరములు ఈ క్రింద మనవహరించుచున్నాను:

25.12.73 వ తేదీన బొబ్బిలి వ్యవసాయ విస్తరణాధికారి శ్రీ పి. రామినాయుడు తన ఆధీనములో నున్న గిడ్డంగిలో యూరియా బస్తాలు పోయినవని రిపోర్టు చేయగా నేను, పోలీసు అధికారులకంటే వదరు గోదాను తనిఖీచేసి 203 యూరియా బస్తాలు లేవని నిర్ధారణకొచ్చి పై అధికారులకు వెంటనే తెలియపరచ మైనది. ఎటువంటి భద్రత చూచుకొను విషయము పూర్తి బాధ్యత శ్రీ పి. రామినాయుడుగారిదిగాని, జిల్లావ్యవసాయాధికారిదానానకు (పి. జనార్దనరావు) సంబంధించినదికాదు. సదరు విషయమై నేను మరియు శ్రీ కాకుళం డిప్యూటీ డైరెక్టరుగారు పూర్తి దర్యాప్తుచేసి యూరియా పోవుటకు శ్రీ పి. రామినాయుడుగారి నిర్లక్ష్యమే కారణమని శ్రీ రామినాయుడుగారిపై పూర్తి బాధ్యత నిర్ణయించి సదరు 204 బస్తాల అరీదు వెంటనే శ్రీ రామినాయుడు ప్రభుత్వమునకు చెల్లించవలసినదిగా వుత్తర్వులు శ్రీకాకుళం డిప్యూటీ డైరెక్టరుగారు జారీచేసి యున్నారు. శ్రీ రామినాయుడుగారిని తొబ్బిలినుండి పార్వతీపురము బదిలీచేయుటమాత్రం జరిగినది.

ఈ విషయమై పూర్తి భాధ్యత శ్రీ పి. రామినాయుడుగారిపై యున్నందున ఎ విధమైన దుష్ప్రతీకారాన్నను శ్రీ పి. రామినాయుడు మీదనే తీసుకొనవలెను. అదే విధంగా అతనిమీద దుర్యతీసుకొనుట జరిగినది. కాబ్టి, నేను దాచ్యుడను కాను. జిల్లా వ్యవసాయ శాఖాధికారి అయిన నన్ను, వ్యవసాయ విస్తరణాధికారి అయిన శ్రీ పి. రామినాయుడును సస్పెండు చేయుదానికి దుర్యతీసుకొంటున్నట్లు వ్యవసాయ శాఖ ప్రతినిధి మీ విలేకరులకు తెలిపారన్న విషయం కూడా యథార్థం కాదు.

ఎలనన పై హంశములన్నియు వ్యవసాయ శాఖ ప్రతినిధి అందరకు తెలిసిన విషయములే.

మీ పత్రికలో వార్త చూచినవెంటనే పోలీసు అధికారులను కలుసుకొని రిపోర్టు యివ్వమని అడుగగా దర్యాప్తు యింకను పూర్తికాలేదని తెలిసినందున యిది చోరీ కాదని పోలీసులు అభిప్రాయపడ్డారన్న వార్త కూడా యథార్థంకాదు

ఇట్లు,

పి. జనార్దనరావు,

జిల్లా వ్యవసాయ శాఖాధికారి,

పొబ్బిలి.

పాస్‌పోర్టు ఫీజులో మార్పులేదు

మద్రాస్, ఏప్రిల్ 24

కొన్ని దేశాలకు సంబంధించి ప్రభుత్వం పాస్‌పోర్టుపై ప్రత్యేక లెవీని విధించనున్నట్లు, పాస్‌పోర్టు ఫీజును పెంచనున్నట్లు కొంతమంది వ్యాపంచలేసిన పుకార్లను ప్రభుత్వం ఖండించింది.

పాస్‌పోర్టు ఫీజు రు. 25 లు మాత్రమే నని తెలిపింది. దరఖాస్తుదారుడు పోస్టు ద్వారా పాస్‌పోర్టును తెప్పించుకోవాలంటే ప్రస్తుతం వున్న పోస్టల్ రిజిస్ట్రేషన్ ఫీజును మాత్రం అదనంగా వసూలుచేయడం జరుగుతుందని పేర్కొన్నది.

న్యూయార్క్, ఏప్రిల్ 23

అమెరికానుంచి వైనా నూనె అన్వేషణ పరికరాలు, యంత్రాలు కొనుగోలు చేస్తున్నదని తెలుస్తున్నది.

ఇప్పటికి చైనా దాదాపు 2 కోట్ల డాలర్ల విలువగల రిగ్గులను వంపవలసిందిగా అమెరికాకు విజ్ఞప్తి చేసింది.

న్యూస్‌ప్రింటు దిగుమతిపై లోక్‌సభలో వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

ఈ సంవత్సరంలో తెలిపిన చేతిబట్టు 1,46,000 టన్నుల న్యూస్‌ప్రింటు దిగుమతి చేసుకోడానికి స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ కాంట్రాక్టులు చేసుకున్నట్లు నేడు ప్రాతపూర్వకంగా లోక్‌సభకు తెలియజేయబడింది.

1974 జూన్ - సెప్టెంబరు నెలలమధ్య, బంగ్లాదేశ్‌నుండి 7 వేల టన్నుల న్యూస్‌ప్రింటు దిగుమతి చేసుకోడానికి, ఈ సంవత్సరం ఏప్రిల్ - మేనెలల మధ్య కెనడాకు చెందిన ఇంటర్నేషనల్ పేపర్ సేల్స్‌తో 600 - 700 టన్నుల మధ్య న్యూస్‌ప్రింటు దిగుమతి చేసుకోడానికి కార్పొరేషన్ కాంట్రాక్టులు చేసుకుంటే, కెనడాకు చెందిన రోమ్ తార్ కంపెనీనుండి 5 వేల టన్నులు, (దీనిని 15 వేల టన్నులకు పెంచే అవకాశం వుంది,) దిగుమతి చేసుకోడానికి సంప్రదింపులు జరుగుతాయి. 1974 వ సంవత్సరంలో షిప్ మెంటు జరుగుతుంది.

పాకిస్తాన్ చెల్లించవలసిన వడ్డీలు

భారత - పాకిస్తాన్‌ల విభజన సందర్భంగా భారత్‌కు పాకిస్తాన్ చెల్లించవలసిన బాకీపై మూడువందల కోట్ల రూపాయలు వడ్డీ చెల్లించవలసి వుండగా యింతవరకు పాకిస్తాన్ ఒక్క వాయిదా కూడా చెల్లించలేదని నేడు లోక్‌సభలో ప్రాతమూలక సమాధానంలో తెలుపబడింది.

విభజన ఎప్పుడు క్రింద పాకిస్తాన్ చెల్లించవలసివచ్చిన డబ్బు 50 సమాన పాంచవార్షిక వాయిదాలలో అనగా, వడ్డీ కలిపి చెల్లించవలసివుంది 1962 ఆగస్టు 16 వ తేదీ నుండి 2 శాతం చొప్పున వడ్డీ చెల్లించవలసివుంది ఈ మొత్తం అంతటినీ భారత్ రూపాయి నాణేలలో చెల్లించారి.

ఈ సమస్యపై పాకిస్తాన్‌తో సంప్రదింపులు జరిపేందుకు యింతవరకు అవకాశం లభించలేదనికూడా చెప్పారు.

పత్తెనవలిలో స్పిన్నింగ్ మిల్

పత్తెనవల్లి, ఏప్రిల్ 25

పత్తెనవల్లిలో రు. 2.5 కోట్ల ఖర్చుతో 25 వేల కండెల స్పిన్నింగ్ కాటన్‌మిల్‌ను సహకార రంగంలో ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు గుంటూరు చేనేత టెక్స్‌టైల్స్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ దానయ్య తెలిపారు.

శాలూకా ఆఫీసులో బుధవారంనాడు కలెక్టరు శ్రీ చంద్రయ్య అధ్యక్షతనజరిగిన పత్తిరైతుల్లో పారిశ్రామికవేత్తలతో ఆయన ప్రసంగించారు. ఈ పథకానికై నాటా దరంగా రు. 50 లక్షలు యివ్వవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్రీయుతులు వానాలాల గోపాలకృష్ణయ్య, గంజి మునయ్య, పుతుంబాక వెంకటపతి, నిట్ట అంజనేయులు తదితరులు ప్రసంగించారు.

రేడియో

సోమవారం ఏప్రిల్ 29

శక 1896 వైశాఖ 9

హైదరాబాద్ - ఎ

405.4 మీ. 7140 కిలో హెర్ట్జ్.

6.10 భక్తిరంజని; 6.40 నూకిసు క్తావళి: అంకా పీతారామశాస్త్రి; 7.15 సంస్కృతం పరిచయం: కీరాశ్రీనివాసం - శేషవంతుల నరసింహశాస్త్రి; 7.40 చిత్రసీమ: కన్నవారి కలలు, సుమంగళి, సతీ అనసూయ, క్రీడుతి; 7.10 చిత్రసీమ: విచిత్రబంధం, పెళ్ళిరోజు, పల్లెటూరి ముద్దుకృష్ణుడు, మైనర్ బాబు, రాముడు, భీముడు; రాత్రి 7.45 మిరు కోరిన పాటలు; 9.15 సమైక్య భారత - తెలుగుభాషపై ఉర్దూ పారశీక భాషల ప్రభావం. ప్రసంగం: దాశరథి; 9.45 వ్యవసాయరంగిణి - సంగీత సంచికా కార్యక్రమము (విజయవాడ రిలే); 10.30 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ. (840 కిలో హెర్ట్జ్)

6.05 భక్తిరంజని: దేవభక్తి గేయం, శివస్తుతి, నారాయణ కలాం; 7.30 వార్తా వ్యాఖ్య; 11.45 చిత్రతరంగిణి; 1.10 చిత్రతరంగిణి; 2.10 చిత్రతరంగిణి; 5.30 డి. రమాదేవి, ఎ. ఇందు; 6.20 చిత్రతరంగిణి; 7.45 యువవాణి: అలత సంగీతం, తాపూరా కవిగారి 'పిరదాసి' ప్రసంగం: మిరియాల రాధాకృష్ణ; 8.35 రంగోలా పాత్ర మెంటులో: 9.45 వ్యవసాయరంగిణి - సంగీత సంచికా కార్యక్రమము (విజయవాడ రిలే); 10.30 ప్రసార సమాప్తి.

కీళ్ళ రోగంతో ఉత్తమ సిద్ధి వైద్యం

పరిశీలము ఇష్ట జనక మునబడిపోతుంటే అంగం విస్తృతై అవసరకాలంలో అపంతృప్తి. మూత్ర వ్యాధులను ఆపరేషన్ లేకుండా నమ్మకంగా చికిత్సచేయబడును. వ్రాయుడి లేదా రండి

శ్రీ బాలాజీ వైద్యశాల, డా॥ దేవర టి. వి. రోడ్, పోస్ట్ : 551 తెనాలి. బ్రాంచి: 9.కి శివాపేట్ స్ట్రీట్, మద్రాసు.17.

చెమటకాయలు నిరోధించుటకు నివారించుటకు

మెడిమిక్స్ బౌషధ సబ్బు



ముఖ్యకేంద్రాలలో

మే 10 విడుదల

ఉదయం ఆటతో ప్రారంభం

శ్రీ గర్భిణి ఎలా అవుతుంది

గర్భంలో పిండం ఎలా పెరుగుతుంది



ఆంధ్రప్రదేశ్ కు డిస్ట్రిబ్యూటర్లు:

తాడికొండ ఎంటర్ ప్రైజెస్, కానూరివారి స్ట్రీట్, విజయవాడ-1 (ఎ. పి)

టెలిఫోన్ : 74046.

మీరు సైకిలుత్రొక్కి పనికి పోయి వచ్చేందుకు మీరు 100 గ్రాముల గ్లూకోస్ కోల్పోతారు!

మీరు కోల్పోయే శక్తిని గ్లూకోస్-డి భర్తీ చేస్తుంది

పని సమయంలోనే గాక ఇతర వేళల కూడా మీరు బాలా శ్రమించ వలసి వస్తుంది. ఈ అదనపు శ్రమ కోసం అదనపు శక్తి కావాలి.

గ్లూకోస్-డి మీకు అదనపు శక్తి నిస్తుంది. ఇది పీల్చవచ్చు, తుచి కలదు.

మీరు అలసట చెందినప్పుడు కాఫీలోగాని లేక యథాతథంగా రెండు చెంచాల గ్లూకోస్-డి తీసుకోండి. వెంటనే మీకు శక్తి పొందగలరు.



గ్లూకోస్-డి®

తక్షణ శక్తి కొరకు

dCP/GL/24

నిజాంధ్ర విశ్రాంతసమితి తరపున ప్రచురణకర్త: టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్: పి. రాఘవాచారి, ముద్రణ: స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ-520004. R. No. 1138/57.